ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

పోర్న్ స్టార్‌తో ట్రంప్ అనైతిక ఒప్పందం?

మెట్లబావి దుర్ఘటనలో 36కు చేరిన మృతులు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 60, పేజీలు : 12 వెల : 6.50

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

## తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియలో పురోగతి

### మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనిపూర్తి చేయాలి

### జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష, సమగ్రభూసర్వే పథకంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకం దేశంలోనే అత్యంత సంచలనత్మాక పథకం ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ సర్వే పథకంపై తన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో ఏపీ సీఎం జగన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కుడా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేపట్టడం లేదన్నారు.తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవ్వరు టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు.ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కుడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పటికే చాలా వరకు పత్రాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు.మే 20 నాటికి సర్వే రాళ్ళు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్ళను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ళ కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైనంతమేర రోవర్లును ఆర్డర్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రకియ పూర్తవుతుందని సీఎం అన్నారు. భూహక్కుదారుల తరతరాలు పాటు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.వారి భూమిపై వారికి ఎటువంటి వివాదాలు లేకుండా హక్కును కల్పిస్తోందన్నారు. సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి. వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్ల జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు.దీని వల్ల కొనగోలు దారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోంద న్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు.సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సి ఉందేనన్నారు.దీనివలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కూడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. భూసర్వే కోసం 154డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటివరకు ≫2



ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణం చేస్తున్న అర్చకులు

## వైభవంగా ధ్వజారోహణం

### కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఒంటిమిట్టమార్చి31ప్రభాతవార్త:** ఒంటిమిట్టకోదండరామస్వామిఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామ నవమి బ్రహ్మోత్స వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10నుండి 10.20గంటల వరకు వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడ పటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకటణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో ≫2



## సిసోడియాకు బెయిలు తిరస్కృతి

### లిక్కర్ కుంభకోణం కేసు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నెల రోజుల క్రితం ఇడి సిసోడియాను మనీ లాండరింగ్ చట్టం కింద అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిబిఐకూడా సిసోడియాపై అభియోగాలు మోపడం విదితమే. తన అరెస్టును వ్యతిరేకించిన సిసోడియా ఇదే సమయంలో తనకు బెయిలు మంజూరు చేయాలని రౌస్ అవెన్యూ కోర్టులో పదిహేను రోజుల క్రితమే ఆయన పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ ≫2



శుక్రవారం తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దాడులు చేసుకుంటున్న కౌన్సిలర్లు

## తెనాలి కౌన్సిల్ హాలులో కౌన్సిలర్ల దాడులు

### మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసిన వైనం

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** సభ్యసమాజం తలదించుకునే విధంగా పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలను చర్చించుకునే వేదికైన కౌన్సిల్ హాలులో ప్రతిపక్షాల ప్రశ్నించే హక్కును హరిస్తూ అధికార పక్ష కౌన్సిలర్ భౌతిక దాడికి పాల్పడిన ఉదంతం గుంటూరు జిల్లా తెనాలి కౌన్సిల్ హాలులో శుక్రవారం చోటు చేసుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షతన ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు చదువుతున్న సమయంలో ఒక అంశంపై 20వ వార్డు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ గడప గడపకు వచ్చిన అర్జీల్లో చేపట్టే పనులకు సింగల్ టెండర్ విధానం ఏమిటని అభ్యంతరం చెప్పడంతో 3వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ ఆవుల వెంకట కోటయ్య వివరణ ఇస్తున్న సమయంలో, 33వ వార్డుకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్ షేక్ మొఘల్ అహ్మద్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష కౌన్సిలర్‌పై మాటలు దాడి చేయడంలో ఇరువురు మధ్య చోట చేసుకున్న వివాదం క్రమంలో మొగల్ అహ్మద్ ఆవేశంతో ఊగిపోతూ ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు ≫9

# అమరావతి దీక్షకు 1200 రోజులు

### టిడిపి, బిజెపి, కాంగ్రెస్, వాపపక్షాల సంఘీభావం

### తాళ్లాయపాలెం వద్ద బిజెపినేత వాహనంపై 3రాజధానుల మద్దతుదారుల దాడి



శుక్రవారం బిజెపి కార్యకర్తలపై దాడికి దిగిన మూడు రాజధానుల మద్దతుదారులు

**తుళ్లూరు, మార్చి31, ప్రభాతవార్త:** అమరావతి రైతుల పోరాటం శుక్రవారంతో 1200వ రోజుకు చేరుకుంది. అమరావతిని వైఎస్సార్ సీపీ విధ్వంసం చేస్తోందని.. అమరావతి రైతుల పోరాటాన్ని అడ్డుకోవాలని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రైతులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని పలు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. మందడంలోని అమరావతి రైతుల శిబిరానికి 1200 రోజు సందర్భంగా శుక్రవారం రాజధాని రైతు ఐకాస ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా.. అమరావతి రైతులకు మద్దతుగా టీడీపీ, జనసేన, బీజేపీ, వాపపక్షాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీసీ దుర్మార్గాలకు ఎదురొడ్డి రైతులు ఉద్యమిస్తున్నారన్నారు. దేశంలోని నగరాలతో పోటీపడే శక్తి అమరావతికి ఉందని చంద్రబాబు నమ్మారన్నారు. అమరావతి 29 గ్రామాలది కాదని.. ప్రపంచంలోని కోట్లాది తెలుగు ప్రజలదని.. అమరావతి నుంచి ఒక్క మట్టిపెళ్ల కూడా వైసీపీ ప్రభుత్వం కదిలించలేదని టీడీపీ, బీజేపీ, వామపక్ష నేతలు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో అమరావతి వ్యతిరేక శక్తులు కొట్టుకుపోతాయని దుయ్యబట్టారు. టీడీపీ నాయకురాలు ఎమ్మెల్సీగా విజయం సాధించిన పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ అమరావతికి అసెంబ్లీలో అంగీకరించి తర్వాత జగన్ మాట మార్చారని అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మండలి ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా టీడీపీ గెలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. టీడీపీ నేత కన్నా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ పూర్తిగా అమరావతిపై ఆధారపడి ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం తో రాజధానిగా అమరావతి ఏర్పాటైందని.. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలను నమ్మి ఎంతోమంది స్టేక్ హోల్డర్స్ అమరావతి వచ్చారన్నారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ విక్రమర్కుడు కాదని విక్రయ మార్కుడన్నారు.వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి కలిసి వైజాగ్‌లో భూములు అమ్మడం కోసమే రాజధాని మార్పు అని మండిపడ్డారు. రాయలసీమ పులివెందులలోనే సీఎం జగన్‌కు వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. ఏపీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒకే ఒకరాజధాని అమరావతికి కట్టుబడిఉందని,అమరావతిరైతులు చేస్తున్న ≫9



అమృత్ భారత్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాజంపేట రైల్వేస్టేషన్

## రూ.135 కోట్లతో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

### కడప, చిత్తూరు, శ్రీకాళహస్తి స్టేషన్లకు మహర్దశ

**రాజంపేట అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో మోడి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేసేందుకు నిర్దేశించిన అమృత్‌భారత్ ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌కు 135 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు రైల్వే ≫9

## బెజవాడలో దారుణ హత్య

### కొడుకుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**విజయవాడ క్రైం,మార్చి 31,ప్రభాతవార్త:** భర్త పెట్టే భాధలు భరించలేక తన కొడుకుతో కలిసి భర్తను హత్య చేసింది ఒక భార్య. ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన లారీ మెకానిక్‌గా పనిచేస్తున్న సురేష్‌కు అరుణతో ముప్పై ≫9

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా


### నాలుగేళ్లలో తోపుదుర్తి సోదరుల దోపిడి వెయ్యికోట్లు

### ప్యాదిండి బహిరంగ సభలో యువనేత నారా లోకేష్



శుక్రవారం ప్యాదిండి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో:** తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర దెబ్బకు సీఎం జగన్ వారానికోసారి ఢిల్లీ పరిగెడుతున్నారు. నా వెంట్రుక కూడా పీకలేరన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందన్నారు. ఇప్పుడు అయ్యా అందరూ విడివిడిగా పోటీచేయండని అడుక్కునే పరిస్థితికి వచ్చారని, టీడీపీ రాష్ట్ర యువనాయకుడు నారా లోకేష్ దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలపై సీఎం జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటానని నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుల దోపిడి 1000 కోట్లు దాటిందని అక్రమ కేసులు పెట్టిన వారిని ఎవరినీ వదిలి పెట్టనని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. రాప్తాడు నియోజకవర్గం సికెపల్లి మండలం ప్యాదిండిలో శుక్రవారం జరగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. మాజీ మంత్రి పరిటాల సునీత యువనాయకుడు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌ది పరదాల యాత్ర అని నారా లోకేష్‌ది మాత్రం ప్రజా యాత్ర అని పేర్కొన్నారు. ఏ తప్పు చేయలేదు కాబట్టే నేను ధైర్యంగా కాలర్ ఎగిరేసి తిరుగుతున్నాను. తప్పుడుమార్గంలో వెళ్తున్నాడు కాబట్టే 30 కిలోమీటర్ల ప్రయాణానికి కూడా సీఎం జగన్ హెలీక్యాప్టర్లు వాడుతున్నారని నారా లోకేష్ దుయ్యబట్టారు. అధికార మదంతో మాట్లాడిన వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు గుండు కొట్టించారు. పాదయాత్ర అడ్డుకోవడానికి జగన్ పోలీసులను పంపిన రోజే.. నేను చెప్పా ఇది సాగనిస్తే పాదయాత్ర.. లేకపోతే దండ యాత్ర అని చెప్పినట్లు గుర్తు చేశారు. నేను లక్షల ≫2



ఇఓఎస్6 ఉపగ్రహం తీసిన అద్భుతమైన 'భూమి' చిత్రాలు

## మన నేల అలా ఉంది!

### ఉపగ్రహం తీసిన అద్భుతమైన చిత్రాలు

**శ్రీహరికోట (తడ), మార్చి 31 ప్రభాతవార్త:** ఆకాశం నుంచి భూమి చిత్రాలు అద్భుతమైన రంగుల్లో కనిపిస్తున్నాయి. శ్రీహరికోట నుంచి గత ఏడాది నవంబర్ 26న పిఎస్ఎల్‌వి-సి54 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఇఓఎస్6 ఉపగ్రహం అద్భుతమైన భూమి చిత్రాలను అంతరిక్షం నుంచి తీసింది. ఇస్రో ఈ చిత్రాలను ఇటీవల విడుదల చేసింది. ఈ చిత్రాలను ఇస్రో అధికారిక ట్విట్టర్ ద్వారా వేలాది మంది వీక్షిస్తున్నారు. ఈ ఫొటోలలో భూమి ఎరుపు రంగులో ఉండటం విశేషం. మొత్తం ఐదు ఫొటోలను ఇస్రో విడుదల చేయగా బ్లూకలర్ కాకుండా ఎరుపు రంగులో ఉండటాన్ని ఆశ్చర్యంగా చూస్తున్నారు. అయితే అంతరిక్షంలోని ఉపగ్రహాల నుంచి చూస్తే భూమి ఈ విధంగా కనపడుతుందని కొందరు అంటున్నారు. నిజానికి ఇవి నిజమైన భూమి కలర్స్ కావు. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ 06 నుంచి ≫2

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

### ప్రధాని మోడీ విద్యార్హతలు అడిగిన కేసు

**అహ్మదాబాద్,మార్చి 31:** ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలను బహిర్గతం చేయాలన్న కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ అంశంలో గుజరాత్ హైకోర్టు శుక్ర వారం తీర్పు వెల్లడించింది. ప్రధాని డిగ్రీ పత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) చూపించాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పింది. ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది.
ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆరోపణలు చేస్తున్న కేజ్రీవాల్..ఆయన డిగ్రీ, పిజి సర్టిఫికెట్ల కోసం 2016లో సమాచార హక్కు చట్టం కింద కేంద్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును పరిశీలించిన సిఐసి..మోడీ డిగ్రీ, పిజి పత్రాలను చూపించాలంటూ పిఎంఒ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్(పిఐఒ), గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పిఐఒలను 2016 ఏప్రిల్‌లో ఆదేశించింది. అయితే, మూడు నెలల తర్వాత సిఐసి ఆదేశాలను సవాల్ చేస్తూ గుజరాత్ యూనివర్సిటీ ఆ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. దాంతో, సిఐసి ఆదేశాలపై హైకోర్టు ≫2





శుక్రవారం న్యూఢిల్లీలోని 'అమృత్ ఉద్యాన్'లో స్వయం సహాయక బృందాల వారితో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము

# జగన్‌ను ప్రశ్నిస్తూనే ఉంటా

≫ కోట్లు ప్రజా ధనం అక్రమంగా సంపాదించి జైలుకు వెళ్లలేదని, బాబాయ్‌ని చంపిన చరిత్ర నాది కాదని పాదయాత్ర లో ఊరికో కేసు పెట్టుకున్నారు. అంతకు మించి పీకిందేమీ లేదని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ యువగళం ఆగదని ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తూ ఉంటానని నారా లోకేష్ చెప్పారు. సింగదు అద్దంకి వెళ్లాడు వచ్చాడు అన్నట్లు సీఎం జగన్ కేసుల మాఫీ కోసమే ఢిల్లీకి వెళ్తున్నారని ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. రాజ్యసభ, లోక్‌సభలో కలిపి 31 మంది ఎంపిలు ఉన్నా కేసుల కోసం తప్ప రాష్ట్ర భాగు కోసం ప్రయత్నించలేదన్నారు. ఒక్కఛాన్స్ ఇవ్వండని ఎన్నికల ముందు అడిగి సీఎం వైఎస్ జగన్ అందరినీ ముంచేశారన్నారు. సీఎం జగన్ అబద్దాలు చాలా స్వీట్‌గా ఉంటాయని అందుకే ఆయనకు ముద్దుగా అబద్దాల మోహన్ అని పిలుస్తానని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో కుడి చేత్తో 10 ఇచ్చి, ఎడమ చేత్తో 100 లాగేసుకుంటున్నారని మహిళలను ,రైతులను మోసం చేశారని యువత భవిష్యత్తు నాశనం చేశారని, బిసిలు, దళితులపై దమనకాండ కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతియేడాది నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తామని విశాఖ, అనంతపురం, గుంటూరులో మూసేసిన స్టడీ సర్కిల్స్‌ను తిరిగి ప్రారంభించి అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని సీఎం హామీ ఇచ్చినా సీపీఎస్‌ను రద్దు చేయలేదని,పోలీసులకు నాలుగు సరెండర్స్, ఎనిమిది టిఎ, డిఎ బిల్లులు పెండింగ్‌లో పెట్టాడని ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా ఇవ్వలేదని నారా లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

**అవినీతిలో తోపు ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరులు :** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరులు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శించారు. ఒక్కో నియోజకవర్గానికి ఒకరే ఎమ్మెల్యే ఉంటారని, రాప్తాడుకు మాత్రం ఐదు మంది ఎమ్మెల్యేలు అన్నారు. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తండ్రి, ఇద్దరు సోదరులు, ఇంకో లేడి కూడా ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గాన్ని కేకు ముక్కల్లా ఐదుగురు కోసుకుని తినేస్తున్నారని, వైసీపీ హయాంలో వెయ్యికోట్లు తోపుదుర్తి సోదరులు సంపాదించారని ఆయన విమర్శించారు. కొంతమంది పోలీసులను కూడా భాగస్వాములుగా చేసుకుని, రైతులను రియల్ ఎస్టేట్ వారిని బెదిరిస్తున్నారని అనంతపురం రూరల్ మండలంలో ఎవరు లే ఔట్ వేసినా ఎకరానికి 10 లక్షలు కప్పం కట్టాల్సిందేనని ఆయన విమర్శించారు. రాక్రీట్ పేరుతో 280 కోట్లు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దోపిడి చేశారని నారా లోకేష్ విమర్శించారు. అనంతపురంలో 9వేలు, గుంటూరు కృష్ణ జిల్లాల్లో వేల ఇళ్లను నిర్మించే కాంట్రాక్ట్‌ను రాక్రీట్ సంస్థ పేరుతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికుటుంబం తీసుకుందన్నారు. 10వేలల్లో అత్యంత నాసిరకంగా నిర్మించి 90 వేలను బిల్లు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబం అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత హయాంలోనే రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని నారా లోకేష్ వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాప్తాడు నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే బాధ్యత నేనే స్వయంగా తీసుకుంటానని నారా లోకేష్ వెల్లడించారు. సమావేశంలో మాజీమంత్రి పరిటాల సునీత తదితరులు మాట్లాడారు.

# సమగ్ర భూసర్వే వినూత్న పథకం

≫ సుమారు 6,037లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు.డ్రోనులు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలి కాప్టర్లు.విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా1,545 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు ఈ సమావేశంలో అధికారులు తెలిపారు.ప్రతినెలా 13,335 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చేఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఫిబ్రవరిలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు,సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు, ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110 పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామనారు.ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధి విధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు.ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామనా న్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కొరత లేకుండా చూడాలన్నారు.సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి, పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు,.ఆ విధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్ రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలు,ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26లక్షల చదరపు కిలోమీటర్లమేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వేపట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.

రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,సీఎం ముఖ్యసలహాదారులు అజేయ్ కల్లం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వై,శ్రీలక్ష్మి,జీ. సాయిప్రసాద్, రజత్ భార్గవ్,బుడిత రాజశేఖర్, భూ గర్భగనులశాఖముఖ్యకార్యదర్శి గోపా లక్ష్మ దివ్వేది,ఐఎఎస్‌లు సిద్ధార్ధ జైన్,ఏఎండీ ఇంతియాజ్‌ఖాన్,ప్రవీణ్‌కుమార్, మోహన్ పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు భేటీ



**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజుతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు.తన నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ సీదిరి అప్పలరాజుకు సీఎంవో కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది.ఆయన కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకుని సీఎం కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనతో పాటు శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ సీఎం కార్యాలయానికి చేరుకున్నట్లు సమాచారం. సీదిరి సీఎం జగన్‌తో దాదాపు రెండుగంటలు భేటీ అయ్యారు.సీదిరితో సీఎం జగన్ ఏఏ విషయాలు మాట్లాడారనే విషయంపై స్పష్టత లేకున్నా,త్వరలో రాష్ట్ర మంత్రివర్గం మార్పుల్లో నలుగురిని తప్పించి, కొత్తగా కొందరికి అవకాశం కల్పించే క్రమంలో మంత్రి సిదిరి సీఎం జగన్‌తో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎం తొలి మంత్రి వర్గ విస్తరణలో దాదాపు ఆరునెలల తరువాత సీదిరి అవకాశం దక్కించి.రాజ్యసభకు ఎంపికైన అప్పటి మంత్రి మోపిదేవి వెంకటరమణ స్థానంలో సీదిరిని తీసు కున్నారు.త్వరలో ఆయన మంత్రి బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతుంది.ఈ క్రమంలో ఆయనకు మరో బాధ్యతను అప్పగించి, ఆయన స్థానంలో సీఎం జగన్ మంత్రిగా అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరుగు తుంది.ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో భేటీ అనంతరం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ అంశాలకు సంబంధించి సీఎం జగన్ తనను పిలిపించలేదన్నారు. తన దృష్టిలో వైఎస్ఆర్‌సీపీ పార్టీలో ఎంఎల్ఏలందరూ సమానులేనన్నారు. టీడీపీ వర్గాల నుండి వచ్చిన తనను సీఎం జగన్ గుర్తించి మంత్రి పదవిని ఇచ్చారన్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలగిస్తారనే సమాచారం తన దగ్గరలేదని స్పష్టం చేసారు.సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నారంటే,అందులో తాను ముందు ఉంటానన్నారు.ఏపీ కేబినెట్‌లో మార్పులు జరుగుతున్నాయనే సమాచారం విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో మంత్రి సీదిరితో సీఎం జగన్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.పలు ఊహాగానాలకు దారి తీసింది.మలి దశ మంత్రి వర్గవిస్తరణ అనంతర తలెత్తిన దృష్ట్యా తాజా మంత్రివర్గం కూర్పులు చేసే సందర్భంలో తనకు అత్యంత సన్నిహితంగా, నమ్మకంగా ఉండేవారికి సీఎం జగన్ ముందుగానే జరిపి నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

## ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటికి తీవ్ర అస్వస్థత

**ఉదయగిరి(నెల్లూరు) మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పి రావడంతో మర్రిపాడులోని ఆయన స్వగృహంలోనే వైద్యులు పరీక్షించి నెల్లూరుకిగాని చెన్నైకి గాని తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన అన్న రాజమోహన్‌రెడ్డి వల్లనే తనకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. తన ఆరోగ్యం కుదుటపడిన తరువాత అన్ని విషయాలు వెల్లడిస్తానని తెలిపారు. **సవాళ్లు, ప్రతిసవాళ్లు:** ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చుని సవాళ్లు విసిరారు. శుక్రవారం మేకపాటి సవాళ్లకు కౌంటర్‌గా మాజీ సొసైటీ చైర్మన్ మూలే వినయ్‌రెడ్డి వర్గం బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచాలు పేలుస్తు ఎమ్మెల్యే మేకపాటి ఉదయగిరి వదలి వెళ్లిపో పార్టీ నిన్ను సస్పెండ్ చేసింది. నియోజకవర్గం అంతా సంబరాలు చేసుకుంటున్నాం అంటు బస్టాండ్ సెంటర్‌లో కుర్చీ వేసుకొని కూర్చున్నారు. మేము లేనప్పుడు వచ్చి ప్రగల్భాలు పలకడం కాదు మాకు దమ్ముంది ఎవరు వెళ్లాలో చూసుకుందాం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి బేజ్జ సుబ్బారెడ్డి భారీగా తన అనుచరగణంతో ఉదయగిరి బస్టాండ్ చేరుకొని తొడగొడుతూ శేఖర్‌రెడ్డి...నువ్వు మగాడివైతే మేము అడిష్టాను నాయకత్వం సూచనల మేరకు వైసిపి కార్య కర్తలు, నాయకులు ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఉన్నాం.. నువ్వు ఎంత సమయంలో రాగలిగితే అంత సమయంలో రా అక్కడే ఉంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు బేజ్జ సుబ్బారెడ్డి ఎమ్మెల్యే మేకపాటికి ఫోన్ చేసి సవాలు విసిరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయగిరి సిఐ గిరిబాబు సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్ఐలతో కలిసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తిరస్కృతి

≫విచారణలో సిబిఐ. ఇడిల తరపున వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిసోడియాకు బెయిలు ఇవ్వరాదని కోర్టును కోరారు. ఆయనపై వున్న అభియోగాలు చాలా తీవ్రమైనవని, బెయిలు ఇస్తే సాక్షాలను తారుమారు చేసే ప్రమాదం వుందని, సాక్షులను బెదిరించే అవకాశం వుందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. సిసోడియా తరపు న్యాయవాది ఈ వాదనలను ఖండించారు. తన క్లయింట్‌ను అకారణంగా అరెస్టు చేశారని, ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు సిబిఐ కేసులో సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించింది.

## మన నేల అలా ఉంది!

≫ మన భూమి ఈ రంగుల్లో కనిపించింది. శాటిలైట్ ఓషన్ కలర్ మానిటర్ ఉంటుందని, సము ద్రాల లోపలి నిక్షిప్తమైన జలచరాలను సైతం గుర్తించే సామర్థ్యం ఉందని అప్పట్లోనే శాస్త్రవేత్తలు ప్రకటించి ఉన్నారు. భూమి, సముద్రాలు, వర్షాల అధ్యయనం కోసం మన శాటిలైట్లు ఉపయోగపడుతున్నాయి. ప్రస్తుతం ఆశ్చర్యపరుస్తున్న ఈ ఫోటోలను సంబంధించి శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన ఇఒఎస్6 ఇచ్చి డేటాను తీసుకొని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ఎస్‌సి) ఇస్రోతో కలిసి డేటా కలెక్ట్ చేసింది. మొత్తం 2939 ఫొటోలను కలిపి ఈ ఐదు ఫోటోలను సృష్టించినట్లు చెప్పున్నారు. ఇవన్నీ ఒక్కొక్కటి కనీసం ఒక కిలోమీటరు ప్రదేశానికి రిజల్యూషన్ కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 300 జీబీ డేటాను ప్రాసెస్ చేశారు. ఇంత కష్టపడితే ఫలితం అదిరిపోయింది. భూమి సరికొత్తగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 మధ్యలో ఈ ఫోటోలను ఇఒఎస్‌లో ప్రవేశపెట్టిన ఆప్యాయకరిక కెమెరాలు చిత్రించాయి. ఇస్రోకి చెందిన ఓషన్ కలర్ మానిటర్ (ఓసిఎం) మన భూమిని 13 రకాల వేవ్ లెంగ్త్‌లో పరిశీలిస్తుంది. తద్వారా భూమి, నీరు, సముద్రాల డేటాను అత్యంత గొప్పగా చిత్రీకరించి మనకు సమాచారం ఇస్తుంది. ఈ కారణంగానే ఇస్రో వారి మన శాటిలైట్ తీసిన ఫొటోలు నెటిజన్లను సైతం ఆకర్షిస్తూ ఆశ్చర్యపరుస్తూ మైండ్‌బ్లోయింగ్ అనేలా నమ్ముతున్నాయని చెప్పున్నారు. మన భారతీయ సాంకేతిక పరిజ్ఞానానికి పలువురు శభాష్ అంటున్నారు. భూమికి రొటీన్ కలర్స్ కాకుండా ఇటువంటి రంగులు ఎందుకు సెట్ చేశారంటే వీటి ద్వారా భూమి మరింత స్పష్టంగా కనిపిస్తుందని వేరే చెప్పక్కర్లేదు.




శుక్రవారం న్యూఢిల్లీలోని వాణిజ్యభవన్‌లో కొత్త విదేశీ వాణిజ్య విధానం విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

# వైభవంగా ధ్వజారోహణం

≫ వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ,రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా టిటిడిజెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రదానంగా ఏప్రిల్ 3న హనుమంతు సేవ, ఏప్రిల్ 5 న కల్యాణోత్సవం, 6 వతేదీన రదోత్సవం, 8నచక్రస్నానం జరుగుతాయాన్నరు.కల్యాణం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారుజిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోని ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. కల్యాణనికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పట్లు చేపడుతున్నమన్నారు. కంకణబట్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూముందుగా గరుడద్వజాపటాన్ని ఊరేగంపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట నేత్రోల్మిలనం, నిర్వహించామన్నారు.ద్వజస్తంబానికి నవకలశపంచామృతాభిషేకం చేసినట్లుతెలిపారు. రాగతాల నివేదన ద్వారా ఇంద్రాది సకల దేవతలను నవగ్రహాలను అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేద పండితులు చదుర్వేదపారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణా కలెక్టర్ రాహుల్‌మీనా, ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవోనటేష్‌బాబు, సూపరింటేండెంట్‌లు వేంకటేషయ్య,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. **కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశిలించిన టిటిడి జెఈవో వీరబ్రహ్మం:** కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ నెల 5 వతేదీన జరగనున్న సీతారాముల కాల్యాణోత్సవ ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్యాణోత్సవం రోజున పట్టువస్త్రాల సమర్పణకు వచ్చినప్పుడు ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో జెఈవో చర్చించారు. జాయింట్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లా నుంచి డిప్యూటేషన్ మీద నియమించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆలయ వద్ద గల పరిపాలన భవనంలో జెఈవో వివిద విబాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో శ్రీనివాస్,ఎస్ఈ వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఈఈ సుమతి,డిప్యూటీ ఈవోలు నటేష్‌బాబు, గుణభూషన్‌రెడ్డి, శివప్రసాద్, సుబ్రమణ్యం,ఆదనపు ఆరోగ్యాధికారి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

≫ స్టే విధించింది. దీనిపై గతనెలలో హైకోర్టు విచారణ జరిపింది.
గుజరాత్ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'మోడీ విద్యార్హతలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు. ఆ వివరాలు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అయితే, ఈ వివరాలను ప్రత్యేకంగా బయటపెట్టడంలో ప్రజా ప్రయోజనమేమీలేదు. మరోవైపు ప్రధాని వ్యక్తిగత గోప్యతపై ప్రభావం చూపుతుంది. ఓ వ్యక్తి బాధ్యతారహిత అత్యుత్సాహానికి సమాధానం ఇవ్వాల్సిన అవసరంలేదు అని మెహతా వాదించారు. ఈ వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది ఖండించారు. ఆ పత్రాలు ఇంటర్‌నెట్‌లో అందుబాటులో లేవని, ఆధారాల కోసమే వాటి కాపీలను అడుగుతున్నామని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించింది. మోడీ సర్టిఫికెట్లను పిఎంఒగానీ, యూనివర్సిటీగానీ చూపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా గుజరాత్ లీగల్ సర్వీసెస్ అథార్టీలో జమ చేయాలని ఆదేశించింది. ప్రధాని మోడీ 1978లో గుజరాత్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, 1983లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి పిజి పూర్తి చేశారు.

## వారం - వర్జ్యం

1-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, శారి రేవతి
ఏకాదశి తె.03-51; ఆశ్లేష తె.04-32
వర్జ్యం సా.04-06 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విహార యాత్రలు చేస్తారు.
**వృషభం:** వృత్తి ఉద్యోగస్తులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.
**మిథునం:** సామాన్య ధన లాభం. ఆరోగ్య సలహాలు పాటించండి.
**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.
**సింహం:** నూతన వస్తువులు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.
**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.
**తుల:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.
**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.
**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.
**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు.
**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. రుణాలు తీరుస్తారు.
**మీనం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:31/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 81558
3rd Prize Rs.3500/-
04752 05511 08494 19452 24207
43240 49797 66395 82089 85275
4th Prize Rs.200/-
0641 1030 3648 4450 4656 7657 8286
8581 8727 9350
5th Prize Rs.100/-
2497 3225 3226 3544 6082 7566 8044
8163 8950 9979
6th Prize Rs.50/-
0055 1345 2821 4565 5778 7558 8993
0063 1349 2967 4734 5789 7584 9168
0082 1360 3038 4784 5808 8178 9311
0210 1448 3049 4891 6067 8406 9454
0259 1779 3129 4944 6167 8427 9510
0493 1803 3140 4997 6206 8594 9532
0632 1814 3238 5042 6262 8627 9726
0727 1872 3342 5099 6437 8670 9868
0913 1989 3385 5136 6868 8693 9936
0991 2044 3552 5171 6957 8704 9974
1090 2118 3604 5315 7003 8719
1140 2158 3653 5396 7096 8816
1311 2221 4101 5454 7124 8942
1315 2515 4335 5548 7229 8952
1338 2749 4338 5608 7500 8988

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 512128
2nd Prize Rs.7000/- 09801
3rd Prize Rs.3500/-
06531 11885 15936 19153 53817
54664 59990 64983 67421 72131
4th Prize Rs.200/-
0060 0271 0329 0890 2736 3153 3728
5795 8323 9625
5th Prize Rs.100/-
1098 2102 2296 2510 2716 2888 3994
4494 7479 8968
6th Prize Rs.50/-
0121 1339 2841 4285 5812 6725 8347
0137 1390 2847 4332 5883 6986 8556
0316 1579 2885 4594 5929 7273 8561
0447 1661 2909 4595 6112 7477 8893
0489 1733 2936 4662 6167 7597 9055
0602 1749 3172 4693 6212 7613 9116
0707 1780 3286 4752 6217 7651 9337
0875 2190 3316 4779 6348 7652 9451
0928 2229 3492 4874 6371 7722 9664
0934 2333 3520 5344 6382 7735 9997
0943 2481 3626 5397 6421 7749
0991 2517 3961 5595 6481 7924
1086 2661 4104 5601 6567 7987
1142 2702 4195 5670 6570 8195
1233 2783 4204 5748 6676 8220

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:31/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 844241
2nd Prize Rs.7000/- 76305
3rd Prize Rs.3500/-
02127 13086 18407 25241 32700
33919 48547 51606 56973 60853
4th Prize Rs.200/-
1029 4013 4519 6006 6187 6374 6550
7993 8723 9587
5th Prize Rs.100/-
2105 5022 5178 6180 6628 7795 7996
8962 9075 9585
6th Prize Rs.50/-
0112 1729 2914 4655 5775 7525 9012
0424 1730 3001 4815 5903 7719 9216
0582 1731 3355 4940 5916 7838 9283
0673 1849 3537 5097 6064 7850 9479
0678 1949 3741 5148 6160 8012 9642
0867 2079 3818 5337 6210 8207 9655
0918 2142 3865 5346 6220 8214 9687
0946 2235 3886 5360 6232 8290 9763
0958 2279 3933 5371 6435 8294 9846
1281 2360 4010 5426 6627 8402 9909
1298 2419 4135 5522 6653 8449
1321 2426 4190 5556 6697 8507
1328 2680 4304 5561 7200 8586
1477 2753 4469 5663 7520 8666
1605 2899 4583 5715 7521 9003

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 263687
2nd Prize Rs.7000/- 98573
3rd Prize Rs.3500/-
02149 08271 16159 17399 22233
34995 55364 68359 77170 89534
4th Prize Rs.200/-
0346 1559 1653 2319 4034 4838 5972
5996 9022 9609
5th Prize Rs.100/-
1337 1358 2462 2547 3122 3545 3739
7599 8663 9967
6th Prize Rs.50/-
0065 1004 2513 3916 5608 7356 9136
0075 1256 2733 3963 5882 7447 9175
0104 1303 2767 4072 5912 7449 9282
0183 1387 2814 4218 5956 7538 9417
0261 1634 2815 4236 5958 7550 9418
0284 1649 2849 4485 6015 7600 9683
0326 1684 2901 4615 6209 7928 9732
0392 1794 3112 4804 6283 8488 9821
0406 1856 3259 4922 6331 8510 9873
0456 1875 3406 4989 6682 8608 9973
0706 1942 3445 5111 6710 8610
0713 1949 3490 5135 6916 8622
0790 1962 3498 5488 7167 8634
0841 2276 3511 5502 7216 8678
0853 2343 3915 5577 7353 8836

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 185936
2nd Prize Rs.7000/- 39880
3rd Prize Rs.3500/-
01848 16232 18623 50675 68619
69764 73695 79007 81265 96475
4th Prize Rs.200/-
1465 2218 4344 6164 6346 8625 8808
8844 9371 9566
5th Prize Rs.100/-
0055 1584 1889 2585 2607 4589 5194
6091 6199 8364
6th Prize Rs.50/-
0025 2057 2962 4779 5797 7501 8649
0049 2079 3002 4960 5848 7577 8698
0145 2104 3260 5010 6117 7604 8813
0215 2221 3320 5032 6206 7717 8900
0608 2276 3709 5126 6294 7723 9212
1199 2335 3965 5159 6318 7943 9390
1207 2398 4060 5183 6363 8072 9595
1364 2629 4380 5410 6431 8091 9605
1396 2630 4419 5421 6461 8092 9639
1726 2638 4579 5547 6524 8173 9761
1758 2642 4681 5624 6760 8259
1769 2649 4694 5653 6815 8310
1800 2793 4712 5665 6869 8327
1936 2850 4730 5683 6918 8389
2005 2912 4756 5772 6920 8607

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 563257
2nd Prize Rs.7000/- 59796
3rd Prize Rs.3500/-
01612 04519 10960 16465 51066
51354 57792 66555 69787 80674
4th Prize Rs.200/-
0571 1292 1296 3021 3049 3401 4032
4304 6512 7496
5th Prize Rs.100/-
0244 1620 4263 5237 5339 5859 7188
7782 7848 8234
6th Prize Rs.50/-
0212 1830 3787 4692 6741 8022 9297
0270 2351 3807 4820 6865 8030 9301
0291 2597 3879 5200 6944 8050 9332
0401 2627 3900 5269 6987 8078 9459
0705 2661 3960 5301 6992 8204 9636
0709 2689 3961 5385 7122 8219 9653
0945 2847 3973 5617 7255 8294 9709
1018 2985 4089 5904 7457 8361 9742
1331 3070 4113 5905 7493 8560 9911
1347 3124 4158 6141 7554 8678 9994
1406 3272 4242 6353 7577 8784
1599 3284 4276 6416 7656 8802
1709 3290 4416 6494 7663 8806
1813 3479 4602 6643 7772 8824
1820 3720 4685 6678 7917 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 188135
2nd Prize Rs.7000/- 30963
3rd Prize Rs.3500/-
35908 56928 61896 73166 73761
73992 74071 82833 93539 94217
4th Prize Rs.200/-
0072 1435 2301 3137 3886 4371 6906
7582 7639 9967
5th Prize Rs.100/-
0661 2574 4248 4466 7253 7442 8511
8671 9262 9379
6th Prize Rs.50/-
0100 1432 2653 4084 6364 7947 8818
0156 1521 2695 4327 6550 8036 8945
0260 1559 2743 4354 6859 8043 9037
0290 1761 2901 4375 6908 8050 9135
0330 1765 2923 4634 6915 8084 9169
0480 2104 2986 4785 7017 8163 9230
0504 2167 3069 4848 7415 8205 9418
0516 2187 3167 4876 7596 8220 9493
0761 2246 3218 4885 7621 8265 9750
0905 2250 3273 4922 7631 8416 9841
0935 2259 3551 6009 7645 8461
0966 2316 3745 6011 7648 8502
1021 2449 3839 6031 7789 8582
1293 2566 3947 6035 7793 8588
1390 2639 3949 6193 7854 8685

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 692547
2nd Prize Rs.7000/- 51510
3rd Prize Rs.3500/-
11173 20368 25192 49557 70132
72886 80592 87100 88273 89443
4th Prize Rs.200/-
3248 3409 3733 4571 4738 5569 6812
8422 8765 9987
5th Prize Rs.100/-
0458 0626 1534 3047 3344 5229 5275
7443 7676 9677
6th Prize Rs.50/-
0165 2066 3551 4796 6377 7632 9021
0353 2170 3612 4910 6423 7690 9113
0404 2213 3614 5063 6515 7854 9133
0434 2221 3663 5134 6566 7862 9267
0565 2353 3678 5428 6609 7925 9314
0607 2357 3685 5442 6697 7972 9522
0608 2564 3737 5482 6744 8086 9634
0729 2593 3921 5536 6778 8099 9640
0759 2600 3922 5574 6918 8411 9680
0967 2629 3924 5788 7107 8595 9740
1117 2701 4018 6082 7207 8696
1194 2731 4164 6087 7290 8746
1744 2941 4265 6102 7458 8802
1828 2952 4454 6266 7494 8939
1860 3219 4513 6267 7599 8980

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:31/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 485973
2nd Prize Rs.7000/- 44399
3rd Prize Rs.3500/-
15461 22484 25793 37991 48717
52186 53166 56415 71064 71323
4th Prize Rs.200/-
0282 3174 3712 5370 6492 6812 8059
8173 8212 9216
5th Prize Rs.100/-
0214 1000 1535 1599 2597 3014 4908
5857 7154 9694
6th Prize Rs.50/-
0075 0944 2302 4253 5980 7532 8977
0124 1049 2331 4336 6396 7549 9020
0186 1055 2538 4348 6420 7645 9061
0210 1248 2552 4405 6611 7834 9075
0311 1371 2595 4624 6660 8062 9377
0375 1455 2837 4723 6680 8110 9453
0463 1498 3030 4914 6740 8193 9469
0610 1514 3117 5147 6813 8301 9526
0663 1567 3263 5179 6867 8331 9829
0664 1634 3322 5289 6933 8347 9910
0672 1636 3443 5325 6969 8437
0697 1677 3550 5542 7042 8463
0859 1762 3797 5754 7063 8578
0926 1887 4145 5830 7125 8766
0934 2016 4236 5858 7474 8844

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 247968
2nd Prize Rs.7000/- 65215
3rd Prize Rs.3500/-
25056 31269 38202 49046 57251
70970 82155 86844 92706 96051
4th Prize Rs.200/-
0458 0478 1180 3642 5661 6645 6937
7205 8570 9086
5th Prize Rs.100/-
0509 1244 1667 2759 3521 3706 3828
4536 6970 8941
6th Prize Rs.50/-
0059 0977 2775 3909 5613 7456 9422
0063 1029 2787 4006 5632 7526 9476
0142 1114 2833 4287 5672 7625 9512
0309 1320 2907 4299 5706 7678 9534
0311 1632 2986 4540 5816 7850 9668
0319 1734 3044 4616 5952 8010 9674
0342 1798 3244 4669 6099 8029 9721
0355 1808 3339 4850 6234 8411 9769
0704 2035 3425 4894 6294 8596 9814
0765 2048 3460 4968 6336 8651 9947
0821 2472 3550 5049 6390 8929
0828 2530 3739 5378 6470 9070
0930 2592 3764 5404 6531 9379
0972 2686 3837 5428 6892 9395
0975 2734 3883 5469 7011 9412

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:31/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
14785 27547 35807 46289 53693
59763 68993 79762 84769 96345
4th Prize Rs.200/-
1013 1600 3220 3397 4894 5953 6090
8000 8627 8972
5th Prize Rs.100/-
1976 2433 3114 4618 4801 5479 6586
7401 8620 8871
6th Prize Rs.50/-
0037 1822 3371 4739 6188 7535 8811
0043 1871 3387 4876 6190 7550 8897
0114 1943 3400 4987 6258 7698 9039
0144 2051 3415 5089 6412 7873 9206
0211 2306 3469 5092 6552 7909 9488
0322 2548 3597 5138 6575 8190 9507
0369 2691 3627 5154 6728 8244 9546
0687 2695 3636 5194 7059 8247 9593
0736 2706 3991 5203 7081 8288 9678
0754 2805 4154 5440 7177 8297 9692
1014 2939 4331 5523 7251 8319
1017 2979 4361 5525 7305 8354
1530 2998 4501 5565 7382 8610
1676 3013 4584 5602 7387 8751
1800 3243 4645 5644 7464 8757

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 742632
2nd Prize Rs.7000/- 73167
3rd Prize Rs.3500/-
14745 24739 34868 48032 58358
69423 79345 82351 85263 95374
4th Prize Rs.200/-
2062 3033 4097 5214 5764 6086 6506
7292 8387 8594
5th Prize Rs.100/-
1357 1504 2089 2153 3724 4247 4827
5226 7361 8595
6th Prize Rs.50/-
0089 1817 2462 3790 5291 7105 8884
0150 1828 2650 3802 5377 7116 8894
0195 1841 2681 3873 5485 7149 9189
0224 1935 2794 3971 5893 7446 9411
0472 2065 2910 4048 5920 8080 9552
0482 2201 2932 4113 6478 8164 9568
0619 2205 2943 4322 6491 8208 9696
0695 2233 2955 4358 6510 8338 9770
1031 2239 3073 4380 6693 8369 9899
1042 2347 3134 4388 6872 8410 9918
1215 2349 3442 4415 6908 8466
1281 2371 3636 4536 6937 8644
1388 2402 3639 5054 6968 8687
1568 2408 3723 5094 6989 8785
1722 2450 3758 5206 7073 8863



## కౌన్సిల్ సమావేశానికి పెట్రోలు బాటిల్‌తో కౌన్సిలర్ సురేష్‌బాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో తన వార్డు నుంచి ఎన్నికైన రెండేళ్ళు అవుతున్నా ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని, పలు పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా వేయకపోవడంతో నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్ సంకు సురేష్‌బాబు పెట్రోలు బాటిల్‌తో ఆత్మహత్యాయత్నం చేయడం సమావేశంలో కలకలం రేపింది. సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తాను వైసిపి పార్టీకి చెందిన వాడినని, పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతోందని, మున్సిపల్ కౌన్సిలర్‌గా తాను ఎన్నికై రెండేళ్ళు అవుతున్నా తాను ప్రధానంగా ప్రజలు కోరిన కల్వర్టు డ్రైనేజీ, పైపు లైన్, రోడ్లు వేయకపోవడంతో ప్రజలు ముందు తలెత్తుకోలేకపోతున్నానని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన పక్కనే కూర్చున్న జనసేన పార్టీకి చెందిన నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ ఆ పెట్రోలు బాటిల్‌ను తీసుకొనడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కౌన్సిలర్ల ఈ సంఘటనతో నిశ్చేష్టులయ్యారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, సహకరిస్తామని చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ దుర్గాప్రసాద్ హామీనివ్వడంతో కౌన్సిలర్ సురేష్‌బాబు శాంతించారు. ఆ పెట్రోలు బాటిల్‌ను మున్సిపల్ సిబ్బందితో దూరంగా పడవేయించారు.

## మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండి

### సిఎం జగన్‌కు రామకృష్ణ లేఖ

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో విద్యుత్తు ఉద్యమానికి ఆస్కారమివ్వకండంటూ సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ ఏపీ సీఎం జగన్‌కు లేఖను రాసారు.ఈ లేఖ ప్రతులను మీడియాకు విడుదల చేసారు.2020-21 విద్యుత్తు వినియోగంపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో యూనిట్టుకు 65 పైసలు వరకు వసూలు చేసే ఆదేశాలు ఇవ్వటం తగునా? అని రామకృష్ణ ప్రశ్నించారు.గత ఎన్నికల సందర్భంగా విద్యుత్తు చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీ తుంగలో తొక్కారన్నారు.ఇది మాట తప్పటం,మడమ తిప్పటం కాదా? అన్నారు. అదానీ బొగ్గుకొనుగోలుకు అధిక ధరను ఇస్తూ,ప్రజలపై విద్యుత్తు చార్జీలు భారం మోపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యుత్తు సర్దుబాటు చార్జీల భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ప్రజా రంజక పాలనంటే పదే,పదే విద్యుత్తు చార్జీల భారాలు ప్రజలపై మోపటమా అని ప్రశ్నించారు.2014-19 విద్యుత్తు వినియోగంపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.2900 కోట్లు వినియోగదారులపై భారం మోపారన్నారు. మరో రూ.30383 కోట్లు గుదిబండ వేసేందుకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు.

## టిటిడి యాజమాన్య పద్ధతులపై ఐఐటి ప్రొఫెసర్లు పుస్తక వివరణ



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం గురించి ,ఇక్కడ భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై రచయితలు లక్నో అహ్మదాబాద్‌కు చెందిన ఐఐఎం ప్రొఫెసర్లు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య చక్కగా పుస్తకంలో వివరించారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ పుస్తకాన్ని శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహంలో రచయితలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మతోకలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2017వసంవత్సరంనుంచి 2021 వరకు టిటిడి యాజమాన్య నిర్వహణ, భక్తుల రద్దీ నిర్వహణ, దర్శనం,అన్నప్రసాద వితరణ,లడ్డూల తయారీ, పంపిణీ, వసతి కల్పన అన్ని అంశాల్లో టిటిడి యాజమాన్య పద్ధతుల గురించి పరిశీలన చేసి చక్కగా పొందుపరిచారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కల్యాణకట్ట నిర్వహణ విధానం, మహిళ భక్తులు తలనీలాలు సమర్పించడానికి మహిళా క్షురకులను నియమించిన విషయాలు చక్కగా వివరించారని చెప్పారు. కల్యాణకట్ట, ప్రసాదాల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం ,విరాళాలు తీసుకోవడం వంటి విషయాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టిటిడి ఎలా వాడుకుంటుందో చక్కగా రాశారని చెప్పారు. ఎంతో శ్రద్ధతో, ఓపికతో పుస్తకం రాసిన రచయితలు ఎన్.రవిచంద్రన్, వెంకటరమణయ్య లను ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2021 తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేంద్రీయ గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యాలు తయారీ,వెంకన్న ఆస్తులు పరిరక్షణ, బంగారం డిపాజిట్లు, శ్వేతపత్రం, పదిరోజుల వైకుంఠద్వార దర్శనం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం తదితర విషయాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి రచయితలకు వివరించారు.

## సోమశిల, కండలేరు జలాశయాల పరిధిలో 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి కాకాణి



**నెల్లూరు అర్బన్, మార్చి31,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి సోమశిల,కండలేరు జలాశయాల పరిధిలో 4.25లక్షల ఎకరాల ఆయకట్టుకు 46టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానించినట్లు రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసిగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం ఆరుణమ్మ, జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డితో కలిసి రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా స్థాయి సలహామండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ రెండో పంటకు పుష్కలంగా నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలో ఉన్న రెండు రిజర్వాయర్లో నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు. రైతులందరూ తక్కువ నీటి వినియోగంతో పండే చిరు ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం శుభపరిణామమన్నారు.అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సాగునీరు, వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో ప్రజాప్రతినిధులు,రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సచివాలయ స్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసి రైతు సమస్యలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, వాకాటి నారాయణరెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,రైతుసంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చవద్దంటూ

# రోడ్లపై భైఠాయించిన గిరిజనులు

● తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదల ● వైసిపి ఫ్లెక్సీలు చింపివేత ● ఆసరాకు వచ్చే ఎమ్మెల్యేను అడ్డుకుని ప్రశ్నించాలని పిలుపు

**రాజవొమ్మంగి, మార్చి 31, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులు, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాల్లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర మన్యం బంద్‌లో భాగంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో తొమ్మిది గంటలు పాటు రాకపోకలు నిలుపుదలతో బంద్ జరిగింది. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసారు. రాకపోకలు స్తంభించి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి, ప్రభుత్వ కార్యాలయాలు తెరచి ఉంచినా, ఎవ్వరూ అటువైపు ఎన్నిచేసే పరిస్థితి ఏర్పడింది. జెడ్డంగి, దూసరపాము..బల్లెద్ది జంక్షన్, రాజవొమ్మంగి జంక్షన్ల వద్ద ఆదివాసీ ఉద్యోగ, ప్రజాప్రతినిధులు, ఆదివాసీయులు, యుటిఎఫ్, సిఐటియు నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఏలేశ్వరం.. నర్సీపట్నం మధ్య రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. ఆర్టీసీ బస్సులు పూర్తిగా నిలుపుదల జరిగింది. అత్యవసర వైద్యసేవలకు మాత్రమే రాకపోకలను అవకాశం ఇచ్చారు. ఏప్రిల్ ఒకటో తేదీన రాజవొమ్మంగి మండలకేంద్రంలో జరిగే వైయస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన మహిళ వెళ్ళకూడదని గిరిజన సంఘనేతలు తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. జీవో నెంబరు 52ను రద్దు చేయాలని ఆదివాసీనేత శింగిరెడ్డి అచ్చారావు అన్నారు. వైయస్ ఆసరా కార్యక్రమానికి వచ్చే ఎమ్మెల్యేని అడ్డుకుని బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ప్రశ్నించాలని ఆదివాసీ నేత తాము సూరిబాబు అన్నారు. రాజవొమ్మంగి గాంధీబొమ్మ సెంటర్ వద్ద కమ్యూనిటీ హాలు ప్రాంతంలో ఉన్న వైసిపి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. దూసరపాము అడ్డు రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ బెంతు ఒరియా, బోయి వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చడంలో తీర్మానం చేస్తుంటే ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రి ఏమి చేస్తున్నారన్నారు. గిరిజన తెగలు అభిప్రాయం అవసరం లేదా అని అన్నారు. అసెంబ్లీలో తీర్మానాలను వెనక్కి తీసుకునేవరకూ ఐటిడిఏ, కలెక్టరేట్ కార్యాలయాలను కూడాముట్టడి చేద్దామని పెద్దిరాజు పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 3తేదీన జరిగే రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశానికి వచ్చే గిరిజన ప్రజాప్రతినిధులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జరిగిన తీర్మానంపై వారి అభిప్రాయాలను అడగాలని అన్నారు. ఏప్రిల్ తొమ్మిదో తేదీన విశాఖలో జరిగే న్యాయ సదస్సుకు ముఖ్యనేతలు వెళ్ళాలని పెద్దిరాజు తెలిపారు. ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆదివాసీల మనుగడకే ముప్పు ఉందన్నారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద గిరిజన సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. రాజవొమ్మంగి సిఐ బాజీలాల్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ ఐలు తోర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్, కె.శివ వర్మ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు, సర్పంచులు కొండ్రసూరిబాబు, కుంజం జగన్నాధం, గొల్లపూడి రమణి, ఆగూరి సుబ్బలక్ష్మి, బీడి శివ, మిరియాల గణేష్బాబు, మిరియాల సత్యవతి, యుటిఎఫ్ నేతలు దాసరి పైడిమల్లి, పొట్ట బోయిన రమణ,ఆగూరి వెంకటరమణ, శింగిరెడ్డి అచ్చారావు, పులిమెట్ల మోహనరావు, వజ్రపు అప్పారావు, చీడిపల్లిఅప్పారావు,మరం విజయభాస్కర్, బొడ రఘుకృష్ణ, బాలి ఎత్తున గిరిజనులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని బంద్‌కు సంఘీభావం తెలిపారు.



రోడ్డుపై భైఠాయించిన గిరిజనులు

# 18నెలల్లో 30.66కోట్ల అగరబత్తీల విక్రయాలు

### ప్రతి భక్తుడికి చేరాలనే సంకల్పం
### రూ.2కోట్లతో రెండవదశ తయారీప్లాంట్
### ప్రారంభంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు తిరుమల ఆలయంలోని ఉప ఆలయాల్లో ,తిరుపతిలోని స్థానిక ఆలయాల్లో దేవుళ్ళకు అలంకరింపజేసి వినియోగించిన పూలతో తయారవుతున్న సువాసనల పరిమళభరితమైన అగరబత్తీలు భక్తులకు మరింతగా అందించాలనే టిటిడి చర్యలు తీసుకుంది. ఇందుకోసం తాజాగా 2కోట్లరూపాయలతో ఏర్పాటుచేసిన రెండవ యూనిట్ అగరబత్తీలు ఉత్పత్తి ప్లాంట్‌ను శుక్రవారం తిరుపతిలోని ఎస్వీగోశాలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, దర్శన్‌సంస్థ ప్రతినిధులు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇక్కడ మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిటిడి పాలకమండలి,పూర్వ ఇఒ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మంచి ఆలోచనతో దేవుళ్ళకు వినియోగించి తొలగించిన పూలతో వ్యాపారధోరణితోగాక భక్తిభావంతో తయారుచేసిన అగరబత్తీలను భక్తులకు అందించాలనే సంకల్పం శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో తొలిప్లాంట్‌ను ఏర్పాటుచేసి, 2021 సెప్టెంబర్ 13న 7రకాల అగరబత్తీలను తయారుచేయడం ,మార్కెట్లోకి తీసుకువచ్చి విక్రయించడం ప్రారంభమైందన్నారు. తొలిరోజుల నుంచి ఇటీవల వరకు రోజుకు 15వేల అగరబత్తుల ప్యాకెట్లు ఏడు రకాలు తయారయ్యేవన్నారు. 18నెలల కాలంలో దాదాపు 30.66కోట్ల అగరబత్తీలు ప్యాకెట్లు విక్రయాలు జరిగాయన్నారు. 2021 నుంచి దేశవిదేశాల్లోని భక్తుల నుంచి వస్తున్న అనూహ్యస్పందనతో వినియోగించిన పూలతో తయారైన అగరబత్తీలకు విశేష డిమాండ్ ఉందన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు వెంకన్న లడ్డూలతో బాటు అగరబత్తీలు కొనుగోలు చేస్తున్నారు. భక్తుల డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తి జరగకపోడంతో దేశంలోని భక్తులు టిటిడి అగరబత్తీలకోసం నిరీక్షిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అగరబత్తీల ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా మొదటి ప్లాంట్ పక్కనే 2కోట్ల రూపాయలతో రెండవప్లాంట్ సిద్ధం చేయడంతో 200మంది మహిళ సిబ్బందితో ప్రస్తుతం రోజుకు 30వేల అగరబత్తీల ప్యాకెట్లు ఉత్పత్తి చేస్తున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. డిమాండ్ తగ్గట్లుకు అగరబత్తీలను ఉత్పత్తి చేసి మరింత ఎక్కువమంది భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులు కూడా భగవంతుని సాక్షాత్కారంలా ఈ అగరబత్తీలను కొనుగోలుచేసి విశేషస్పందన తెలియజేస్తున్నారన్నారు.

# స్వచ్ఛమైన పాలు,పెరుగు,నెయ్యి ఉత్పత్తి దిశగా టిటిడి అడుగులు!

### 150వరకు దేశీయ గోవుల సమీకరణ
### రూ.11కోట్లతో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్
### ప్రారంభోత్సవంలో ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడే కలియుగంలో సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్న నేపధ్యంలో, స్వామివారి నిత్యకైంకర్యాలకు అవసరమైన పాలు,పెరుగు, వెన్న,నెయ్యి స్వచ్ఛమైనవి తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకోసం టిటిడికి ప్రతి రోజూ అవసరమైన 4వేల లీటర్ల పాలును దశలవారీగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దేశవాళీ గోజాతులను అభివృద్ధి చేయడానికి దాతల సహకారంతో 500 దేశవాళీ గోవులను సమీకరించాలని టిటిడి నిర్ణయించింది. ఇందులో ఇప్పటికే రాజస్థాన్ నుండి 120కిపైగా గిర్,కాంక్రీజ్ జాతి దేశవాళీ జాతుల గోవులను తిరుపతి ఎస్వీగోశాలకు తీసుకువచ్చారు. ఈ గోవులకు అవసరమైన బలమైన సమగ్రపోషణ దాణా సొంతంగా తయారుచేసేందుకు 11కోట్ల రూపాయలతో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్ నిర్మించింది. ఈ ప్లాంట్‌ను శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మీడియాప్రతినిధులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొంతంగా టిటిడి ఏర్పాటుచేసిన ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌కు,దాత ఒకరు 2కోట్ల రూపాయలు విరాళం అందించారని తెలిపారు. ఈ ప్లాంట్‌లో బలవర్ధకమైన దాణా తయారీ మొదలైందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతో బాటు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాలకు ,టిటిడికి రోజువారీగా అవసరాలకు 4వేల లీటర్ల పాలు కావాలని, సొంతంగా పాలను సమీకరించేందుకు ఫీడ్‌మిక్సింగ్ ఉత్పత్తి ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఒక్కో దేశవాళీ గోవు ఇస్తున్న పాల ఉత్పత్తి కంటే 15శాతం వరకు పెరుగుతుందన్నారు. ఎస్వీగోశాలలో లేగదూడల పెంపకం, గోవుల పెరుగుదల, వాటి ఆరోగ్యం,పునరుత్పత్తి,నాణ్యమైన పాల ఉత్పత్తికి గోవులకు అందించే మేత అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి ,దేశవాళీ గోసంతతిని మరింత అభివృద్ధి చేయడం కోసం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన న్యూటెక్ బయోసైన్సెస్ సంస్థతో మూడు రకాల ఫార్ములాలతో కల్తీలేని నాణ్యమైన పశువుల దాణా సొంతంగా తయారుచేసుకోవడానికి పరస్పరం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, గోసంరక్షణట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్: మంత్రి సురేష్



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి కావడం వలన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో జరిగిన ఎన్నికల సందర్భంగా పచ్చనేతలు ఏదో ఒక రకంగా తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న దుర్బుద్ధితో అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్కవాగ్దానం నెరవేర్చలేకపోయారని ఆయన విమర్శించారు. వైఎస్సార్ అధికారంలో ఉన్న సమయంలో పొదుపు మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చారని, ఆయన తనయుడు మరో అడుగు ముందుకు వేసి సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారన్నారు. కులమతవర్గాలు రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తు జగనన్న రాష్ట్రంలో రామ రాజ్యాన్ని అమలు పరుస్తున్నారి, మరో మూడు దశాబ్దాల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన హర్షధ్వనుల మధ్య అన్నారు. అనంతరం పుల్లలచెరువు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లో ఉన్న 1670 గ్రూపులకు చెందిన 16,670 మంది లబ్ధిదారులకు రూ. 8.10 కోట్ల ఆసరా చెక్కును మంత్రి మహిళా గ్రూపులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌డిఎ పిడి బాబూరావు, డిఎల్‌డిఓ బివిఎన్ సాయికుమార్, తహసిల్దార్ రవీంద్రరెడ్డి, ఎంపిడిఓలు రామసుబ్బరాయుడు, రాజ్యలక్ష్మీ, వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కో ఆర్డినేటర్ కె లక్ష్మీరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల జడ్పీటీసి సభ్యులు చేదూరి విజయభాస్కర్, రామావత్ వాగ్యానాయక్, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఎం బాలగురవయ్య, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల పార్టీ అధ్యక్షులు కెటబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి,ఎస్టీసెల్ జిల్లా అధక్షులు రాములు నాయక్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు డి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి బి బాలచెన్నయ్య,సర్పంచ్ అరుణాబాబు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణానికి శాస్త్రోక్తంగా ముత్యాల తలంబ్రాలు ఊరేగింపు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామ నవమి పర్వదిన వేడుకల్లో రెండవరోజు శుక్రవారం సాయంత్రం సీతారాముల కళ్యాణమహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కల్యాణమహోత్సవానికి ముందు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుంచి మంగళవాయిద్యాలతో ఏనుగుల మీద ముత్యాలతలంబ్రాలను ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు కోదండరామాలయంకు చేర్చారు. ఇక్కడ ఎంతో భక్తిప్రపత్తులతో ముత్యాల తలంబ్రాలను ఆలయంలోనికి తీసుకెళ్ళారు. మూలవిరాట్టు పాదాల చెంత ఉంచి పూజలుచేశారు. ఆలయప్రాంగణంలో రాత్రి జరిగిన సీతారాములకళ్యాణం వేడుకగా జరిగింది. గృహస్థ భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి స్వామివారి కల్యాణంలో పాల్గొని పునీతులయ్యారు. భక్తులకు ఉత్తరీయం, రవికె, ఒక లడ్డూప్రసాదం బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోదండరామాలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, గోవిందరాజన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## లోకక్షేమం కోసం సుదర్శన, నవగ్రహ హోమాలు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం సుదర్శన,నవగ్రహ హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ పాల్గొనగా, టిటిడి వేదపండితులు శ్రీదేవి భూదేవిసమేత శ్రీనివాసస్వామి సమర్చన, శతరుద్రాభిషేకసహిత శ్రీరుద్రహోమ, నవగ్రహహోమ, సుదర్శన హోమ కార్యక్రమం జరిపించారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పర్యవేక్షణలో ఈ హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఔషధీవనంకు పూజలు చేసి తులసి మొక్కను నాటారు.

## తల్లి అవగాహన రాహిత్యంతో 8 నెలల పసిబిడ్డ మృతి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక తల్లి అవగాహన రాహిత్యం 8 నెలల ఆమె పసిబిడ్డను బలితీసుకుంది.విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వేడి నీటిలో ప్రమాదవశాత్తు పసిబిడ్డపడి తీవ్రంగా గాయపడింది.చికిత్స పొందుతూ మరణించింది.పోలీసులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి లంబాడీపేటకు చెందిన ఆదిమల్ల ప్రణితి, ప్రేమ్‌కుమార్‌లు భార్యభర్తలు,వీరికి 8 నెలల పాప ఉంది.ప్రేమ్‌కుమార్ సెంట్రింగ్ పనిచేస్తుండగా, ప్రణితి ఇంట్లోనే ఉంటుంది.భర్త పనికి వెళ్ళిన సమయంలో ప్రణిత పాపను మంచంపై నిదురపుచ్చింది.స్నానం కోసం నీళ్ళను పెట్టుకునే క్రమంలో బక్కెట్ ఎలక్ట్రికల్ హీటరు ఉంచి బయటకు వెళ్ళింది. నిదుర దొర్లిన పాప పక్కనే ఉన్న హీటరున్న నీళ్ళ బక్కెట్‌లో పడింది,తల్లి ఇంట్లోకి వచ్చేసరికి బిడ్డ బక్కెట్లో పడి ఉండటాన్ని గమనించి,వెలికి తీసింది.ఈ ఘటనలో పాప శరీరమంతా కాలింది,ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్ళగా చికిత్స పొందుతూ పాప మరణించింది.ఘటనలో తల్లి నిర్లక్ష్యం స్పష్టంగా ఉందని పోలీసులు తెలిపారు.

## వింజమూరు మండలం శంఖవరంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**వింజమూరు(నెల్లూరు), మార్చి31 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడిచేసుకున్న సంఘటనలో 7మంది గాయాలపాలయ్యారు.

శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ఉభయం తీసుకెళుతున్న సమయంలో ఇరువర్గాల వారు వాదోపవాదాలకు దిగి ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుకరాళ్ళతో దాడి చేసుకున్నారన్నారు. గురువారం రాత్రి స్వల్ప వివాదం జరగింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన దాడిలో సర్పంచ్ వర్గానికి చెందిన సానం గంగిరెడ్డి ,లింగాలదిన్నె రవీంద్రరెడ్డికి తీవ్ర గాయాల య్యాయి. మరో వర్గానికి చెందిన నంబూరు శ్రీనివాసులురెడ్డి, లెక్కల సాయిరెడ్డి, నంబూరు సుబ్బారెడ్డి, లెక్కల సుమన్ లకు గాయాలు కావడంతో వారిని చికిత్సకై ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వైశ్యాబ్యాంక్‌చే రూ.10లక్షలు విలువచేసే అంబులెన్స్ వితరణ

**శ్రీకాళహస్తి,మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులతో పాటు వివిధ సంస్థలు విరాళాలను అందిస్తున్నారు. ఇటీవల ఐఎన్‌జి వైశ్యాబ్యాంకు అధికారి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చినపుడు ఇక్కడ అంబులెన్స్ ప్రాధాన్యత గురించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్థించారు. వారు వెంటనే అంబులెన్స్ అందించుటకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం శుభ మూహూర్తగా అంబులెన్స్‌ను అందించుటకు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో అంబులెన్స్‌ను దేవస్థానంకు అప్పగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులకు ఏదైనా ఇబ్బంది ఏర్పడినపుడు ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ సదుపాయం లేదని వివరించారు. ఐఎన్‌జి వైశ్యాబ్యాంకు సుమారు రూ.10లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కరూర్ వైశ్యాబ్యాంకు వారు అధునాతన సౌకర్యాలతో కల్గిన అంబులెన్స్ దేవస్థానంకు అందించటం వారి సేవా నిరతికి నిదర్శనం అన్నారు.ఈ అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్స్, ఎమర్జన్సీ సిస్టం మోనిటరింగ్ కల్గిన అంబులెన్స్‌ను ఇవ్వటం జరిగింది.భక్తులకు ఎటువంటి ఆపద జరిగిన తక్షణమే ఇటువంటి ఇబ్బంది లేకుండా ఆసుపత్రికి తరలించేందుకు అనుకూలంగా ఉంటుందని అలాగే దేవస్థానంకు విచ్చేస్తున్న దివ్యంగుల కోసం నాలుగు వీల్‌ఛైర్లు కూడా దేవస్థానంకు అందజేసారు. ఈ సందర్భంగా కరూర్ వైశ్యాబ్యాంకు డైరెక్టర్,స్థానిక బ్యాంకు సిబ్బందికి అభినందించారు.ఈకార్యక్రమాల్లో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ట్రాన్స్‌పోర్టు ఇన్‌చార్జి మునిరెడ్డి, వేద పండితులు శ్రీవత్స,అర్చకులు రామకృష్ణశర్మ,కరూర్ వైశ్యాబ్యాంకు ఏజిఎం జి.నరేంద్ర గుప్తా, బ్రాంచి మేనేజర్ ఎల్ వీరాంజనేయులు పాల్గొన్నారు.



దేవస్థానంకు అంబులెన్స్‌ను అందిస్తున్న బ్యాంకు అధికారులు

వార్త

ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్


# విద్యావ్యాపారాన్ని అడ్డుకోలేమా?

ఆశ అత్యాశగా మారితే అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు లేకుండా ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగా రూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకరమైన దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీఈ పరిస్థితి విద్యావిధానంలో చోటు చేసుకుంటుంది. రాత్రికి రాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరుల అవతారం ఎత్తాలని ఆరాటపడే దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీవిద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానం వ్యాపార వస్తువుగా మార్చివేశారు. లక్ష్మీ ప్రసన్నులకే సరస్వతీకటాక్షం అన్నట్లుగా పరిస్థితి తయారైంది. డబ్బున్నవారికే నాణ్యమైన విద్యలభిస్తుంటే సామాన్యులకు అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. విద్యను కొనుక్కునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల అవసరాలను, ప్రభుత్వరంగంలో పడిపోయిన విద్యా ప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారు.

ఇప్పుడు ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి.అయినా వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయి. విధిలేని పరిస్థితుల్లో కొందరు తల్లిదండ్రులు ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లిస్తుండగా మరికొందరు చెల్లించలేమంటూ గతంలో రోడ్లమీదకు వచ్చి నిరసనధ్వనులతో ఉద్యమాలు కూడా చేశారు. మరొకపక్క విద్యార్థి సంఘాలు రగిలిపోతున్నాయి. ప్రైవేట్ విద్యావ్యాపారం అధికారులు అదుపు చేయలేనంత స్థాయికి ఎదిగిపోయింది.


కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలే ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఈ వ్యాపారం ఇంత బరితెగించిపోవడానికి ముందుగా నిందించాల్సింది పాలకులనే. ప్రభుత్వరంగంలో పాఠశాలల్లో ప్రమాణాలు అడుగంటడంతో సామాన్యులే కాదు రోజువారీ కూలీలు సైతం ప్రైవేట్ విద్యపై మొగ్గు చూపుతున్నారు. అవునన్నా కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక విధిలేని పరిస్థితుల్లో సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మరికొందరు అధికారులు స్వలాభాపేక్షతో ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగాల్లో విద్యాప్రమాణాలు దిగజార్చుతున్నారేమోననే ఆరోపణలను కొట్టివేయలేం. కొన్ని పాఠశాలల్లో గత నాలుగైదేళ్లుగా పరిశీలిస్తే వంద,రెండువందల శాతం వరకు పెంచిన యాజమాన్యాలున్నాయి. అంతేకాదు పుస్తకాలు తాము చెప్పినవే, తమవద్దనే, తాము నిర్ణయించిన ధరకే కొనాలనేది కొన్ని పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు విధిస్తున్నాయి. స్కూల్ యూనిఫారమ్ దుస్తుల ఎంపిక నుండి చివరకు బ్యాడ్జీల అమ్మకాల్లో కూడా కమిషన్‌లకు అలవాటుపడిన యాజమాన్యాలు కూడా లేకపోలేదు. ఈ దోపిడీ ఇంత బహిరంగంగా జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.చట్టాలు లేవని కాదు. ఉన్న చట్టాలు అమలు చేసే సత్తా అధికార గణానికి లేదేమోననిపిస్తున్నది. 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలు విధించారు.క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. అది త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోయారు. 1984లో ఏకంగా ఒక జీవో జారీచేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. ఆ తర్వాతఎన్నో ప్రకటనలు వెలువడ్డాయి. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలనితేలిపోయింది. ఆతర్వాత 2007లో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని నియమించారు.కమిటీ సమగ్ర అధ్యయనం అనంతరం నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి అంటూ మూడు కేటగిరులుగా పాఠశాలలనువిభజించారు. దీనిప్రకారం యేయే స్కూళ్లు ఎంతెంత ఫీజులు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలు ఇచ్చారు.ఆతర్వాత కూడా మరెన్నో జీవోలు వచ్చాయి. కానీ ఇవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒర్లిఒర్లివారుపోతారు వండుకతిని వీరు పోతారన్నట్లు పాలకుల హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ఫీజుల వసూళ్లు ఏమాత్రం తగ్గడం లేదు.వారు అలాఎందుకు మాట్లాడుతున్నారో తమకు తెలుసు. వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ఇందులో ప్రైవేట్ యాజమాన్యాలను తప్పుపట్టాల్సిన పనిలేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు కల్పించిన పాలకపెద్దలనే నిలదీయాలి. కొత్త చట్టాలు తీసుకువస్తామంటూ భయపెట్టాలనుకునే రోజులు పోయాయి. ఉన్న చట్టాలను అమలు చేయలేనివారు కొత్త చట్టాలు ఎలా తెస్తారు.తెచ్చినా ఏమేరకు అమలుచేస్తారు. అంతేకాదు ఆ చట్టాల నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయకులు కాదు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టాల్లోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు.వారికి మార్గాలు చూపించేవారు ప్రభుత్వంలోనే కొందరు ఉంటారు.ఇప్పుడు కావాల్సింది కొత్తచట్టాలు, హెచ్చరికలు, పత్రికాప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్నయాజమాన్యాల గురించి తెలియంది కాదు. అది తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు.

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

# చిత్తశుద్ధి చూపండి.. ఈ దారుణాలనాపండి

**ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ, ఆర్థికబలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోలేమనే నమ్మకం పెరిగిపోతున్నది.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీమంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోనిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు, ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి.గత నాలుగైదువారాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఉలిక్కిపరుస్తున్నాయి. ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతి కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నిన్న బుధవారం భూపాలపల్లిజిల్లాలో ఒక వ్యక్తి ఇంటర్మీడియేట్ చదువుతున్న తన సొంతకుమార్తెను, భార్యను అత్యంత కిరాతకరంగా నరికిచంపాడు. కేవలం మద్యం తాగేందుకు అడిగిన డబ్బులు ఇవ్వనందుకు భార్యపై దాడి చేసి విక్షణారహితంగా నరుకుతుండగా తల్లిని కాపాడేందుకు కుమార్తె అడ్డుపోవడంతో ఆమెను కూడా నరికివేశాడు. ఆ తరువాత కుమారుడిపై దాడికి తెగబడడంతో పారిపోయి తప్పించుకొన్నాడు. నిందితుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అంతకుముందు కర్నూలు జిల్లాలో వివాహమైన రెండు వారాలకే నవ వధువును, ఆమె తల్లిని కొత్త పెళ్లికొడుకు, ఆయన తండ్రి కలిసి దారుణంగా కత్తితో పొడిచి హతమార్చారు. పెళ్లికుమార్తె తండ్రిపై సైతం దాడికి పాల్పడగా ఆయన గాయాలతో తప్పించుకున్నాడు. హైదరాబాద్ శివారులో ప్రేమకు అడ్డువస్తున్నాడనే అనుమానంతో ఒక యువకుడు తన స్నేహితుడ్ని దారుణంగా హత్యచేయడమే కాదు తల, గుండె లాంటి శరీరభాగాలను వేరుచేశాడు. ఇక నిన్నసంగారెడ్డి జిల్లాలో ఝరాసంఘం మండలం, బిద్దిపూడులో పంట పొలంలో ఏర్పడిన చిన్న తగాదా సొంత పెద్దనాన్ననే హత్యచేశాడు. మంగళవారం మధ్యాహ్నం పెద్దనాన్న చంద్రయ్య పొలానికి పోతున్నాడని తెలుసుకున్న నిందితుడు స్కూటర్‌ను అడ్డగించి తల్వార్‌తో మెడపై వేటువేసి తలామొండెం వేరు చేశాడు. ఆ తర్వాత చంద్రయ్య తలతో ఊరిమధ్యలో ఉన్న బసవేశ్వర విగ్రహం వద్దకు తీసుకువచ్చి తానే చంపినట్లు ప్రకటించి ఆ తర్వాత తలతోపాటు ఆటోలో వెళ్లి రోడ్డుపక్కనే పడేసినట్టు పోలీసుల కథనం. అంతకుముందు నల్గొండజిల్లా త్రిపురార మండలం అంజనపల్లిలో ఒక యువకుడిని హత్యచేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా కోడంగల్‌లో మంగళవారం బీమా డబ్బుకోసం కన్నతండ్రినే హత్యచేసి రోడ్డుప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశాడో ప్రబుద్ధుడు.రెండో కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కడపజిల్లా పులివెందులలో పట్టపగలుఅందరు చూస్తుండగా ఒక యువకుడు జరిపిన కాల్పుల్లో మరొకరు మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక యువకుడు పెండ్లికి నిరాకరించిందని యువతిపై బెంగళూరులో ఒక్కసారిగా దాడిచేసి ఏకంగా పదహారుసార్లు కత్తితో కర్కశంగా పొడిచాడు. అందరూ చూస్తుండగానే రక్తపుమడుగులో ఆ యువతి కూలిపోయింది. నిందితుడు శ్రీకాకుళానికి చెందిన వ్యక్తికాగా, మృతిచెందిన యువతి కాకినాడ నివాసి. ఇలా ఏదో ఒకరోజు కాదు నిత్యం ఇలాంటి దారుణాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అంతకుముందు హైదరాబాద్‌నగర శివారు కూకటిపల్లిలో భార్యను కన్నబిడ్డను,అత్తను రాక్షసుడిగామారిన భర్త అత్యంత కిరాతంగా మట్టుపెట్టాడు. ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. గచ్చిబౌలిలో ఒక మహిళను ముక్కలు ముక్కలుగా నరికి సంచిలోవేసి మూటకట్టి పడేశారు. చనిపోయిందెవరో తెలుసుకోవడానికి కూడా పోలీసులకు సవాల్‌గా మారింది. ఇక

### ఒక్క మాట

దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిన సంఘటన కలకలం రేపింది. ఇలా నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది పాలకులనే. నేరప్రవృత్తి జరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం.ఈ మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారు.ఇక మద్యం విషయంలో పాలకులే ఆదాయం కోసం పెంచి పోషిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించి ప్రభుత్వమే తాగండి, తాగించండి అన్నట్లు వ్యవహరిస్తున్నది. ఇక ఆ విషయాలు అలా వదిలేస్తే చట్టంలోని లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో కూడా పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. గతంలో కంటే శిక్షల శాతం పెరిగినా నేటికి అధికశాతం కేసులు వీగిపోతున్నాయి.ఇందుకు దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. గతంలో విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పట్లో అది పోలీసు శాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంతో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేషాహత్య, నిన్న అనూష హత్య, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తంపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీరుస్తారు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని,వెలుగుచూడని కేసులు ఎన్నోఉన్నాయి. విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు వరుసగా జరుతున్న సంఘటనలు వెల్లడిస్తున్నాయి.సాంకేతికంగా ఎంతోఅభివృద్ధి సాధించాం, విద్యావిధానంలో ఎన్నో మార్పులు చేసుకుంటున్నాం. మనతెలుగు రాష్ట్రాలకు చెందిన ఒకరిద్దరు కాదు వేలసంఖ్యలో ఎంతో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఐటిరంగంలో కానీ, వైద్యరంగంలో కానీ మరెవరికి తీసిపోని విధంగా తెలుగు రాష్ట్రాల గౌరవప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి చెడులను పట్టించుకోకుండామద్యం, మాదకద్రవ్యాల మత్తులో పడి జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటివారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. అదే జీవితమనే భ్రమలో విహరిస్తూ సభ్యసమాజం తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారు. ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ,ఆర్థిక బలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. దీనికితోడు రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దృఢచిత్తంతో,నిజాయితీతో నిర్భయంగా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే అధికారులు కరవైపోయారు. రాజకీయనాయకుల దయాదాక్షిణ్యాలపై పోస్టింగులు తెచ్చుకుంటూ వారి పెదవుల కదలికలకు అనుగుణంగా నడుచుకునే ఈ దురదృష్టపు రోజుల్లో ఆ సేవానిరతి ధైర్యసాహసాలను ఆశించడం పొరపాటే అవుతుంది.అలాంటి సమర్థులైన నీతి నిజాయితీ పరులైన అధికారులు అసలు లేరని చెప్పడంలేదు. కానీ వారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నది. ఏదిఏమైనా నేరాలను నియంత్రించడం త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు. ●

# చైనా కొత్త నేస్తం హోండురస్

కనుమ ఎల్లారెడ్డి

హోండురస్ మధ్య అమెరికాలో కరేబియన్ సముద్ర తీరంలో ఉంది. ఇది స్పానిష్ పాలన నుండి క్రీస్తు శకం 1821లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని టిగుసిగల్పా. కరెన్సీ లెంపిరా, భాష స్పానిష్. హోండురస్‌లో అరటి విరివిగా పండుతుంది. అదేవారి ప్రధానమైన,ముఖ్యమైన పంట. అరటితోపాటు పొగాకు, పత్తి, మొక్కజొన్న,కాఫీ కూడా పండిస్తారు. ఇటీవల చైనా రాజధాని బీజింగ్‌లో ఇరుదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. చైనా విదేశాంగ మంత్రి అయిన క్విన్‌గాంగ్, హోండురస్ విదేశాంగ మంత్రి ఎడ్వ్యారా రోరైనా దౌత్యసంబంధాలు ఏర్పరచుకోవాలని నిర్ణయించారు. ఇరువురు కలిసి పనిచేయాలని, కొన్ని ఒప్పందాలపై కూడా సంతకాలు చేసుకున్నారు. మా ఇద్దరి కలయిక నూతన శకానికి నాంది అని ప్రకటించారు. ఒకరి సార్వభౌమత్వం,ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోవాలని తీర్మానించారు. ముఖ్యంగా ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోవడం తగదు అని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, రిపబ్లిక్ ఆఫ్ హోండురస్ మధ్య బలమైన దౌత్యబంధం ఏర్పాటు అయింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందో చెప్పడంకష్టం. ఏదో లాభం ఆశించే చైనా హోండురస్‌తో జతకట్టింది. ప్రాదేశిక సమగ్రత అంటూ హోండు రస్‌ను కట్టిపడేసింది. అసలు కరేబియన్ దేశాలతో ఎన్నడూ చైనా ఒప్పందం చేసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు ప్రస్తుతం హోండురస్‌తో జతకట్టింది అంటే అక్కడ విరివిగా పండుతున్న అరటితోటల విషయం కావొచ్చు. అలాగే కాఫీ, మొక్కజొన్న పం టల గురించి కావొచ్చు. తమ దేశ పౌరులకు కావలసిన ధాన్యం మొక్కజొన్న. మొక్కజొన్న హోండురస్‌లో బాగానే చెప్పుకో దగ్గస్థాయిలో పండుతుంది.ఆ అవసరం నిమిత్తం హోండురస్‌తో కొత్త పల్లవి అందుకుని స్నేహాన్ని కాంక్షిస్తుంది. హోండురస్ మాత్రం ఆసియాలో అత్యంత బలమైన దేశం చైనాతప్పా మరొకటి లేదని పేర్కొంది. తమ దేశభద్రత దృష్ట్యా చైనాతో చేతులు కలపవలసి వచ్చింది. ఈ చర్యలన్నింటిని భారత్, అమెరికా గమనిస్తున్నాయి. హోండురస్ దగ్గర ఎటువంటి మారణాయుధాలు లేవు. తమ దేశ భద్రత కోసమే హోండురస్, చైనా అక్కున చేరింది అనేది సుస్పష్టం. అందుకే చైనా ప్రాదేశిక సమగ్రత, దేశాల అక్రమణ వంటి చర్యలకు ఎవరు పూనుకోరాదని సెలవిచ్చింది. చైనా మాటలు ఎంతవరకు నమ్మశక్యంగా ఉంటాయో హోండురస్‌కు తెలియదు. ఒక అగ్రదేశంతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అది సంబరపడిపోతోంది. ఈ దిశలో చైనా హోండురస్‌తోపాటు మరికొన్ని దేశాలను తమవైపునకు తిప్పుకోవాలని అభిలాషిస్తోంది. అందుకే బీజింగ్‌ను ఆహ్వానించింది. ఆ ఆహ్వానం మన్నించే హోండురస్ చైనాతో జతకట్టింది. ఈ కొత్త స్నేహం ఎన్నినాళ్లు ఉంటుందో కాలమే చెప్పాలి. అరటి దిగుమతిలో ఏమాత్రం తేడా వచ్చినా చైనా స్నేహంలో వైఖరిలో మార్పు వస్తుంది. అది హోండురస్ గ్రహించి ఆచితూచి అడుగులు వేయాలి. రెండు దేశాల పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లితే మంచిది. లేకపోతే స్నేహం బెడిసి కొడుతుంది. ఈ కొత్త స్నేహం చరిత్రలో నిలబడాలని కోరుకుందాం. ఏమాత్రం తేడాలు, బేధాభిప్రాయాలు పొడచూపితే మాత్రం చైనా స్నేహాన్ని విశ్వంలో ఏ దేశం హర్షించదు. ●

# ప్రజావాక్కు



## అమ్మో! ఏప్రిల్ ఒకటో తారీఖు

కొత్త ఆర్థిక సంవత్సరం సామాన్యులను పెరిగినధరలతో స్వాగతం పలుకుతుంది. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధికార సంస్థ సగటున ఐదు శాతం వరకు అధికంగా టోల్‌టాక్స్‌లు వసూలు చేయాలని నిర్ణయించింది. వివిధ రకాల మందుల ధరలు కూడా సుమారు 12 శాతం దాకా పెరగనున్నాయి. పెయిన్‌కిల్లర్స్,గుండె జబ్బులకువాడే మందులు, యాంటీ బయాటిక్స్,బిపి,షుగర్ వంటి వ్యాధులకు ఉపయోగించే టాబ్లెట్ల ధరలు మరింత ప్రియంకానున్నాయి. యూపిఐ లావాదేవీలపై ఏప్రిల్ ఒకటి నుంచి ఫీజులు వసూలు చేయనున్నారు. రూ.2వేలు, ఆపై లావాదేవీలపై 1.1 శాతం వరకు ఇంటర్‌చేంజ్ రుసుముగా వసూలు చేయనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. వ్యాపార లావాదేవీలపై ద్రవ్యోల్బణం జోరందుకుని సేవలు ఖరీదవుతున్న తరుణంలోవినియోగదారులకు పెరగనున్నధరలు అదనపు భారమే.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వీధి దీపాల కోసం కోర్టుకు వెళ్లాలా?

రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాల కోసం హైకోర్టు ఆదేశించినా దీపాలు ఏర్పాటు చేయకపోవడం, ఆపైన సిఆర్‌డిఏ కమిషనర్‌ని స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాలకు ఇంత రభస జరిగితేగానీ పరిష్కారం లభించలేదు.ఇక ఈపాలకులు మూడురాజధానులు కడతామంటే ఎవరైనా నమ్ముతారా? ఇటువంటి బాధ్యతారాహిత్య పాలన గతంలో ఎన్నడూ చూడలేదు. కనీసం అధికారులు కూడా సిగ్గుపడడటం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చరిత్రను వక్రీకరించడమే

ప్రస్తుత భారత ప్రధానమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని పేరు నుండి గాంధీపేరుని తొలగించి నెహ్రూ పేరును పెట్టుకోమని అడగడం, పార్లమెంటులో ఇంటి పేరుని బట్టి ప్రతిపక్ష నాయకుడిని అపహాస్యం చేయడం చాలా బాధాకరం. ఏ కొద్దిపాటి విచక్షణాజ్ఞానం ఉన్న ఏ మనిషికైనా భారతదేశంలో కుటుంబాలు బంధాలు విలువలు తెలిసి ఉంటే పెళ్లయిన అమ్మాయికి వారి అత్తారింటి పేరు ఉంటుంది. వారి బిడ్డలకు ఆ ఇంటిపేరే ఉంటుంది. కానీ అమ్మాయి ఇంటిపేరు ఉండదు కదా.చరిత్రను వక్రీకరించాలని మంచివారిని చెడ్డవారిగా చిత్రీకరించడం ఏమాత్రం భావ్యంకాదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి తాజాగా ఆదేశించారు.ఈ భూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమం తప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత,ప్రయోగశాలల్లో సదుపాయాలుమృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పుకోసం ఏదో కాకి లెక్కలు చెప్పడం తప్పితే క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## చిన్న తప్పుకి పెద్ద శిక్ష

లండన్‌లో తాను మాట్లాడిన దానికి లోక్‌సభలో సమాధానం చెబుతానన్నారు రాహుల్‌గాంధీకాని బిజెపి నాయకులు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అనర్హతవేటుతో లోక్‌సభలో అడుగు పెట్టకుండా చేశారు. హైకోర్టులోను తీర్పుకు వ్యతిరేకంగా వస్తే రాహుల్ జైలులో కూర్చుండవలసి వస్తుంది. ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఉండదు. 2019 ఎన్నికల ర్యాలీలో మోడీ పేరుగలవారిని చిన్నమాట అనటమో దీనికంత టికికారణం. గతంలో ఎన్నోసార్లు బిజెపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు,మంత్రులు,ముఖ్యమంత్రులువిద్వేషపూరితమైన మాటలు మాట్లాడారు. తమ మాటలతో ప్రత ర్థి పార్టీలకు చెందిన వారిని అతి దారుణంగా అవమానించారు. అయితే వీరికి ఎటువంటి శిక్షలు పడలేదు. పదవులూ పోలేదు. కానీ ఉన్నదున్నట్టు మాట్లాడిన రాహుల్ గాంధీకి మాత్రం అనర్హత వేటు జైలుశిక్ష. ఇదెక్కడి న్యాయం.

-మిథునం, హైదరాబాద్

## బస్సుల టైంటేబుల్


తెలంగాణ రాష్ట్రంలోని 12,769 నోటిఫైడ్ గ్రామపంచాయతీలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి గ్రామంలో ప్రజలకుబస్సుల టైంటేబుల్ తెలియచేసే చార్టు గ్రామపంచాయతీలో, మినీబస్‌స్టాప్ బస్సులు ఆగే స్థలంలో ప్రదర్శించాలి. దీనివలన ప్రయాణికులకు విద్యార్థులకు,వ్యాపారస్తులకు, ప్రయాణ సమయపాలన సౌకర్యంగా ఉంటుంది.ఆర్టీసీ అధికారులు ప్రతిగ్రామంలోబస్సుల సమయపాలన టైంటేబుల్ ప్రదర్శించాలి. బస్సు సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు చార్టుబోర్డులో ప్రదర్శించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# ఆత్మవిశ్వాసంతోనే గెలుపు సాధ్యం

తండా సదానందం

పాఠశాల విద్య పూర్తి చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి మొదటిమెట్టు లాంటిది పదవ తరగతి. పదవ తరగతి పాస్ అయితేనే ఉన్నత విద్యకు అంకురార్పణ జరుగుతుంది. ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరం 10వ తరగతి. ఈ విద్యాసంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 10 సంవత్సరాల పాఠశాల విద్యకు సార్థకత లభించేలా ఉత్తీర్ణత సాధించడం అత్యంత అవశ్యకం. అందుకు విద్యార్థి దగ్గర నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా సమయస్ఫూర్తితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యావిషయపరంగా ఉపాధ్యాయులు, భౌతిక వసతులు, ఆహారం వంటి అవసరమగు వనరులను అందించడానికి తల్లిదండ్రుల సహకారం అవసరం. నేడు విద్యావిషయపరంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పోటాపోటీగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నాయి. ప్రభుత్వం కూడా ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఆ తరగతులకు హాజరయ్యేందుకు ఉదయం సాయంత్రం అల్పాహారం స్నాక్స్ అందివ్వడం జరిగింది. అంత మాత్రమే కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు వినూత్నంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు ప్రిపరేటరీ పరీక్షలు, వందశాతం ఫలితాల సాధనకు లిటిల్ టీచర్ ప్రోగ్రాములు నిర్వహించడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేవిధంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఎస్‌సిఇఆర్‌టి నుండి అభ్యాస దీపికలు ఇవ్వడం జరిగింది. పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేకశ్రద్ధ వహించడం, 100 శాతం ఫలితాల సాధన దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ సకాలంలో డిసెంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేసి విద్యార్థులను సమాయత్తం చేస్తున్నారు, చేశారు.పదవ తరగతి విజయవంతంగా పూర్తి చేయడానికి ఇదంతా ఒక ఎత్తైతే పరీక్షల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సమయపాలన పాటించి చక్కగా ప్రజెంట్ చేయడం అత్యంత ప్రాముఖ్యత గల విషయం. సంవత్సరమంతా కష్టపడి చదివి సాధన చేసిన పరీక్షల రాయడంలో విఫలమైతే, ఫలితం తారుమారయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయాందోళనకు గురవుతుంటారు. కంగారుగా ఆత్రుతతో పరీక్షలలో తెలిసిన విషయాలను కూడా చక్కగా రాయక తక్కువ మార్కులు లేదా అనుత్తీర్ణత పొందటం జరుగుతుంది. వీటిని అరికట్టడానికి విద్యార్థులు జాగ్రత్తగా కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు సంవత్సరం ఆరంభం నుండి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అనేక పరీక్షలు రాయడం, వాటికి ప్రిపేర్ కావడం జరుగుతుంది. కనుక పరీక్షకు ముందు నూతనంగా కొత్త అంశాలను చదవకూడదు.చదివిన వాటినే పదేపదే మననం చేసుకోవాలి.ప్రతిరోజు ఒకే విధంగా సమయపాలన పాటించాలి.ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొనడం, తినడం లాంటివి చేయాలి. వీలైనంతవరకు ఇష్టమైన చక్కటి శాఖాహారాన్ని మాత్రమే భుజించాలి. రాత్రులందు ఎక్కువగా మేల్కొనకుండా సరిపడ నిద్రపోవాలి.



పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్ అందుకున్నాక అందులో పేర్కొన్న సెంటర్‌ను పరీక్షకు ముందురోజు గానీ, అంతకుముందు రోజుగానీ ఒకసారి వెళ్లి చూడాలి. సెంటరుకు చేరుకునే సమయం, ఎలాచేరుకోవాలి, ఇంటి దగ్గర నుంచి ఏ సమయానికి బయలుదేరాలి అనే విషయాలు బోధపడతాయి. రవాణా సౌకర్యం ఉండే విధంగా చూసుకోవాలి. వీలైనంతవరకు ప్రజారవాణాను లేదా అందరు కలిసి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాని ఒంటరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించకూడదు. ద్విచక్ర వాహనం ఉపయోగించడం తప్పనిసరి అయితే పెద్దల సహాయంతో మాత్రమే ప్రయాణించాలి. పరీక్షకు వెళ్లే ముందు అల్పాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. పరీక్ష సమయానికి అర్థగంట ముందుగానే ఉదయం 9 గంటలలోపు సెంటర్‌కు చేరుకోవాలి. అక్కడ సెంటర్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డుప్రకారం ఏ రూమ్ కేటాయించబడిందో చూసుకొని, వారి అనుమతితో ఆ గదిలోకి వెళ్లి కేటాయించబడిన సీట్లో ప్రశాంతంగా కూర్చోవాలి. ఇన్విజిలేటర్ అందించిన ముఖ్య సమాధాన పత్రం ఓఎంఆర్ షీట్‌ను తీసుకొని తమదేనా కాదా అని, విద్యార్థి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయా లేదా అని నిర్ధారించుకోవాలి. ఓఎంఆర్‌షీట్‌పై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ విధిగా వేయాలి. విద్యార్థికి కేటాయించిన బాక్స్లో సంతకం చేయాలి. ఫొటో ఐడెంటిటీ అటెండెన్స్ సీట్లో కూడా విధిగా సంతకం చేయాలి. తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత కంగారుపడకుండా ప్రశాంత చిత్తముతో ప్రశ్నపత్రాన్ని ఏకాగ్రతతో రెండు,మూడుసార్లు చదవాలి. ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నెంబరు వేయాలి. తదుపరి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాయాలి. ఒక సెక్షన్ ప్రశ్నలు వీలైనంతవరకు ఒకే దగ్గర రాయడం మంచిది.ప్రతి ప్రశ్న సమాధానం తర్వాత ఒక లైన్‌కొట్టి కొంత స్థలాన్ని వదిలితే మంచిది.ప్రతి ప్రశ్నరాసే ముందు విధిగా దాని నెంబర్ వేయాలి. ప్రశ్న నెంబర్ వేయడం మర్చిపోకూడదు. ముఖ్య అంశాలను, సూత్రాలు, సాంకేతిక పదాలు, గుర్తులు రాసేటప్పుడు వాటిని ప్రత్యేకంగా కనిపించే విధంగా స్పష్టంగా రాయడం మంచిది. ప్రతి సమాధానం పాయింట్ల వారిగా రాస్తే బాగుంటుంది. రాయవలసిన ప్రశ్నలన్నింటికీ సమాధారం రాసిన తర్వాత, వాటిని ఒకసారి ప్రశ్నపత్రంలో ఉన్న నెంబర్ ప్రకారం సరిచూసుకొని, ఎక్కడ సమాధానాలు రాయాలనిపిస్తే రాయాలి. పార్ట్ ఎ ప్రశ్నాపత్రానికి సంబంధించిన సమాధానాలు సమయపాలన పాటిస్తూరెండున్నర గంటల్లోనే పూర్తి చేయాలి. చివరి అరగంటలో పార్ట్ బి ఇవ్వబడుతుంది. ఆ సమయానికి పార్ట్ ఏ ముఖ్య సమాధాన పత్రం, అదనపు సమాధాన పత్రాలను వరుస క్రమంలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలి. అదనపు సమాధాన పత్రాలను తీసుకున్న వెంటనే పేజీ నెంబరు వేసుకోవడం మర్చిపోవద్దు.చివరగా పార్ట్ బి జతపరచవలెను. పార్ట్‌బిపై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ వేయవలెను. ఓఎంఆర్‌పై ఎన్ని అదనపు సమాధాన పత్రాలు తీసుకున్నారో, దానికి సంబంధించిన కాలమ్‌లో నమోదు చేయాలి. ప్రతిరోజు కేంద్రంలో నిర్వాహకులు సూచించేసూచనలను పాటిస్తూ ధైర్యంగా పరీక్షలు రాయాలి. ఏదైనా సమస్య ఉన్నచో ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌ను నేరుగా కలిసి పరిష్కరించుకోవచ్చు. లేదా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుల ద్వారాపరిష్కరించుకోవచ్చు. అంతేగాని ఆందోళన ఒత్తిడితో ఉండకూడదు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు, పరీక్ష రాయలేనటువంటి వారికి రాసేందుకు మరొకరిని నియమించుకోవచ్చు. కానీ సంబంధిత పాఠశాల ద్వారా, ఆయా జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ గారి నుండి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## టెన్నిస్ కోచ్ ను అభినందించిన శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి



**గుంటూరు స్పోర్ట్స్, మార్చి 31, ప్రభాతవార్త :** రాష్ట్రానికి మేటి టెని స్నిస్ క్రీడాకారులను తయారు చేయాలని శాప్ చైర మ్న్ బైరెడ్డి సిద్ధార్ధరెడ్డి ఇటీవల ఢిల్లీలోని భారత్ టెని స్నిస్ అకాడమీలో జరిగిన ఆస్ట్రేలియా అసోసియేషన్ టెన్నిస్ కోచ్‌ల శిక్షణా కార్యక్రమంలో గుంటూరుకు చెందిన టెన్నిస్‌కోచ్ పి.ఆనంద్‌కుమార్ పాల్గొన్న కోర్సు పూర్తిచేసినందుకు శాప్ చైర్మన్ బైరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెని స్నిస్ క్రీడలో మేటీ క్రీడాకారులను తయారు చేసి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి కృషిచేయాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని కోర్సు లు టెన్నిస్‌లో చేయాలని ఆయన కోరారు. ఆనంద్‌కుమార్ ప్రస్తుతం ఐజేఎం విల్లాలోని టెన్నిస్‌కోర్టుల్లో శిక్షణ అందజేస్తూ క్రీడాకారులను తయారు చేసు _న్నందుకు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి అభినందించారు.


# విజయవాడ వార్త



# కాలం చెల్లిన మందులను శానిటేషన్ సిబ్బందికి అందచేయాలి

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 31, ప్రభాతవార్త**

మహిళలు శానిటరీ నాప్కిన్లు, డైపర్లు, దూది సిరంజిలు, కాలం చెల్లిన మందులను నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి విడిగా అందచేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛోత్సవ్ మషాల్ మార్చ్ మహా సభను నిర్వహించారు. దానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్‌లలో నూరు ఋశాతం చెత్తను వేరుచేసి సేకరించడం, రోడ్డు, ప్రజా నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలు, జనసమూహ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో గార్బేజ్ ఫ్రీ సిటీ సెవెన్ స్టార్ సాధించడం జరగుతుందన్నారు. జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించే దిశగా ప్రతి ఒక్కరి సమిష్టి కృషితో అభివృద్ధిని పంచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మరో ముఖ్య అతిథి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ, వ్యర్థాలను 4 ం ౕ ఽ ా ల ు ూ ా విభజించి, సేకరించే పద్దతిని అలవర్చుకోవాలని సూచించారు.




పారిశుద్ధ కార్మికులకు ప్రశంసాపత్రాలను అందచేస్తున్న దృశ్యం

అందులో భాగంగా ఇంటి వద్ద వెలువడే హానికర వ్యర్థాలు(శానిటరీ నాప్కిన్లు, డైపర్లు, దూది సిరంజిలు, కాలం చెల్లిన మందులు)పేపర్‌లో చుట్టి ఎరుపు రంగుతో సూచించి, ఎరుపు డబ్బాలలో పారిశుధ్య కార్మికులకు విడిగా అందచేయాలని సూచించారు. ఈ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా 'ఎరుపు-స్వేచ్ఛగా తెలుపు' అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం నగరంలోని 12 ఉత్తమ మహిళా కార్మికులను గుర్తించి, ఆరుగురు హోం కంపోస్టింగ్ చేస్తున్న మహిళలను గుర్తించి ప్రశంసాపత్రాలతో అభినందించారు. చివరగా 64 డివిజన్ల నుండి 64 మంది మహిళా జిఎఫ్‌సి ఇన్ఫ్యూయన్‌సెర్స్‌గా గుర్తించి నగరంలోని మహిళలందరికి అవగాహన కల్పించాలని, వారిచే స్వచ్ఛ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నగరపాలక సంస్థ విధి నిర్వహణలో వివిధ భాగాల్లో ఉత్తమ సేవలందించిన సచివాలయ సిబ్బందికి పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలను అందించారు. నగరపాలక సంస్థ వారు స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛోత్సవ్ కార్యక్రమం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభమైంది. దానిలో భాగంగా స్వచ్ఛ మషాల్ మార్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మూడు సర్కిళ్ళలో మూడు ర్యాలీలను నిర్వహించారు. సర్కిల్-1లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమక్షంలో 'ఎరుపు-స్వేచ్ఛగా తెలుపు' అనే నినాదంతో శానిటరీ నాప్‌కిన్లు, డైపర్లను సురక్షితంగా అందచేయాలని వివరిస్తూ గాంధీజీ నగరపాలక సంస్థ పాఠశాల విద్యార్థినులతో స్థానిక కార్పొరేటర్ ఛటర్జీ, ఇద్దరు అదనపు కమీషనర్లు సిఎంఓహెచ్ మరి కొందరు అధికారులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. సర్కిల్-2 పరిధి లోని సాంబమూర్తి రోడ్లో సిఎంఓహెచ్ మరియు జోనల్ కమీషనర్ల సమక్షంలో కాలువల ప్రక్షాళనర దిశగా ర్యాలీను నిర్వహించారు. సర్కిల్-3 లోని రామలింగేశ్వర కట్ట రోడ్‌లో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి అధ్వర్యంలో స్వచ్ఛ మషాల్ మార్చ్ ముఖ్య ఉద్దేశ్యమైన మహిళల పారిశుధ్యంలో ముఖ్య పాత్రను వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు. నగరంలో ప్రయోగాత్మకంగా పర్యావరణ అనుకూలమైన విధానాలతో జీవనోపాధి నిర్వహిస్తున్న స్వయం సహాయక బృందాలు, వాణిజ్య సంస్థలు విధానాలు ప్రదర్శన నిర్వహించారు. వాటి యందు గ్రీన్ వేవ్స్ ఎన్విరాన్మెంటల్ సొల్యూషన స్, మన గ్రామం ఆర్గానిక్ స్టోర్ ఈట్ రాజ్ ఈట్ జ్యూస్ బార్ వారి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైఎస్సార్) ప్రభుత్వంలో అన్నదాత దివాళా..

### మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ విమర్శ..

**ఎ కొండూరు, మార్చి 31, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ (వైఎస్సా ర్) ప్రభుత్వంలో రైతులు దివాళా తీస్తున్నారని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన అన్నదాతలకు నేటివరకు ధాన్యం నగదు ప్రభుత్వం చెల్లించకపోవడం రైతు ప్రబుత్వంగా చెప్పుకునే వైఎస్సా ర్ ప్రభుత్వానికి సిగ్గుమాలిన చర్య అని తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో దొడ్డా లక్ష్మణరావు అధ్యక్షతన శుక్రవారం తెలుగురైతు సంఘం సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి పాటుపడితే నేడు సిఎం జగన్ ఆ పథకాలను తుంగలో తొక్కి అన్నదాతలను తీవ్ర ఆర్థిక నష్టాల్లో నెట్టుకెళుతున్నాడని స్వామిదాస్ ఆరోపించారు. ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, అందుకోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టి సిఎం జగన్ కళ్లు తెరిపించాలని స్వామిదాస్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు, గంపలగూడెం మాజీ ఎంపిపి చెరుకూరి రాజేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శావల దేవదత్, ఎన్‌టిఆర్ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, తాళ్లూరి రామారావు, కె.శేషగిరిరావు, గంపలగూడెం మాజీ ఎంపిపి యలమద్ది పులయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మేడికొండూరు, మార్చి 31, ప్రభాతవార్త :**

పేరేచర్ల సెంటర్‌లో గ్రూప్ సమావేశం నిర్వహించి ఏప్రిల్ 5వ తేదిన కార్మిక కర్షక ఐక్యతతో ఢిల్లీలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భాష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రజా సంఘాల కన్వీనర్ బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచా ్చడు. ఇప్పటికీ ఉద్యోగాలు కలి ్పంచలేకపోయినా ఉన్న ఉద్యోగాలు కోటి మందిని తీసేశాడు. తొమ్మిది సంవత్సరాల్లోనే 110లక్షల కోట్లు భారతదేశాన్ని



తనఖాపెట్టి అప్పు తెచ్చాడు. అలాగే మౌలిక రంగమైన వ్యవసాయానికి గతంలో ఉన్న సబ్సిడీలు అన్ని రద్దు చేశాడు. బిజేపి పరిపాలనలోనే దాదాపు రైతులు వ్యవసాయ కూలీలు మూడు లక్షల మంది చనిపోయారు. మోడీ ఎక్కడా పెట్టుబడులు పెట్టకుంగా తెచ్చిన రూ.100లక్షల కోట్లు పెట్టుబడి ఎవరికి ఇచ్చాడు. ఈ మోడీ ఆదాని, అంబాని లాంటి గుజరాత్ పెట్టుబడిదారులకు భారతదేశంపై తెచ్చిన కోట్ల రూపాయల అప్పును వాళ్ళకు కట్టబెట్టాఉ. ఈ విధానమైన మోడీ పరిపాలన ఉంది కనుక దీన్ని నిలవరించుటకు ఢిల్లీల్లో ధర్నా కార్యక్రమం జరుగుతుందని దానికి ప్రజలందరూ సంఘీభావం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాదిక్, మోహన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 2న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మార్చి 31, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 9సంవత్సరాలుగా ప్రముఖ వైద్యులను ఆహ్వానించి వివిధ అంశాలపై నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈ ఆదివారం ప్రముఖ ఆరో ్థపెడిక్ వైద్యులు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తో ముఖాముఖీ కార్యక్రమాన్ని ఏరా ్పటు చేయడం జరిగిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే ఆరోగ్యసభ స్థానిక తాలూకా కార్యాలయ ఆవరణలోని పెన్షనర్స్ అసోసియేషన్ ఏసి సమావేశ మందిరంలో జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య సభకు ఆరోగ్యాభిలాషులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మామిడికి తీవ్రంగా మంగు

**చాట్రాయి, మార్చి 31, ప్రభాతవార్త** అకాల వర్షాలు మామిడి రైతును కోలుకోలేని దెబ్బకొడుతున్నాయి. ఇటీవల వరసగా వారం రోజులపాటు వర్షాలు పడటంతో మామిడికి మంగు తీవ్రంగా తయారైంది. కాయలకు మంగు రావటంతో నల్లగా మసిబారినట్లు వస్తుండటంతో వ్యాపారులు కొనుగోలు చేయటంలేదు. దీనితో రైతులు లబోదిబోమంటూ రొడ్డుమీదే పారపోసే పరిస్దితి కనపడుతోంది. ఈ ఏడాది కాపు ముందుగా వచ్చినప్పటికీ మంగు తీవ్రతతో



రైతులు నష్టపోవాల్సిన దుస్దితి ఏర్పడింది. ముఖ్యంగా తోతాపురికి మంగు ఎక్కువగా ఉండటంతో వర్షాలకు ముందు 20వేలకు పైగా అమ్మిన మామిడికాయలు నేడు ఆరు, ఏడు వేలకు పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో షుమారు 15వేల ఎకరాలకు పైగా మామిడి తోటలు ఉండగా చాలా తోటలలో ఇదే పరిస్దితి ఏర్పడింది. ఏప్రిల్ నెల ప్రవేశిస్తున్నప్పటికీ ఉదయం పూట తేనె మంచు విపరీతంగా పడుతుండటం వల్ల మరింత నష్టం వాటిల్లుతోం దని పలువురు రైతులు తెలియచేస్తున్నారు. కోట్లాది రూపాయిలు టర్నోవర్ జరిగే మామిడిపంటపై అధికారులు, ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉద్యానవనశాఖ అధికారులు గ్రామాలలో ఉన్నా ఏనాడూ రైతుల వద్దకు వెళ్లి మంగును పరిశీలించటం కాని పరిస్దితిని తెలుసుకోవటం కాని చేయటం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. మండలానికి శాస్త్రవేత్తలు వచ్చినా మామిడి రైతులను చెప్పటం లేదని అందవల్ల రైతులకు అవగాహన రావటం కల్గటం లేదనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలావుండగా తోటలు కొనుగోలు చేసిన వ్యాపారులు కూడా ఈ ఏడాది నష్టాలతోనే వెళ్లాల్సి న పరిస్దితి కనపడుతోందని తెలియచేస్తున్నారు.

## కోదండ రామునికి పట్టాభిషేకం

**చనుబండ(చాట్రాయి)మార్చి31, ప్రభాతవార్త**

చాట్రాయి మండలం, చనుబండలో పురాతన చరిత్ర కల్గిన కోదండ రామాలయంలో శ్రీరామచంద్రునికి శుక్రవారం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పుచ్చకాయల చెన్నకేశరెడ్డి దంపతులు శ్రీరామచంద్రునికి వైభవంగా పట్టాభిషేకం చేయగా



వేలాదిమంది భక్తులు తిలకించారు. అపరభద్రాద్రిగా పేరుగాంచటంతో భద్రాచలంలో జరిగిన విధంగా అన్ని కార్యక్రమాలు ఈ దేవాలయంలో నిర్వహించటం ఆనువాయితీగా వస్తోంది. దీనితో భాగంగా ఉదయం 11గంటలకు శ్రీరామచంద్రమూర్తికి పట్టాభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయటంతో అలయ ప్రాంగణం రామనామందో దద్దరిల్లిపోయింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహకారం సంఘ అధ్యక్షులు మోరంపూడి వేంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వంకెణి వేంకటేశ్వరరావు, జల్లేపల్లి పరమేశ్వరరావు, జల్లేపల్లి సుబ్బారావు, వనమా వాసు తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలావుండగా నూజివీడు నియెజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు పర్వతనేని గంగాధర్ కూడా పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కినేని చందు, కందుల కృష్ణ, జక్కంపూడి ప్రదీప్ పాల్గొన్నారు.

## వైద్య రంగానికి సిఎం పెద్దపీట

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని వైసీపీ గుంటూరు జిల్లా మెడికల్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వై షేక్ అన్నారు. శుక్రవారం విజయవాడ లోని వైఎస్సార్ యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బి.సాంబశివరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ రాజ్యలక్ష్మిలను మర్యాదపూర్వకంతఠ కలిపి పలు అంశాలపై చర్చించారు. అనంతరం విలేకరులతో డాక్టర్ వై.షేక్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగంలో గణనీయమారు ్పలు తెచి ్చందన్నారు. రాష్ట్రంలో వైద్యకళాశాలలు ఏర్పాటుచేసి పేద, మధ్య తరగతి వర్గాలకు అందని ద్రాక్షగా ఉన్న వైద్య విద్యను చేరువచేయాలనే సంకల్పం ఎందరికో స్పూర్తి నిచ్చిందన్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతూ ప్రభుత్వ లక్షా ్యలను సమిష్టిగా చేరుకుంటామని డాక్టర వై.షేక్ స్పష్టంచేశారు.

## వ్యర్థాలను అవుట్‌ఫాల్ డ్రైయిన్‌లలో వేయకుండా అవగాహన కల్పించాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 31, ప్రభాతవార్త**

వ్యర్థాలను అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లలో వేయకుండా ప్రజలకు అవగాహన కల్గించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం సర్కిల్-3 పరిధి లోని రామలింగేశ్వరనగర్, పటమటలంక, రాణీగారితోట, కృష్ణలంక వంటి పలు ప్రాంతాల్లో ని కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో అవుట్ పాల్ డ్రైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణానది దిగువ ప్రాంతంలో మురుగు చేరే పలు పాయింట్లను ఆయన పరిశీలించారు. నిర్ధేశిత ప్రాంతాల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. అనంతరం స్వరాజ్యమైదానంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్‌పాత్, ల్యాండ్‌స్కెప్, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. సిఎం ఆదేశాల ప్రకారం నిర్ధేశిత గడువు లోపు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, అవసరమైతే అదనంగా పనిచేసే వారిని ఏర్పాటు చేసుకొని, రాత్రి వేళల్లో కూడ పనులు త్వరగా చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్‌రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపిఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమీషనర్‌కు 11 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మార్చి 31, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో శుక్రవారం సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 11 ఫిర్యాదులను ఫోన్ ద్వారా అందుకున్నారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థి నేరాలు, స్థలం తగాదాలు తదితరాలున్నాయి. వాటిని అందుకున్న సిపి సంబంధిత పోలీస్ స్టేషన్ యస్‌హెచ్‌ఓలతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు.



## బెజవాడలో దారుణ హత్య

**విజయవాడ క్రైం, మార్చి 31, ప్రభాతవార్త**

భర్త పెట్టే భాధలు భరించలేక తన కొడుకుతో కలిసి భర్తను హత్య చేసింది ఒక భార్య. ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన లారీ మెకానిక్‌గా పనిచేస్తున్న సురేష్‌కు అరుణతో ముప్పై సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు, పెద్ద కుమారుడు ఐదేళ్ళ క్రితమే ఇంట్లోంచి వెళ్ళిపోయి ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడు. చిన్న కుమారుడు ఆకాశ్ ఇంటర్ చదువుతూ తన తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. వివాహం జరిగిన కొంత కాలం నుండే సురేష్, అరుణల మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొనేది. ఐదేళ్ళ క్రితం పెద్ద కొడుకు వినీత్ ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడి. దాంతో భార్యభర్తల మధ్య ఘర్షణలు మరింత ఎక్కువయ్యాయి. చిన్నతనం నుండి పెద్ద కొడుకుని ఆడవాళ్ళు చేసే పనులు చేయించడం వల్లనే అతను ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడని నిత్యం సురేష్ భార్య అరుణతో గొడవపడుతుండేవాడు. వినీత్ ఆరునెలల కొకసారి ఇంటిరి వచ్చేవాడు. అలా అతను వచ్చిన ప్రతిసారి వారి మధ్య గొడవలు మరింత ముదిరేయి. గురువారం మధ్యాహ్నం వినీత్ ఇంటికి వచ్చాడు. దాంతో అతనితో తండ్రి సురేష్ గొడవ పడ్డాడు. దీంతో వినీత్ తండ్రిపై దాడి చేసి వెళ్ళిపోయాడు. సాయంత్రం మళ్ళీ సురేష్ తన భార్య అరుణతో ఘర్షణకు దిగాడు. ఈ ఘర్షణలో అక్కడే ఉన్న చిన్న కొడుకు ఆకాశ్ కల్పించుకున్నాడు. తల్లి అరుణ, కొడుకు ఆకాశ్‌లు కలిసి సురేష్‌ను కొట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం సురేష్ సోదరునికి ఫోన్ చేసి సురేష్ కింద పడిపోయాడని ఎంతకూ లేవడం లేదని చెప్పారు. సురేష్ సోదరుడు రమేష్ ఇంటికి వచ్చి చూసేసరికి సురేష్ చలనం లేకుండా పడి ఉన్నాడు. దాంతో రమేష్ తన సోదరుడిని మీరే చంపేశారని సురేష్ భార్య అరుణ, కొడుకు ఆకాశ్‌లపై ఆరోపించాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా తల్లి, కొడుకులు సురేష్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతిపక్ష కౌన్సిలర్‌పై అధికార పక్ష కౌన్సిలర్లు భౌతిక దాడి

తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త : సభ్యసమాజం తలదించుకునే విధంగా పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలను చర్చించుకునే వేదికైన కౌన్సిల్ హాలులో ప్రతిపక్షాల ప్రశ్నించే హక్కును హరిస్తూ అధికార పక్ష కౌన్సిలర్ బౌతిక దాడికి పాల్పడిన ఉదంతం గుంటూరు జిల్లా తెనాలి కౌన్సిల్ హాలులో శుక్రవారం చోటు చేసుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షతన ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు చదువుతున్న సమయంలో ఒక అంశంపై 20వ వార్డు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ గడప గడపకు వచ్చిన అర్జీల్లో చేపట్టే పనులకు సింగల్ టెండర్ విధానం ఏమిటని అభ్యంతరం చెప్పడంతో 3వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ ఆవుల వెంకట కోటయ్య వివరణ ఇస్తున్న సమయంలో, 33వ వార్డుకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్ షేక్ మొఘల్ అహ్మద్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష కౌన్సిలర్‌పై మాటలు దాడి చేయడంలో ఇరువురు మధ్య చోట చేసుకున్న వివాదం క్రమంలో మొగల్ అహ్మద్ ఆవేశంతో ఊగిపోతూ ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్‌పై బౌతిక దాడికి పాల్పడ్డాడు. కౌన్సిల్ హాలులోని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు దాడి 22వ వార్డు కౌన్సిలర్, 26వ వార్డు కౌన్సిలర్, అహ్మద్‌బేగ్‌లు ప్రతిపక్ష సంస్కృతిని వ్యతిరేకిస్తూ అడ్డుపడే ప్రయత్నం చేసినా కూడా అధికార పార్టీలోని,



కౌన్సిలర్లపై వారి ఇష్టానుసారంగా మాటల దాడికి పాల్పడ్డాడు. ఈ ఉదంతం కౌన్సిల్ హాలులో తీవ్రమైన రాదాంతానికి తావ్విచ్చింది. ఈ క్రమంలో ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ సమావేశాన్ని వాయిదా వేసి బయటకు వెళ్ళిపోయారు. అధికార పార్టీ కౌన్సిలర్లు కూడా బయటకు వెళ్ళిపోవడంతో ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ జరిగిన ఉదంతంపై తమదైన పందాలో స్పందించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు ఉద్దేశ్య పూర్వకంగానే సభను అడ్డుకుంటున్నారని కూడా ఆరోపించారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ జరిగిన ఉదంతం అత్యంత బాధాకరమని ఈ విషయంపై పూర్తి విచారణ చేపట్టాక బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మీడియాకు వివరించారు. అయితే ప్రతిపక్ష కౌన్సిలర్ మాత్రం దాడులకు పాల్పడే సంస్కృతిని ప్రోత్సహించరాదని, తక్షణమే దాడికి పాల్పడిన కౌన్సిలర్లను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. తీవ్రమైన పరిణామాలకు తావ్విచ్చే విధంగా అధికార పార్టీ కౌన్సిలర్లు బౌతిక దాడులకు పాల్పడే విధానాన్ని ఆ దృశ్యాలను చూసి ప్రతి ఒక్కరూ తప్పుపడుతున్న విషయం వాస్తవం.

## దాడుల సంస్కృతిని ప్రోత్సహించే మూల్యం చెల్లించుకోక తప్పదు

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** ప్రజాస్వామ్యంలో అధికార పక్షం చేసే ఏ కార్యక్రమంలోనైనా లోపాలుంటే ప్రజల పక్షాన ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని ఆ విషయాన్ని విస్మరించి ప్రతిపక్ష కౌన్సిలర్‌పై భౌతిక దాడకి పాల్పడిన వారు తగు మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఆర్యవైశ్య కులానికి చెందిన 20వ వార్డు టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్‌పై కౌన్సిల్ హాలులో జరిగిన దాడి ఉదంతం నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి ఆర్యవైశ్య సంఘ నాయకులు శుక్రవారం కౌన్సిల్ సమావేశం అనంతరం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట తమ నిరసనను వ్యక్తం చేస్తూ భౌతికదాడికి పాల్పడిన కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ విషయం తెలుసుకున్న తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో తమ కౌన్సిలర్ దేసు యుగంధర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అజెండాలో ఉన్న అంశాలపై ఉన్న లోపాలను వివరిస్తూ తమ కౌన్సిలర్ మాట్లాడే సమయంలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ దాడి చేయడం అనరాని మాటలతో దూషించడం అమానుషమని, ఇటువంటి విధానం ద్వారా ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. కౌన్సిల్ హాలులో అంతమంది కౌన్సిలర్లు దాడిని నిలువరించే ప్రయత్నం చేసినా వారిని దాటుకుని యుగంధర్‌పై దాడి చేసిన కౌన్సిలర్ తగు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమస్యలపై అధికార, ప్రతిపక్షాలు మాటాలకే పరిమితం కావాలి తప్ప ఇటువంటి దాడుల సంస్కృతిని ప్రోత్సహించరాదన్నారు. జరిగిన ఉదంతం పట్ల పట్టణ ప్రజలు ఊడా ఆలోచించాల్సిన సమయం ఇదేనన్నారు. రాజకీయాల్లో కులదూషణలు, మతదూషణలు, దుష్ట సంప్రదాయమని, ఈ విధానాలకు ప్రజలు తెరదించాలన్నారు. పోలీసుశాఖ కూడా ఇటువంటి వారిపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమాధానం చెప్పడం చేతగాని అసమర్థులే దాడులకు పాల్పడతారని ఈ సంఘటనతో పాలకులు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్యవైశ్య సంఘీయులు తమ సంఘీయ కౌన్సిలర్ యుగంధర్‌పై జరిగిన దాడిని నిరశిస్తూ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారని వారికి తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ఆలపాటి వివరించారు. ప్రజలు కూడా పట్టణ బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్ నగర్‌లో వైఎస్సార్ ఆసరా నిధుల పంపిణీ

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** పట్టణ పరిధిలోని 21నుండి 24వార్డులకు సంబంధించిన మూడో విడతకు సంబంధించిన వైఎస్ఆర్ ఆసరా నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం 23వ వార్డు పరిధిలోని ఆర్‌ఆర్ నగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ ఒక కోటి రెండు లక్షల రూపాయల చెక్కును సంబంధిత సంఘాల వారికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు, 22వ వార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, 23వ వార్డు కౌన్సిలర్ పోకా శిరీష, 24వ వార్డు కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. నాలుగు వార్డులకు సంబంధించి 1917సంఘాల సభ్యులకు మూడో విడత వైఎస్ఆర్ ఆసరా నిధులను అందజేశారు. కాగా పట్టణ పరిధిలో 3డో విడత వైఎస్ఆర్ ఆసరాకు 14,656స్వయం సహాయక సంఘాలు ఉండగా వీరికి రూ.11.97కోట్ల లబ్ధి చేకూరడం జరిగింది.



## విద్యా వ్యాప్తికి గ్రేస్ ఫౌండేషన్ కృషి

**వేమూరు, మార్చి 31, ప్రభాత వార్త :** విద్యా వ్యాప్తికి గ్రేస్ ఫౌండేషన్ సంస్థ ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తుందని ఫౌండేషన్ సభ్యుడు యన్నం సురేష్ అన్నారు. శుక్రవారం వేమూరు మండలంలోని వేమూరు, పెరవలి, పలు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు సహాయ సహకారంతో పరీక్ష ప్యాడ్, పెన్ను, స్కేలు, ఏరెజర్, పెన్సిల్, చక్మార్‌లు ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు యన్నం సురేష్, యాలమాటి దాసు, క్రప నానిలు అందించారు.



ఈ సందర్భంగా యన్నం సురేష్ మాట్లాడుతూ గడపగడపకు గ్రేస్ ఫౌండేషన్ కార్యక్రమంలో బాగంగా వేమూరు నియోజకవర్గంలోని అన్ని ఎయిడెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపలిన షాలెంరాజు సమాజంలోని పేద ప్రజల పట్ల మక్కువతో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. యల్లమాటి దాసు మాట్లాడుతూ విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది అటువంటి విద్య పట్ల ప్రతి ఒక్క విద్యార్థి కృషి పట్టుదలతో విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.నాగరత్నం, వేమూరు డి.సరోజని, పెరవలి నెహ్రూపెద్దరం, వేమూరు ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ బాజీ అహ్మద్, దొప్పలపూడి జ్యోతిబాబు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు క్రపా నాని, గుంటూరు అనిల్‌కుమార్, యన్నం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాలకు ఎంపికైన ఆళ్ళ

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** ఏప్రియల్ 9,10తేదీల్లో శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో 48గంటల పాటు నిర్విరామంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాల్లో పాల్గొనుటకు సాహితీ రంగం నుండి తెనాలికి చెందిన కవి, రచయిత, వృత్తిపరంగా ఆర్టీసి కండక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావును ఎంపిక చేసినట్లు ఆ సంస్థ నుండి నిర్వాహకులు పంపిన ఆహ్వాన దృవీకరణ పత్రాన్ని శుక్రవారం ఆళ్ళ నాగేశ్వరరావు అందుకున్నారు. ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాల్లో పాల్గొని సాహితీ రంగంలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం రావడం పట్ల నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.



## యువకుని ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** పట్టణానికి చెందిన గద్దే రాము అనే యువకుడిని గొంతుకోసి హతమార్చిన ప్రియురాలు ఆమని. తెనాలి శివారు కఠెవరం కాలువ కట్టమీద ఈ ఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేయగా తొలుత ఆమని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోశారని చెప్పడంతో ఆమె మాటల్లో వేరే అర్థం గుర్తించిన పోలీసులు ఆమనిని అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పెయింటర్‌గా పని చేసే గద్దే రాముకు కఠెవరం కాల్వకట్టమీద నివశించే ఆమనితో గత కొంత కాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. మనస్పర్థల కారణంగా గత రాత్రి మద్యం మత్తులో ఉన్న రాముని ఆమని గొంతుకోసి హతమార్చినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. తమకు అనుమానం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## అధికార పక్ష దౌర్జన్యానికి పరాకాష్ట

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** మున్సిపల్ కౌన్సిల్ హాలులో ప్రతిపక్ష కౌన్సిలర్ దేసు యుగంధర్‌పై దాడి ఉదంతం అధికార పక్ష దౌర్జన్యానికి పరాకాష్ట అని జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. శుక్రవారం కౌన్సిల్ హాలులో చోటు చేసుకున్న ఉదంతాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే అధికార వైసిపి దౌర్జన్యం చేస్తుందని ఈ సంస్కృతి సరైంది కాదన్నారు. ప్రశాంత విధానాన్ని కోరుకునే తెనాలి ప్రాంతంలో కూడా అధికార బలం ఉందని కౌన్సిల్ సమావేశంలోనే ప్రతిపక్షానికి చెందిన వారిపై దాడులకు తెగబడితే ప్రజలు హర్షించరన్నారు. ఖచ్చితంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధి చెబుతారని అన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంత కాకుండా చూడాలి

**బాపట్ల. మార్చి31, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. స్థానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ భూములు, భూముల రీసర్వే, స్మశాన భూములు, పౌర సరఫరాలు, ఎన్నికలు తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్, నిషేద జాబితాలో ఉన్న భూములను అక్రమించిన వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. అక్రమారుల చేతిలో ఉన్న భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అదేశించారు. అక్రమార్కుల చేతిలో ఉన్న భూములను తీసుకుని అర్హులైన వారికి అందించాలన్నారు. జిల్లలో స్మశాన భూములకు అవసరమైన ప్రభుత్వ భూములు సేకరించాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవల్సిన రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఇటువంటి విషయాన్ని సహించేది లేదని కలెక్టర్ తహాశీల్దార్‌లను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను గనుల తవ్వకాల కోసం కేటాయింపు చేసే సమయంలో చుట్టు పక్కల రైతుల అభిప్రాయాలను తీసుకుని ఎన్‌ఓసిలు జారీ చేయాలన్నారు. జిల్లాలో భూముల బదలాయింపు ప్రతిపాధనలు పంపేటప్పుడు కనీసం ఫైల్స్ చూడకుండా క్రిందిస్థాయి సిబ్బ ంది తయారు చేసిన ప్రతిపాధనలు పంపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తున్న కలెక్టర్ సూపర్నిడెంట్ స్వర్ణలతమ్మను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు. జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మి శివజ్యోతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీం ద్ర, సరోజిని, పార్ధసారది, తహాశీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## ఎజెండాలోని 38 అంశాలు ఏకగ్రీవంగా అమోదం

**రేపల్లె. మార్చి31, ప్రభాతవార్త :** స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎజెండాలో పొందుపర్చిన 38 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించినట్లు మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగా సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశం సాదాశిదాగా జరిగింది. కౌన్సిలంతా వైసిపి నాయకులే కావడంతో అజెండా అంశాలు ఏకగ్రీవంగా అమోదించటం జరుగుతుంది. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్‌లు జి.ప్రశాంత్ కుమార్, టికేవి గుప్త, కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు , కమీషనర్ బి.విజయసారధి, మున్సిపల్ సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో వక్స్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల. మార్చి31, ప్రభాతవార్త :** జిల్లాలో వక్స్ బోర్డు అస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వక్స్ బోర్డు కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో వక్స్ బోర్డు అస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవిర్యూ అధికారులను అదేశించారు. జిల్లాలో వక్స్ బోర్డు ఆస్తులు అమ్మకాలు జరగకుండా రేజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నిషేదిత జాబితాలో పెట్టాలని అధికారులను అదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అదికారి లక్ష్మి శివజ్యోతి,, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా జిల్లెలమూడి అమ్మ శతజయంతి ఉత్సవాలు

**బాపట్ల. మార్చి29, ప్రభాతవార్త :** సామాన్య మానవునికి తిండి, విద్య, వైద్యం, గృహ వసతిని సమకూర్చిన అమ్మ జిల్లెలమూడి అమ్మ అని మాజి లోక్‌సభ సభ్యురాలు పనబాక లక్ష్మి అన్నారు. మండల పరిదిలోని జిల్లెలమూడి గ్రామంలో వేంచేసి యున్న జిల్లెలమూడి అమ్మ శతజయంతి ఉత్సవాలలో నాల్గవరోజు శుక్రవారం పనబాక లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అధ్యాత్మిక కేంద్రాన్ని నెలకొల్పిన గొప్ప వ్యక్తి అమ్మ అని అన్నారు. అమ్మ అశీర్వాదమే పెద్ద ఆస్తి అని అన్నారు. పెద్దపులిపాక లోని శ్రీ విజయరాజరాజేశ్వరి పీఠ, పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి అనుగ్రహ భాషను చేస్తూ జిల్లాలేమూడి వైమిశారణ్యాన్ని తలపింపజేస్తేందని అమ్మ అజకరుణామూర్తి అబ్రహ్మాకీట జననీ అమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. అమ్మ శతజయంతోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్దుల సమితిచే రూపొందించిన జయహో మాత అమ్మకు అక్షరాంజలి గ్రంధాన్ని అమ్మ తనయుడు బ్రహ్మాండం రవీంద్రరావు అవిష్కరించారు. విశ్వజననీ పరిషత్ ప్రస్తుత సభ్యులు బొప్పూడి రామబ్రహ్మం మాట్లాడుతూ కర్తవ్యభావనలేని అమ్మ అనుకున్నది జరగదు, తనకున్నది తప్పదనే సూక్తి తన జీవితం ముడిపడి ఉందన్నారు. ప్రముఖ అధ్యాత్మిక శాస్త్రవేత్త విఎన్ఆర్ మూర్తి గ్రంధాన్ని పరిచయం చేస్తూ కళాంజలి, చిత్రాంజలి, యుశ్యాంజలి అనేవి త్రివేణి సంఘమని తలింపు చేస్తున్నాయన్నారు. కొండమూడి రామకృష్ణ అన్నయ్య ఫౌండేషన్ అధ్యక్షులు కొండమూడి సుబ్బారావు సంపాదకత్వంలో నిర్వహించిన సభలోని అతిధిలందరికి విశ్వజననీ పరిషత్ అధ్వర్యంలో వాలువా కప్పి సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజవకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఘనంగా ప్రారంభోత్సవాలు

**మంగళగిరి, మార్చి 31, ప్రభాతవార్త :** మంగళగిరి పరిధి చినకాకానిలోని ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో నూతనంగా పేషంట్ అటెండర్స్ కోసం ఏర్పాటుచేసిన వసతి, భోజనశాలలు అయిన నందనం, అమృతం అనే భవనాలను ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈఓ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావుతో కలసి నైట్‌కేఫ్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ముఖ్యఅతిధి హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్య విధానాల్లో మార్పులు అవసరమని, ప్రజాశ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషిచేస్తుందని అన్నారు. అనేక పథకాల ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు కృషిచేస్తుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ మ్ర, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వి.వేంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ జాతీయ కమ్యూనిక్ సదస్సు

**తాడేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో జరిగిన సదస్సు కమ్యూనిక్ ఘనంగా ముగిసింది. ఆర్కిటెక్చర్ రంగంలోని ప్రముఖులు బ్యాంబు ఉమెన్ ఆఫ్ ఇండియా ఆర్కిటెక్ట్ నీలమ్ మంజునాథ్, ఆర్కిటెక్ట్ రిషాబ్ వంటి ప్రముఖులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఆర్కిటెక్చర్ విభాగాధి పతి ఆర్కిటిక్ ప్రియా మాట్లాడుతూ కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మరో మైలురాయి దాటిందన్నారు. ప్రభుత్వ నేషనల్ మాన్యుమెంట్స్ అధార్టితో గజిట్‌లో అధికారికంగా ప్రకటించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ నీలం మంజునాథ్ మాట్లాడుతూ పర్యావరణ నుంచి నేర్చుకుంటూ ఎలా కట్టడాలు కట్టాలి, ఎలా మన ప్రకృతిని కాపాడుకుంటూ ముందుకు వెళ్ళాలి అనే అంశాలను ఆర్కిటెక్ట్ విద్యార్థులకు వివరించారు. ఆర్కిటెక్చర్ రంగంలో తన అనుభవాలు పంచుకున్నారు. ఆర్కిటెక్ట్ రిషబ్ వాద్వా మాట్లాడుతూ ఆర్కిటెకచ్ఛర్ రంగంలో నూతన విధానాలను గురించి వివరించారు. మేటా వర్క్ యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వర్క్‌షాప్స్, డిబెట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆట పాటల నడుమ జాతీయ కమ్యూనిక్ సదస్సు విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్ విసి డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ఆర్కిటెకచ్ఛర్ విభాగ డిప్యూటీ అధిపతి కిరణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు తెనాలిలో కంచిపీఠాధిపతుల అనుగ్రహ బాషణ

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** శంకర సేవా సమితి నిర్వహణలో స్థానిక తాలుకా హైస్కూల్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం కంచి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వామివారి అనుగ్రహభాషణ పౌర ఆశీర్వచన కార్యక్రమాలకు స్కూల్ ప్రాంగణంలో ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేస్తున్నారు. ఈ రోజు సాయంత్రం కొత్త వంతెన సెంటర్ నుండి సప్త అశ్వముల వాహనంపై స్వామిజీ శోభాయాత్రగా తాలుకా హైస్కూల్ ప్రాంగణానికి చేరుకుంటారని ఈ శోభాయాత్రలో పాల్గొనే భక్తులందరూ సాంప్రదాయ వస్త్రాలు ధరించి పాల్గొనాలని శంకర సేవా సమితి ముఖ్యులు తెలిపారు.

## ఐతానగర్‌లో 5న జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నం ధర్మరావు**

**తెనాలి, మార్చి 31, ప్రభాత వార్త :** దళిత అభ్యుదయ నేత బాబు జగజ్జీవన్‌రామ్ 116వ జయంతిని తెనాలి ఐతానగర్ లింగారావు సెంటర్‌లో ఏప్రియల్ 5న భారీ ఎత్తున నిర్వహించనున్న నేపథ్యంలో మాదిగ సంఘీయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నం ధర్మరావు పిలుపునిచ్చారు. మండలంలోని కొలకలూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మరావు మాట్లాడుతూ మాదిగలంతా ఏకమయ్యే రోజు ఆసన్నమైందని ఐతానగర్‌లో జరిగే వేడుకలకు మాదిగలు వేలాదిగా తరలిరావాలని కోరారు. తమ జాతి ఐక్యమత్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. ఏ ప్రభుత్వానికైనా మాదిగ ఓట్లు కీలకమని, అలాంటి మన సంఘీయులు ఐక్యమత్యంతో ఉంటేనే అనుకున్నది సాధించగలుతామన్నారు. 5న తెనాలి ఐతానగర్‌లో జరిగే బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు వేలాదిగా సంఘీయులు తరలి రావాలని కోరారు.

## పేద ప్రజలను ఆదుకోవటమే ప్రభుత్వం లక్ష్యం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర, మార్చి 31 ప్రభాతవార్త:** పేద ప్రజలను ఆదుకోవటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధిదారుల చెక్కుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎంపిడిఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మహిళల పక్షపాతి అని.. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పలు సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే ఇస్తున్నామన్నారు. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. పారదర్శకతతో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. మూడవ విడత సాయంగా సుమారుగా 80 లక్షల మంది పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో 6 వేల 419 కోట్లను ముఖ్యమంత్రి జమ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఒక్క ఆసరా ద్వారా మహిళల ఖాతాల్లో 19 వేల 145 కోట్లు జమ అయినట్లు చెప్పారు. మండలంలోని మున్నంగి, వల్లభాపురం, పిడపర్రు, పిడపర్తిపాలెం, అత్తలూరివారిపాలెం, అత్తోట, కుంచవరం, దంతలూరు గ్రామాల్లో 471 గ్రూపులు ఉన్నాయని మూడు విడతల్లో రూ.10 కోట్ల 18 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్నారు. అనంతరం శివకుమార్ స్థానిక నేతలతో కలసి డ్వాక్రా చెక్కును విడుదల చేసారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ వేమూరు దీనమ్మ, తెనాలి మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత, వైసీపీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, తహాశీల్ధార్ నాంచారయ్య, ఏపిఎం ప్రియదర్శిని, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, ఎంపీటీసీలు ఆళ్ళ శ్రీలక్ష్మి, రామయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## మత్తే శాంతారావుకు ట్రైసైకిల్ పంపిణీ

**కొల్లిపర, మార్చి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందజేసిన ట్రైసైకిల్‌ను మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆద్వర్యంలో జెముడుబాడుకు చెందిన వికలాంగుడైన మత్తే శాంతారావుకు శుక్రవారం టీడీపీ నాయకులు అందజేసారు. కార్యక్రమంలో నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు లంక కోటిరెడ్డి, ఆరే శేఖర్, విస్సారపు శ్రీనివాసరావు, చిమటా సూర్యప్రకాష్, సిద్దెల రత్నబాబు, సిద్దెల పోతయ్య, గల్లె గంగాధర్, సిద్దెల హరీష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకోవాలి

**కొల్లిపర, మార్చి 31 ప్రభాతవార్త:** విద్యార్థులలో పోషక విలువలు మరింత పెంచేందుకు మధ్యాహ్న భోజనంలో రోజుకు ఒక పదార్థం ఉండేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ



తీసుకుంటున్నట్లు ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులు, సర్పంచ్ వేమూరు దీనమ్మతో కలసి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వం పాఠశాలలోనే భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దీపలత, నాయకులు ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, కళ్ళం వెంకటప్పారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్స్ అందజేత

**రాజుపాలెం, మార్చి 31 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో రాజుపాలెం మండలంలోని అన్ని గ్రామాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 400 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్స్‌ను అందజేశారు. విద్యార్థులతో డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ందరూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సంపాదించాలన్నారు. ఎవరైతే మీ గ్రామాలలో మంచి మార్కులు సాధిస్తారో వాళ్ళకి భవిష్యత్తులో కూడా చదువుకోవడానికి తన వంతుగా సహాయ సహకారాలు



అందిస్తామన్నారు. పదవ తరగతి మీ జీవితానికి గట్టి పునాది లాంటిది అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని డాక్టర్ పవన్‌కుమార్ అన్నారు. అదే విధంగా రాజుపాలెం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు (మల్లిబాబు) పాల్గొని విద్యార్థినులకు పరీక్ష కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నమనేని శ్రీనివాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్, రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, పల్నాడు జిల్లా తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.అల్లాభక్షు, క్లస్టర్ ఇన్‌చార్జిలు నల్లపనేని శ్రీనివాసరావు, లంకా వీరయ్య, పోట్ల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా మల్లయ్య, మొరసా శ్రీనివాసరావు, వెంకట్రావు, వాసు, గంగవరపు రామలక్ష్మణరావు, పచ్చ సుధీర్, సానికొమ్ము కోటిరెడ్డి, ముప్పాళ్ళ హనుమంతరావు, దుడ్డు అప్పారావు, మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

**అచ్చంపేట, మార్చి 31 ప్రభాతవార్త :** పేదల క్షేమం కోసం కష్టపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ విప్లవం సాధ్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేటలోని 1,2 సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి తమ ప్రభుత్వ హయాంలో మూడేళ్ళలో అందిన సంక్షేమం, చేసిన



అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలు అందించారు. గ్రామంలో ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సూచించిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మూడేళ్ళలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. తాము చేసిన దాంట్లో కనీసం పది శాతమైనా గత ప్రభుత్వంలో చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ పాలనలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి ప్రజలు గమనించాలని కోరారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు విరబూస్తున్నాయన్నారు. పేదల కోసం కష్టపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

# కోమటినేని నాగేశ్వరరావుకు నివాళి

**సత్తెనపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు శుక్రవారం తెల్లవారుజామున పెదమక్కెన గ్రామంలో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు, బండారు నాగరాజు, గాలి ఆంజనేయులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శ...**

మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ కోమటినేని నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి ఎంతో బాధాకరమని తెలిపారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# అనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామంలో గల వీరమ్మ కాలనీలోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలోని వారికి సీనియర్ పాత్రికేయులు పొత్తూరి కృష్ణమూర్తి మూడవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి భార్య నారాయణమ్మ మాట్లాడుతూ అనాధాశ్రమం ఏర్పాటు వారి



యోగక్షేమాలు హర్షణీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు మాట్లాడుతూ పొత్తూరి కృష్ణమూర్తి పాత్రికేయునిగా సుదీర్ఘకాలం పని చేసిన సమయంలో రాజుపాలెం గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. తన కళ్ళ ముందు పేదలు ఆకలి అని అడిగితే చెలించి ఎంతో మందికి ఆకలి తీర్చారని, పేద విద్యార్థుల చదువుకోవడానికి ఆయన సొంత ఖర్చులతో సహాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పొత్తూరి వెంకట నరేంద్ర, శైలజ, శ్రీరామ రవికుమార్, శివ నాగమల్లేశ్వరి, పొత్తూరి పవన్‌కుమార్, శివకుమార్, సాయికిరణ్, శ్రీధర్‌రావు, శ్రీవిద్య, విజయలక్ష్మి, పల్లం వెంకట్రావు, చెవుల వెంకట మస్తాన్‌రావు, ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ

**అచ్చంపేట, మార్చి 31 ప్రభాతవార్త :** ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని...కానీ ప్రజలకు మంచి చేయడం మాత్రమే జగనన్నకు తెలుసు అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేటలో వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మహిళలు పూలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ ఆసరా పేరుతో తమ కుటుంబాలకు అండగా నిలిచిన జగనన్న చిత్రపటానికి ఎమ్మెల్యేతో కలిసి మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం అచ్చంపేట మండలానికి సంబంధించిన 976 మంది లబ్దిదారులకు రూ.6.44 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. గత మూడేళ్ళలో అచ్చంపేట



మండలానికి రూ.19.42 కోట్లు ఆసరా సాయం అందింది. పెదకూరపాడు నియోజకవర్గంలో 4032 మంది లబ్దిదారులకు రూ.93.58 కోట్లు ఆసరా సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నాడు రుణమాఫీ పేరుతో చంద్రబాబు మహిళలను, రైతులను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పేరుతో రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని నిజాయితీగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే జగనన్న పథకాలను మంచివి కాదనే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలు కనిపెట్టారు కాబట్టే 23 సీట్లతో ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. ఈసారి కూడా ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయని చెప్పారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో చంద్రబాబు మాస్టర్ అయితే ప్రజలకు మంచి చేయడంలో జగన్ మాస్టర్ అని చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.1400 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామని, రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అమరావతి - బెల్లంకొండ డబల్ లైన్ రోడ్డుకు ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి స్వయంగా శంఖుస్థాపన చేస్తారన్నారు. అదే సయంలో మాదిపాడు వద్ద రూ.70 కోట్లతో కృష్ణానదిపై బ్రిడ్జికి కూడా శంఖుస్థాపన చేస్తామన్నారు. మీకు మంచి జరిగితేనే మమ్మల్ని ఆశీర్వదించండి అని జగన్ అంటున్నారంటే ఎంత నమ్మకముండాలో తెలుసుకోవాలన్నారు. అలాంటి ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజల ఆశీర్వాదం ఉంటుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న తనకు కూడా ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# శివాలయాలను సందర్శించిన తెలంగాణ హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జి

**నకరికల్లు, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని నర్సింగపాడులో ప్రముఖ శైవక్షేత్రాలను శుక్రవారం తెలంగాణ హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా ఎంపికైన కొమ్మవరపు వెంకటసాయి హరీష్ కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆయా ఆలయాల అర్చకులు ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా సాయిహరీష్



మాట్లాడుతూ చిన్నప్పటి నుండి దర్శించుకుంటున్న దేవాలయాలను సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం జడ్జి సాయిహరీష్‌ను అర్చకులు ఘనంగా సత్కరించారు.

# విశ్రాంత హోంగార్డులను సత్కరించిన ఎస్పీ

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** ఉద్యోగ విమరణ పొందిన హోంగార్డులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వరరావులను పూలమాలలు, శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సతరాలుగా పోలీస్‌శాఖకు ఎనలేని సేవలను అందించారన్నారు. ఉద్యోగ విమరణ తర్వాత



ఆరోగ్యంగా, సంతోషంగా తమ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. వారి సేవలను ఎల్లప్పుడు పోలీస్‌శాఖ గుర్తు పెట్టుకుంటుందని, వారి కుటుంబాలకు చేయూతను అందిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్ పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** అమరావతి రైతుల పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. రాజధాని రైతుల 1200 రోజుల పోరాటానికి అభినందనలు తెలిపారు. అమరావతి ఉద్యమంలో న్యాయం, ధర్మం ఉందన్నారు. ప్రభుత్వం ఆంక్షలు, వేధింపులు, కేసులు ఎదిరించి 1200 రోజులుగా పోరాటం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నేతగా సిఎం జగన్ రాజధానిని అమరావతిగా అంగీకరించారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక మాట తప్పి మోసం చేశారన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా



రాజధాని రైతులు వైకాపా పార్టీకి బుద్ధి చెప్తారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు.

# జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను కలిసిన సివిల్ జడ్జి హరీష్

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** తెలంగాణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన కొమ్మవరపు వెంకట సాయి హరీష్ శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను కలిశారు. అలాగే జిల్లా పంచాయితీ అధికారి ఎం.వి. విజయభాస్కరరెడ్డిని కలిశారు. వారు న్యాయమూర్తిగా ఎంపికైన వెంకట సాయి హరీష్‌ను అభినందించారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి వరకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్, మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు స్థానం లేదు : బిజెపి

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు స్థానం లేదని బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి రంగిశెట్టి రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కారుపై చేసిన దాడిని ఆయన ఖండించారు. రాళ్ళతో దాడి చేయడం దారుణమన్నారు. ఈ సంఘటనను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను దుర్వినియోగం చేయవద్దన్నారు. రాష్ట్ర రాజధానిపై ఎవరి అభిప్రాయాలు వారు స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు రాజ్యాంగం హక్కు కల్పించిందన్నారు. అలాంటి హక్కులను ఏ విధంగా కాలరాస్తారని ప్రశ్నించారు. దాడి చేసిన వారిన తక్షణమే అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయాలని రంగిశెట్టి రామకృష్ణ డిమాండ్ చేశారు.

# మండలంలో పదవ తరగతి విద్యార్థులకు మూడు పరీక్షా కేంద్రాలు

**రొంపిచర్ల, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలో 3వతేదీ నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ కె.పి.బాబురెడ్డి తెలిపారు. మండలంలోని వి.రెడ్డిపాలెం ఏపి మోడల్‌స్కూల్, జెడ్పీ పాఠశాలలో, రొంపిచర్ల జెడ్పీ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 501 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. అదే విధంగా విద్యార్థులకు అవసరమైన మంచినీరు, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేశారు.

# విఘ్నేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తగా అనురాధ

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** విఘ్నేశ్వరస్వామి ఆలయానికి ధర్మకర్తగా నాగసరపు అనురాధ బాధ్యతలను స్వీకరించారు. పట్టణంలోని మల్లమ్మసెంటర్ సమీపంలో ఉన్న స్వామి వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తగా అనురాధ చే దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మంజూష ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ధర్మకర్త అనురాధ మాట్లాడుతూ దేవస్థానంలో నిర్వహించే పూజలు యధావిధిగా కొనసాగుతాయని భక్తులు తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, రామ్మోహన్‌రావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త మృతికి నివాళి

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :**

మండలంలోని పాలపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చట్టి కోటేశ్వరరావు మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల



సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గ్రామంలో కార్యకర్తలను, నాయకులను కలిసి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

# 20వ వార్డులో గడప-గడపకు మన ప్రభుత్వం

**వినుకొండ, మార్చి31, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డు నందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పధకాలు వివరించారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. సమస్యలు ఏమైనా



ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, పట్టణ నాయకులు, అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

**బొల్లాపల్లి, మార్చి31, ప్రభాతవార్త:** జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సర్వ నాశనమైందని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని మూగచింతలపాలెం గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మండల తెదేపా అధ్యక్షులు జరపాల గోవిందునాయక్



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ.వీ పాల్గొని గ్రామంలోని ప్రతి వీధిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. బొల్లాపల్లి మండలంలో నెలకొన్న సమస్యలు తీర్చడంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా విఫలమైయ్యారన్నారు. తెదేపాకు ప్రజలు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, వెంకటనారాయణ, శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్పీ పాఠశాలలో ఘనంగా ఫేర్వేల్ డే

**వినుకొండ, మార్చి31, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్వేల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల



విద్యాశాఖాధికారి జఫ్రుల్లా, కౌన్సిలర్ రెడ్డి నాగపద్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో, ఆత్మ విశ్వాసంతో ఉండాలన్నారు. ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. మంచి చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో చాగంటి వీరాంజనేయచౌదరి ఘన విజయం

**వినుకొండ, మార్చి31, ప్రభాతవార్త:** వినుకొండ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆసక్తిగా, ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా చాగంటి వీరాంజనేయచౌదరి 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉపాధ్యక్షులుగా మారెళ్ళ సీతా రామాంజనేయులు, కార్యదర్శిగా కొత్తకోట హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా పి.వి రమణారెడ్డి,



ట్రెజరర్‌గా కాకాని నాగేశ్వరరావులు విజయం సాధించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేవారు.

# బ్యాంకు సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**బొల్లాపల్లి, మార్చి31, ప్రభాతవార్త:** మండలంలోని వెల్లటూరు గ్రామంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బ్రాంచి కార్యాలయాన్ని నర్సరావుపేట ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు శుక్రవారం ప్రారంభించారు. మండల ప్రజలకు బ్యాంకు సేవలు అందించాలని ఎంపి కృష్ణదేవరాయలు చొరవ చూపి అధికారులతో పలు దఫాలు చర్చించి నూతన బ్రాంచి కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకు సేవలు సద్వినియోగం



చేసుకోవాలని ఎంపి కోరారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపి సందర్శించారు. విద్యార్థులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పాఠశాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# జీ.వో నెం,52 రద్దు చేయాలి

## ప్రభుత్వ నిర్ణయంతో ఎస్టీ జాతులకు తీవ్ర అన్యాయం

**వినుకొండ, మార్చి31, ప్రభాతవార్త:** బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రద్దు చేయాలని, జీ.వో నెంబర్ 52 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బంజార సేవా సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ పట్టణంలోని ప్రధాన కూడళ్ళ నుంచి నిరసన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజార సేవా




సంఘం వినుకొండ టౌన్ ప్రెసిడెంట్ వాంకుడావత్ బాబునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.వో 52ను దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. దీనితో ఎస్టీ జాబితాలోని బంజార జాతుల అభివృద్ధి, మనుగడ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల తమ జాతులకు పిల్లలకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జాతీయ స్థాయిలో పోరాటాలు చేస్తామని చెప్పారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు రాంబాబునాయక్ మాట్లాడుతూ జీవో నెం.52 తక్షణమే రద్దు చేయాలని లేదంటే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బంజార సేవా సంఘం రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రత్నకుమార్ మృతి

**సత్తెనపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని హైయర్‌పేటకు చెందిన జెట్టి రత్నకుమార్ గురువారం మృతిచెందారు. సమాచారం తెలుసుకొని శుక్రవారం నియోజకవర్గ జై భీమ్ భారత్ పార్టీ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రసాద్, ఆంథోని, కూచిపూడి జాన్‌బాబులు రత్నకుమార్ భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎందరికో ఉపాధి కల్పిస్తూ..



'నీకేమైనా పిచ్చా బంగారం లాంటి ఉద్యోగం వదిలి ఊరికొస్తానంటున్నావ్' సుష్మ నిర్ణయం విన్నాక ప్రతి ఒక్కరూ అన్న మాట ఇదే. వేల మైళ్ల దూరంలో లక్షల జీతం కోసం పని చేయడం కంటే.. ఉన్న ఊళ్లో ఆర్థిక భరోసా సాధించడమే ముఖ్యమనుకున్నారామె. ఉద్యోగాన్ని వదిలి వచ్చిన ఆవిడ ఇప్పుడు కోటి రూపాయల టర్నోవర్‌ని సాధించారు. మరెందరికో ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.

కర్ణాటకలోని సూరత్‌కల్ ఎన్ఐటిలో ఎంటెక్ చేసి కొన్నాళ్లు ఉద్యోగం చేశా. పెళ్లయ్యాక మా ఇద్దరికీ మలేషియాలో పనిచేసే అవకాశం వచ్చింది. విదేశంలో ఉద్యోగం కాబట్టి అక్కడ కొన్నాళ్లు పనిచేస్తే కొంత డబ్బు వెనకేసుకోవచ్చు. ఆ మొత్తంతో వ్యాపారం చేయాలన్నది నా ఆలోచన. అందుకు తగ్గట్టే.. 2017లో మలేషియాలో క్రూడాయిల్, పామాయిల్ ధరలు పడిపోవడంతో ఆ దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఉద్యోగాలు పోతాయనే భయం.. మమ్మల్ని ఆలోచనల్లో పడేసింది. ఇప్పుడైనా రిస్క్ తీసుకోకపోతే ఇక ఎప్పటికీ ముందుకు వెళ్లలేమన్నది నా ఆలోచన. అందుకే, నేనే ఉద్యోగం మానేసి మా సొంతూరు కడప జిల్లా వేంపల్లె వచ్చేశా.

జీతం వదిలేసి ఈ పల్లెటూళ్లో టైలర్ దుకాణం పెట్టుకున్నావా అంటూ హేళన చేశారు. అడుగు వేయకుండానే ఈ మాటలకు భయపడి వెనకడుగు వేస్తే.. సాధించ లేనేమో అన్న భయంతో అవేవీ చెవికెక్కించుకోలేదు.

స్థానిక మహిళల కోసం.. బొటిక్ ప్రారంభించిన కొద్ది రోజులకే గిరాకీ పెరిగింది. వ్యాపారమున్నాక లాభనష్టాలు ఉండనే ఉంటాయి. పైగా ఈ వ్యాపారంలో పోటీ ఎక్కువ. నేను బొటిక్ ప్రారంభించినప్పుడు పోటీగా మరొకరు వ్యాపారం

ఎన్నో చేయాలనుకున్నా.. ఊరికైతే తిరిగి వచ్చా కానీ.. ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. మొదట సేంద్రియ వ్యవసాయం చేసి ఆర్గానిక్ ఉత్పత్తులు పండించాలనుకున్నా. తర్వాత సిబిఎస్ఇ సిలబస్‌తో ఓ పాఠశాల నిర్వహించాలనుకున్నా. ఇలా చాలా ఐడియాలు ప్రారంభ దశలోనే ఆగిపోయాయి. కొత్త ఆలోచనల కోసం ప్రతిదీ నిశితంగా గమనించే తత్వం. ఫ్యాషన్ పోకడలపైనా కాస్త పట్టుంది. అందరూ డిజైనర్ దుస్తులపై పెంచుకుంటోన్న మక్కువ. నన్ను బొటిక్ ఏర్పాటు దిశగా అడుగులు వేసేలా చేసింది. ఎప్పుడో నేర్చుకున్న మగ్గం వర్క్,

పిల్లలకు అప్పుడప్పుడూ గౌన్లు కుట్టడం మాత్రమే నాకు తెలుసు. ఆ అవగాహన సరిపోదనుకున్నా. అందుకే వినియోగదారుల అవసరాలనూ, మారిన టెక్నాలజీ వంటి విషయాల్లోనూ అవగాహన తెచ్చుకున్నా. చివరికి 2017లో ఒక దర్జీ సాయంతో బొటిక్‌ని ఏర్పాటు చేశా. ఇదంతా చూసి బంధుమిత్రులు ఉద్యోగం మానేసి ఈ పిచ్చి పనులేంటి అన్నారు. విదేశాల్లో ఉద్యోగం, లక్షల

మొదలుపెట్టారు. నా దగ్గర పనివాళ్లను వారి వైపు తిప్పుకొన్నారు. అప్పుడు ఒకేసారి ఆరుగురు మానేయడంతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా. ఊహించని పరిణామంతో కొంత కంగారు పడానా.. ధైర్యం తెచ్చుకుని నిలబడ్డా. స్థానిక దర్జీలను ఉపయోగించుకుందామంటే వారి నైపుణ్యం చాలలేదు. దాంతో ఓ స్నేహితురాలి సాయంతో కుట్టుపనిలో నిష్ణాతులైన బెంగాల్ టైలర్‌ను వేంపల్లెకు రప్పించా. దీంతో పనిలో వైవిధ్యం పెరిగి.. మంచి ప్రచారమై వచ్చింది. అతని సాయంతో మరో పది మందినీ పిలిపించా. ఇక, ఎన్నాళ్లని ఎక్కడి నుంచో టైలర్లు వస్తారు. వాళ్లూ మానేస్తే అన్న ఆలోచన వచ్చి తర్వాత నుంచి

స్థానిక మహిళలకే శిక్షణ ఇప్పించి.. ఉపయోగించుకుంటున్నా. దీనివల్ల వారంతా ఇరవై ఐదు నుంచి నలభైవేల రూపాయల జీతాన్ని అందుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం మా సుమంగళి బొటిక్‌లో 25 మంది టైలర్లు పనిచేస్తున్నారు. వేంపల్లెతో పాటూ దేశవ్యాప్తంగానూ, నెదర్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి వివిధ దేశాల్లోనూ మా సంస్థకు వినియోగ దారులున్నారు. సంస్థ టర్నోవర్ కోటి రూపాయలకు చేరుకుంది. ఆడపిల్ల ఏం పని ఇస్తుంది. నాలుగు రోజులు పోతే చేయడానికి



తనకే ఏ పనీ ఉండదనే వారు. మా బొటిక్ వద్దకు వినియోగదారులను రానిచ్చే వారు కాదు. వాటన్నింటినీ తట్టుకుంటూ ఒక్కో అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ ముందుకు వెళ్లా. నలుగురికి ఉపాధినిస్తూ.. నేను స్వతంత్రంగా పని చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉంది. ❑

# ఎండల్లో శిశువుల భద్రమిలా..



**ఎండలు తెచ్చే తంటాలు అన్నీ ఇన్నీ కావు. చిరాకు, చెమట, చర్మ సంబంధిత సమస్యలు ఉఫ్.. ఒకటా రెండా చెబుతుంటే ఓ పెద్ద జాబి తానే తయారవుతుంది. మరి మనమే అపసోపాలు పడితే చిన్నారుల పరిస్థితేంటి అంటారా? వారికి ఉపశమనం అందించే సూచనలివిగో...**

**పలుచటి దుస్తులే మేలు...** దుస్తులకు ఎన్ని లేయర్స్ ఉంటే శిశువులు అంత బొద్దుగా, అందంగా కనిపిస్తారని భావించేవారు పెరిగారు. ఇలా ఫ్యాషన్‌లకి పెద్ద పీట వేసే ఈ తరం తల్లులకు ఈ కాలంలో కాస్త పగ్గాలు అవసరం. ఎండలు పెరుగుతున్నప్పుడు గాలి బాగా తగిలే, పలుచటి దుస్తులను మాత్రమే వేయాలి. అప్పుడే వారు ఉక్కిరిబిక్కిరి కాకుండా ఉంటారు.

**డైపర్స్ తగ్గించండి...** సౌకర్యమని చెబుతూ.. రోజంతా పిల్లలకు డైపర్లు వేసి ఉంచేయొద్దు. వీటిని ప్లాస్టిక్‌తో తయారుచేయడం వల్ల గాలి తగలక ఇన్‌ఫెక్షన్లు పొక్కులు వచ్చే ప్రమాదం ఉంది. బదులుగా కాటన్ లంగోటీలను వాడితే సరి. వీటిని కూడా ఎప్పటికప్పుడు మార్చడమూ ముఖ్యమే.

**ద్రవ పదార్థాలు ఇవ్వాలి. ..** పెదలు ఎండిపోయే సమస్యలు మనకే కాదు. పిల్లల్లోనూ ఎక్కువే నీళ్లతో పాటూ కొబ్బరి, బార్లీ వంటి వాటిని దరచూ ఇవ్వండి ఇవి డీ హైడ్రేషన్‌ని దరి చేరనివ్వవు.

**అతి వద్దు...** ఎండలు మండి పోతున్నాయని పసివాళ్లని రోజంతా ఎసి గదుల్లో ఉంచుతున్నారా? అలా తరచూ చేస్తే.. వాతావరణంలో హెచ్చు తగ్గులు వారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడతాయన్న సంగతి మరవొద్దు.

**రెండు సార్లు స్నానం...** అమ్మో బుజ్జాయిలకు స్నానం చేయించడమంటే పెద్ద పని, అలాగని వదిలేయకండి. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నీళ్ల పోయండి. కుదరని రోజు తడి వస్త్రంతో అయినా తుడవండి. అప్పుడే వేసవి చికాకులకు దూరంగా ఉంటారు. ❑

# అదిరే అసిమెట్రిక్ అందాలు !

సింపుల్‌గా ఉంటూనే స్టైలిష్ లుక్‌లో అదరగొట్టేయాలనుకునే నేటితరం యువత మనసు దోచేస్తున్నాయి. అసిమెట్రికల్ డిజైనర్ దుస్తులు. టీషర్ట్‌ల నుంచి లెహంగాల వరకు అన్నింటా ఇదే శైలి. గుండ్రంగా ఉండాల్సిన దుస్తుల అంచులు ఎగుడు దిగుడుగా ఉండటమే దీని పత్యేకత. ధరించిన వారికి కొత్తదనాన్ని తెచ్చి పెట్టే ఈ దుస్తులపై మీరూ ఓ లుక్కేయండి.









**చెలి చిట్కా**

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# ఆరోగ్య భాగ్యం

# ఆస్థా-2





డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు** : కారణాన్ని బట్టి రెండు రకాలు

**ఎ. ఎలర్జిక్ ఆస్త్మా :** దీన్నే బాహ్య రకం ఆస్త్మా అంటారు. ఇది సర్వసాధారణమైనవి. 70-80% మందిలో 3 దశల వారిగా వస్తుంది. 0-4 సంవత్సరాలు, 5-11 సం. 12-27 సంవత్సరాలు మధ్య వచ్చి యుక్త వయస్సులో తగ్గుతుంది. పెద్దయిన తర్వాత తిరిగి వచ్చే అవకాశముంది. పెద్దవారిలో వచ్చే ఆస్త్మాని అడల్ట్‌హ్యూడ్ ఆస్త్మా అంటారు. ఇన్ఫెక్షన్స్, ఎలర్జీన్ ముక్కు, చర్మం ఊపిరితిత్తుల్లో ఉంటుంది. కొన్ని ప్రత్యేక సీజన్స్‌లో వచ్చే ఆస్త్మా ఎటాక్స్‌నే సీజనల్ ఆస్త్మా అంటారు. వంశపారంపర్యంగా, జెనిటిక్‌గా వచ్చే ఆస్త్మానే హెరిడిటరీ ఆస్త్మా అంటారు.

**నాన్ ఎలర్జిక్ ఆస్థా :** దీన్నే అంతర్గత ఆస్త్మా అంటారు. 36 సంవత్సరాలు పైబడ్డా తర్వాత వస్తుంది. ఎలర్జీలతో సంబంధం కల్గి ఉండదు. స్త్రీలలో ఎక్కువ స్థూలకాయులు, శ్వాసకోశ రోగుల్లో చికిత్స కష్టం. దీర్ఘకాలంగా ఏడాది పొడవుగా వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. కొందరిలో ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు, పొడి వాతావరణంలో ఆస్త్మా కన్పిస్తే ఎక్సర్‌సైజ్ వల్ల వచ్చే ఆస్త్మా అంటారు. వృత్తి పనివారిలో కన్పించే ఆస్త్మాని అక్యూపేషనల్ ఆస్త్మా, సిఒపిడి, గుండె జబ్బులతో వచ్చే ఆస్త్మానే పల్మోనరీ ఆస్త్మా అంటారు. పొగ, ఘాటైన వాసనలు, డిటర్జెంట్స్, సెంట్స్, రసాయనాల వల్ల శరీరానికి పడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే ఆస్త్మాని ఇరిటెంట్ ఆస్త్మా అంటారు.

**ఆస్త్మా స్టేజ్ : స్టేజ్ 1:** లో వ్యాధి లక్షణాలు కొద్దిగా ఆగి ఆగి వారానికి రెండు సార్లు రావడం. **స్టేజ్ 2:** వ్యాధి లక్షణాలు కొద్దిగా కంటిన్యూగా ఉండడం. **స్టేజ్ 3:** వ్యాధి తీవ్రత కొంచెం తక్కువగా ఉండి ప్రతి రోజూ ఉండడం. **స్టేజ్ 4:** వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండడం.

**వ్యాధి లక్షణాలు :** తరుచు దగ్గు రావడం, మెడ, ఛాతీ కండరాలు పట్టేసినట్లుండడం, ఛాతీలో అనీజీ, ఆయాసం, పిల్లికూతలు, గురక ఊపిరి తీస్తున్నప్పుడు ఉండడం, దద్దుర్లు, విరేచనాలు, వికారం, వాంతులు, కడుపులో అనీజీ, కడుపునొప్పి, పెదవులు, నాలుక, గొంతు వాపు దుర దలు, ముక్కు, కండ్లు దురద లు, నీళ్ల కారడం, పిల్లలు పాలు త్రాగడా నికి, తిన డానికి ఇబ్బంది. కంటి చుట్టూ నల్లని వలయాలు, కఫం పడడం, లోబిపి, కన్ ఫ్యూజన్, ఊపిరాడక పోవడం, పల్స్, హార్ట్‌రేటులో తేడా ఉంటుంది.

**రిస్క్ ఫ్యాక్టరీ :** స్మోకర్స్, పొల్యూషన్, పేదరికం, స్థూలకాయంలు, న్యూమోనియా, జలుబు, సైనసైటిస్, గ్యాస్ట్రిక్ రోగులు, నాసల్ ఎలర్జీస్, నెలలు నిండకుండా, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, రసాయనాలు, మందులు.

**కాంప్లికేషన్స్ :** సిస్టిక్ ఫైబ్రోసిస్, సిఒపిడి, నిస్సత్తువ, లంగ్ ఫంక్షన్స్ తగ్గిపోవడం, సయోనోసిస్, డిప్రెషన్ ఎదుగుదల లోపం, చదువులో, ఆటపాటల్లో, పనిలో వెనుకబడి ఉండడం, అలసట, ఆందోళన అధిక శ్రమ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎలర్జీటెస్ట్స్, ఎక్స్‌రే, స్పైరోమెట్రీ, పల్మోనరీ ఫంక్షన్స్ టెస్ట్స్, ఫిజికల్ ఎగ్జామినేషన్ స్కానింగ్ ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** బ్రాంకో డైలేటర్స్, ఇన్‌హేలర్స్, నుబ్యులైజర్, నాన్ ఇన్‌ఫ్ల మేటరీ స్టీరాయిడ్స్, ఆంటి హిస్టమిన్స్, హ్యూమిడిఫైయిర్స్ వ్యాధి తీవ్రతను బట్టి వాడాలి. ఇల్లు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. దుమ్ము, ధూళి, చల్లని వస్తువులకి దూరంగా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, ధ్యానం, యోగ చేయాలి. తేలికపాటి వ్యాయామాల వల్ల రక్త ప్రసరణ పెరిగి, కేలరీలు వినియోగం బరువు తగ్గడం, వ్యాధి తీవ్రత తగ్గుతుంది. దానిమ్మ, ఆపిల్, బొప్పాయి, ఉసిరి, పైనాపిల్, కమల, నారింజ, కాప్సికం, బీన్స్, అల్లరి, టయోటాలు, సూప్స్ ఆహారంలో వాడాలి. హోమియోలో బ్లాటా, ఎరీలియా, ఆంటిమ్ టార్ట్, ఎలాంథియన్, పల్స్, ఇపికాక్ మందుల్ని వాడాల్సి ఉంటుంది. ❑

# వ్యాస వాల్మీకులు

**భారతీయ వేదాంత పురాణేతి** హాస గగనంలో అత్యంత తేజస్సుతో వెలిగి యావద్భారత జాతికి వెలుగు ను ప్రసరించిన దివ్యతారలు వ్యాస వ్యాల్మీకులు. గగన పథంలోని తారలు ఏనాటికైనా రాలిపోవచ్చునేమో కానీ భారతీ య స్మృతి పథం నుండి వ్యాస వాల్మీకులు రాలిపోరు. 'వ్యాసుడు' వాల్మీకి' అనునవి ప్రత్యేక వ్యక్తుల పేర్లు కావని, ఎందరో వ్యాసులు, వాల్మీకులు ఉండేవారని పండితులంటారు. 'వేదాంత సూత్రకర్త అయిన వ్యాసుడూ, మహాభారత కర్తఐన వ్యాసుడూ ఒక్కరేనా అను విషయంలో అభిప్రాయభేదం ఉంది. 'వేదవ్యాస అనుే ఎరుగల వ్యక్తులు పలువురు ఉండేవారని అంటారు స్వామి వివేకానంద. 'వారిలో గీతాకారుడెవరు? బాదరా యణ వ్యాసుడా లేక ద్వైపాయన వ్యాసుడా? వ్యాసుడనేది ఒక బిరుదు మాత్రమే. కొత్త పురాణాన్ని రచించిన వ్యక్తిని వ్యాసుడంటారు 'విక్రమాదిత్య' నామం మాదిరి 'వ్యాస' నామంకూడా వర్గ నామమే' అంటారు వివేకానంద స్వామి. ఇక కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు జనక మహారాజు అంటే కేవలం ఒక వ్యక్తి కాదంటారు. 'ఎందరో జనకులుండారు. నిమి వంశానికి చెందిన వారిని జనకులంటారు. వారు మిథిలా నగరాన్ని రాజధానిగా చేసుకొని విదేహ రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవారు. సీత తండ్రిపేరు సీర ధ్వజుడు', అని పరమా చార్యులవారు అంటారు. ఇవన్నీ వింటే మనసుకు ఆందోళన కల్గు తుందంటారు సామాన్యులు. మనలో మానసిక ఆందోళన కల్గించటానికి కాదు ఆ మహనీయులు చెప్పేది, ఆలోచనను రేకెత్తించటానికి ప్రశ్నించే గుణము, పరిశీలించే తత్త్వము, పరిశోధించే అలవాటును మనలో నాటటానికి వారు కృషి చేస్తారు నిరంతరం. ఒక్కొక్క మహాయుగానికి ఒక్కొక్క వ్యాసుడుంటాడని అట్టే 24వ మహాయుగానికి వాల్మీకి మహర్షియే వ్యాసుడని విష్ణు వివరాణం చెబుతోంది. మనకు తెలిసినదేమో రామాయణాన్ని రచించినది వాల్మీకి, భాగవతాన్ని రచించినది వేద వ్యాసుడు. తమసానదిలో స్నానంచేసి వస్తున్న వాల్మీకి మహర్షికి ఒక బోయవాడు తన బాణంతో క్రౌంచపక్షిని చంపే దృశ్యం కనబడింది. వెంటనే ఆయన నోటి వెంట ఆ ప్రయత్నంగా ఛందో బద్ధమైన సమానాక్షరాలతో కూడి శ్లోకం వెలువడింది. ఆ శ్లోక వృత్తంతో రామాయణ కావ్యాన్ని రచించాడు ఆయన. అది పవిత్రగ్రంథమై తరతరాలుగా మన జాతికి జ్ఞానోపదేశం చేసింది. ఇక మనలో భక్తిని ప్రేరేపించే భాగవతాన్ని మనకు అందించటమే కాక వ్యాసుల వారు 'ఓం నమో భగవతే వాసు దేవాయ' అను మంత్రంలోని 12 అక్షరాలతో 12 శ్లోకాలు గల 'శ్రీవాసుదేవ ద్వాద శాక్షరీ మంత్ర స్తోత్రాన్ని అందించారు. ❑

ఆధ్యాత్మికం

# మహిళలకే జ్ఞాపకశక్తి ఎక్కువట !

బాధ్యతగా పూర్తి చేయగల సామర్థ్యమూ మనదే అని చాలా అధ్యయనాలు ఇప్పటికే చెప్పాయి. తాజా సర్వేలో జ్ఞాపక శక్తిలోనూ మగవారికన్నా మహిళలే ముందని తేలింది.

నా కళ్లద్దాలెక్కడున్నాయ్ అంటూ భర్త అరుపు, అమ్మా నా హోంవర్క్ పుస్తకం ఎక్కడుంది అని చింటూ కేకలు. పొయిపై వంట చేస్తేనే ఇంట్లో అందరి అవసరాలు, వస్తువులనూ గుర్తుపెట్టుకొని మరీ అందిస్తుంది మహిళ. ఒకేసారి నాలుగైదు పనులను

పురుషులకన్నా ఆడవారే ఎక్కువ పదాలను గుర్తు పెట్టుకుంటారట. బెర్జెన్ నార్వే విశ్వవిద్యాలయం పరిశోధకులు మెటా-అనాలిసిస్ పేరుతో అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,50,000 మంది శాస్త్రవేత్తల పిహెచ్‌డి, మాస్టర్ థీసిస్, సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమైన అధ్యయనాలను విశ్లేషించారు. ఈ మెటా-అనాలిసిస్‌లో దాదాపు 500 రకాల కొలమానాలను తీసుకొని పరిశీలించగా మగవారి నివేదికల్లో కన్నా మహిళా శాస్త్రవేత్తల థీసిస్ నివేదికల్లో ఎక్కువ మహిళా ప్రయోజనాలను తీసుకొని పరిశోధన చేపట్టి వాటి గురించి పొందుపరచడం గుర్తించారు. మేధో సంబంధిత నైపుణ్యాలు, పనితీరును గమనిస్తే మగవారికి, మహిళలకు మధ్య గణనీయమైన తేడా కనిపించింది. కొన్ని రకాల అంశాల్లో చేసిన పరిశోధనలను పరిశీలించగా ఇరువురిలో మహిళ శాస్త్రవేత్తలు ఎక్కువ ఛాలెంజ్‌గా పనిచేసినట్లు తేలింది. ఎక్కువ అంశాలు, పదాలు గుర్తించడంలోనే కాకుండా, వాటిని మరవకుండా పొందుపరచడంలోనూ. మెరుగైన జ్ఞాపకశక్తి ప్రదర్శించడంలోనూ మహిళలే ముందు ఉన్నట్లు ఈ సర్వే తేల్చి చెప్పింది. ❑



# సత్తువనిచ్చే కొబ్బరి నీళ్లు..

**సూర్యుడు అప్పుడే తన ప్రభావం చూపించడం మొదలు పెట్టాడు. దీంతో డీహైడ్రేషన్ సమస్య. ఇలాంటప్పుడు ఒంట్లో సత్తువా తగ్గిపోతుంది. దీనికి చక్కటి ఔషధం కొబ్బరినీళ్లు. మరి దాని ప్రయోనాలేంటో చూద్దామా !**

- గర్భిణులకు కొబ్బరి నీళ్ల ఎంతో మంచి చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహద పడుతుంది. ఈ సమయంలో వచ్చే జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్తత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.
- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం, వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.

3. తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్పత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.



- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం.. వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.
- తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరినీళ్లను రోజూ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. శరీరానికి కావలసిన పోషకాలూ అందుతాయి. ముఖ్యంగా డీ హైడ్రేషన్ సమస్య ఎదురుకాదు. ❑

# అమరావతి దీక్షకు 1200 రోజులు

≫ ప్రతి కార్యక్రమానికి కాంగ్రెస్ మద్దతు ఇసుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదాతో పాటు అమరావతి రాజధాని ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 1200 రోజులు రైతుల్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇది భారతదేశ చరిత్రలో సుదీర్ఘ పోరాటం అన్నారు. సువర్ణ అక్షరాలతో లిఃంచదగ్గ పోరాటం మన అమరావతి రైతుల పోరాటం అని కొనియాడారు. ముఖ్యమంత్రి వారానికి రెండుసార్లు అమిత్‌షా దగ్గరికి వెళ్తున్నాడని.. అమిత్ షా అనుగ్రహం లేకపోతే జైలులో ఉంటారన్నారు. జగన్ పక్కా మోసగాడని.. రాజధాని విషయం కనీసం ఎన్ని కల్లో అయినా.. మ్యానిఫెస్టోలో అయినా ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. తాడేపల్లిలోనే ఇళ్లు కట్టుకున్నామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోని మోసం చేశారన్నారు. సీఎం జగన్ ఎన్ని కేసులు పెట్టినా టెంటు తీయలేదన్నారు. పోలీసుల్లో కూడా మార్పు వచ్చిందని గ్రామాల్లో ర్యాలీలు చేస్తుంటే సహకరిస్తున్నారని తెలిపారు. అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు బాలకోటయ్య మాట్లాడుతూ జై జగన్ అని అనకపోతే కార్యకర్తల్ని సైతం గొంతుకోసి చంపుతున్నారని.. ఇది రాష్ట్రమా.. వల్లకాడ.. పరిపాలనా.. అంటూ మండిపడ్డారు.

**బిజెపి నేత సత్యకుమార్ వాహనంపై దాడి**

బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మందడం రాజధాని శిబిరం వద్ద కార్యక్రమాన్ని ముగించుకుని విజయవాడ వెళుతుండగా మూడు రాజధానుల మద్దతుదారులు తాళ్లాయిపాలెం జంక్షన్ వద్ద ఆయన వాహనంపై దాడి చేశారు. బీజేపీ కార్యకర్తలు కారు దిగి వెళ్లగా వారిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బీజేపీ నేతలను అక్కడ నుంచి తరలించారు. కాసేపటికి అక్కడకు చేరుకున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ మూడు రాజధానుల శిబిరం ముందుకు వచ్చి జై అమరావతి అంటూ అక్కడ ఉన్న మహిళలపై దాడి చేశారని ఆరోపించారు. ఘటనపై స్పందించిన బీజేపీ నేత సత్యకుమార్ మాట్లాడుతూ పక్క పథకం ప్రకారమే నాపై దాడి చేశారని.. ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో ఇదంతా జరిగిందన్నారు. పోలీసులు నా వాహనాన్ని ఆపారని ఇంతలో ఎంపీ సురేష్ అనుచరులు దాడి చేశారన్నారు.

మూడు రాజధానుల శిబిరంపై దాడి జరగలేదు: అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్

అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఘటన జరిగే సమయంలో పోలీసులు అక్కడే ఉండడం వలన శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయన్నారు. పరస్పర దాడులు ఉద్రిక్తం కాకుండా చూశామన్నారు. దురదృష్టవశాత్తు గుర్తుతెలియని వ్యక్తి ఓ కారుపై రాయి వేయడం పరస్పర దాడులకు దారితీసిందన్నారు. అయితే మూడు రాజధానుల శిబిరంపై దాడి జరిగిందనేది అవాస్తవం అన్నారు. పరస్పర ఫిర్యాదులు వచ్చాయని వాటిపై విచారణ చేస్తున్నామని వివరించారు.

# తెనాలి కౌన్సిల్ హాలులో కౌన్సిలర్ల దాడులు

≫యుగంధర్‌పై భౌతిక దాడికి పాల్పడ్డాడు. కౌన్సిల్ హాలులోని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు దాడి సంస్కృతిని వ్యతిరేకిస్తూ అడ్డుపడే ప్రయత్నం చేసినా కూడా అధికార పార్టీలోని, 22వ వార్డు కౌన్సిలర్, 26వ వార్డు కౌన్సిలర్, అహ్మద్‌బేగ్‌లు ప్రతిపక్ష కౌన్సిలర్లపై వారి ఇష్టానుసారంగా మాటల దాడికి పాల్పడ్డాడు. ఈ ఉదంతం కౌన్సిల్ హాలులో తీవ్రమైన రాదాంతానికి తావిచ్చింది. ఈ క్రమంలో ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ సమావేశాన్ని వాయిదా వేసి బయటకు వెళ్ళిపోయారు. అధికార పార్టీ కౌన్సిలర్లు కూడా బయటకు వెళ్ళిపోవడంతో ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ జరిగిన ఉదంతంపై తమదైన పందాలో స్పందించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు ఉద్దేశ్య పూర్వకంగానే సభను అడ్డుకుంటున్నారని కూడా ఆరోపించారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ జరిగిన ఉదంతం అత్యంత బాధాకరమని ఈ విషయంపై పూర్తి విచారణ చేపట్టాక బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మీడియాకు వివరించారు. అయితే ప్రతిపక్ష కౌన్సిలర్ మాత్రం దాడులకు పాల్పడే సంస్కృతిని ప్రోత్సహించరాదని, తక్షణమే దాడికి పాల్పడిన కౌన్సిలర్లను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. తీవ్రమైన పరిణామాలకు తావిచ్చే విధంగా అధికార పార్టీ కౌన్సిలర్లు భౌతిక దాడులకు పాల్పడే విధానాన్ని ఆ దృశ్యాలను చూసి ప్రతి ఒక్కరూ తప్పుపడుతున్న విషయం వాస్తవం.

# కోలాహలంగా ముగిసిన గుంటూరు బార్ ఎన్నికలు

## గందరగోళంగా కౌంటింగ్ ప్రక్రియ

## - రాజకీయ పోరుగా ఓటర్లు

## - గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల మద్దతుదారులు



ఓటుహక్కు వినియోగించు కుంటున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**గుంటూరు లీగల్, మార్చి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే సుదీర్ఘ చరిత్రగల్గిన గుంటూరు బార్ అసోసియేషన్‌కు 2023-24సంవత్సరానికి గాను శుక్రవారం కోలాహలంగా ఎన్నికలు జరిగాయి. 1924సంవత్సరంలో 24మందితో ప్రారంభమైన గుంటూరు బార్ అసో సియేషన్ ప్రస్తుతం 2,750మంది అత్యంత సీనియర్, సీనియం ్, జూనియర్, మహిళా, యువ న్యాయవాదులతో కళకళలాడుతోంది. ఈఏడాదితో బార్ అసోసియేషన్ నిండూ నూరేళ్ళు పూర్తిచేసుకొని శతాబ్ధి ఉత్సవాలు జరుపుకోనుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో అధ్యక్ష పదవికి ఏకంగా నలుగురు అభ్యర్థులు బరిలోకి దిగారు, అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలకు చెందిన న్యాయవాదుల మద్దతుతో ఎన్నికలు జరిగాయి. అంతేకాకుండా రాజకీయ పార్టీల సా ్ధయిలో ప్రచారం, శిబిరాలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు కాసు వెంకటరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదుల మద్దతుతో పోటీ పడగా, తెలుగుదేశం పార్టీ న్యాయవాదుల మద్దతుతో మరో సీనియర్ న్యాయవాది కెవికె సురేష్ బరిలోనికి దిగారు. వీరిద్దరి మధ్య పోటీ నువ్వా...నేనా.. అన్నట్లు కొనసాగింది. మరో ఇద్దరు సీనియర్ న్యాయవాదులు మంగళపురి శ్రీనివాసరావు, తోట సంగమేశ్వరరావు కూడా తమ వర్గానికిచెందిన న్యాయవాదుల మద్దతుతో బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానానికి పోటీగా నిలిచారు. ఈ ఎన్నికల్లో 1965మంది న్యాయవాదులకు ఓటుహక్కు కలిగి ఉండగా 1598మంది న్యాయవాదులు పోలింగ్‌లో పాల్గొన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యులైన మాజి ఎమ్మెల్యే, వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులైన మోదుగుల వేణుగోపాలరెడ్డి, మోదుగుల పాపిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, చుక్కా ఏసురత్నం, పలువురు అత్యంత వృద ్ధ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, చంటి పిల్లలతో సహా వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్‌లో ప్రధాన పదవులైన ఉపాధ్యక్ష పదవికి బి. వి. గౌరీశంకర్, దాసరి ఉమామహేశ్వరరావు, డాక్టర్ చింతా రామకోటి మధ్య పోటీ జరిగింది. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీచేసిన ఆర్. ఎన్. వంశీకృష్ణ విజయం దాదాపు ఖరారైంది. ఆయనకు పోటీగా కంచర్ల బాబు, మల్లెంపాటి సురేంద్రబాబు బరిలో ఉన్నారు. కోశాధికారి పదవికి యారం తిరుపతయ్య, జి. విజయరాజ్‌కుమార్, పి. ఏసుప్రసాద్, గ్రంధాలయ కార్యదరి ్శ పదవికి వి. దినేష్, గేరా శ్యామ్ రత్నరాజ ్, ఐ. విజయవర్మ, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పదవికి గాలి అశోక్ ఆనంద్, సయ్యద్ ఇస్మాయిల్, మహిళా కార్యవర్గ సభ్యురాలి పదవికి పరుచూరు కుమారినంద, పులి ప్రత్యూష, నాలుగు సీనియర్ కార్యవర్గ సభ్యుల పదవులకు మాదల ఆదిలక్ష్మి, గురజాల అనురాధ, పారి బాబురావు, మహ్మద్ దాదా కరీమ్, జి. విజయ్‌కుమార్, మూడు జూనియర్ కార్యవర్గ సభ్యుల పదవులకు జి. బిల్లిగ్రాహమ్ ఇసాక్, లింగాల మారుతీ శివనాగ ప్రసాద్, పూదోట రాజేష్ లింగమ్, గౌరవనేని శ్రీలక్ష్మి, రాయపూడి శ్రీనివాసరావు తలపడ్డారు. ఈ ఎన్నికలను అత్యంత పారదర ్శకంగా నిర్వహించామని ఎన్నికల అధికారి దావులూరి శామ్యూల్‌జాన్, సహ ఎన్నికల అధికారులు యు. శరత్‌బాబు, సిద్దా సత్యనారాయణ పేర్కొన్నారు. అయితే కౌంటింగ్ ప్రక్రియలో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. రాత్రి పదిగంటలు కావొస్తున్న ఒక ్క ఫలితం కూడా వెల్లడించలేదని పోటీ పడిన అభ్యరు ్ధలు ఆందోళన వ్యక్తంచేస్తుండగా అన్ని ఫలితాలను ఏకకాలంలో విడుదల చేస్తామని ఎన్నికల అధికారి శామ్యూల్‌జాన్ వెల్లడించారు.

# వెనుకబడిన కళారూపాల అధ్యయన కేంద్రం అవసరం

- తెలంగాణ బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం
- 'వార్త' ఎడిటర్, మరికొందరు ప్రముఖులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



శుక్రవారం పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయంలో 'వార్త' ఎడిటర్ డి. సాయిబాబాకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న వైస్‌చాన్సలర్ కిషన్‌రావు, బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 31, ప్రభాతవార్త :** మన తెలుగుభాష, చరిత్ర, సంస్కృతి, కళలు, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలు పాటిస్తూ సజీవంగా కాపాడుతున్నది, పోషిస్తున్నదీ గ్రామీణ పేద, వెనుకబడిన తరగతుల ప్రజలేనని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. తెలుగుభాష, లలితకళలు ప్రాతిపదికన వాటి ప్రోత్సాహం, అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కళారూపాలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా సంవత్సరం పొడుగునా ఆయా ప్రదర్శనలను నిర్వహిస్తే తమ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తగిన నిధులను కేటాయించి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించడానికి సుముఖంగా ఉందని భరోసానిచ్చారు. జానపద డప్పు కళాకారులకు తగిన గుర్తింపు లేదని, గౌరవించడం, వారికి జీవనభృతి, ఉపాధి అవకాశాలను కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో వైభవోపేతంగా నిర్వహించారు. విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామ మూర్తి సమన్వయకర్తగా వ్యవహరించగా 2020 సంవత్సరానికిగాను అందజేసిన ఈ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం డా. వై. రామకృష్ణారావు-కవిత, డా. లింగంపల్లి రామచంద్ర-విమర్శ, సాజిద్ బిన్ అమర్-చిత్రలేఖనం, ఎం.వి. రమణారెడ్డి-శిల్పం, డా. వేదాంతం రామలింగశాస్త్రి-నృత్యం, దామెర్ల సాయిబాబా- పత్రికారంగం, బబ్బెళ్లపాటి గోపాలకృష్ణ సాయి-నాటకరంగం, కిన్నెర బ్రహ్మయ్య-జానపద కళారంగం, డా. చిర్రావూరి శివరామకృష్ణశర్మ- అవధానం, విహారి-నవల/కథ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ప్రతిభా పురస్కారంతోపాటు ప్రశంసాపత్రం, రూ. 20,116 నగ దును అందజేసి శాలువాతో ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతికవిద్యపై మొగ్గు చూపు తున్న తరుణంలో గ్రామస్థాయిలో వెనుకబడిన దళిత వర్గాల విద్యార్థులు మాత్రమే లలితకళలపై మక్కువతో తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందడం సంతోషించదగ్గ గొప్ప పరిణామని పేర్కొన్నారు.

**'తెలుగు వాడకం మరింతగా పెరగాలి'**

పురస్కార గ్రహీత సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త' సంపాద కులు దామెర్ల సాయిబాబా మాట్లా డుతూ తెలుగుభాష సంపూర్ణంగా పోషింపబడుతూ కాపాడబడుతుంది కేవలం గ్రామాల్లోనే అన్నది నూటికి నూరు శాతం వాస్తవమని స్పష్టం చేశారు. కానీ మనం తెలుగు ప్రపంచ మహాసభలు ఎంతో ఘనంగా నగరాల్లో చేసుకొం టున్నాం... అయితే ఆ ప్రోత్సాహం, వైభవం ఇక్కడే తప్ప గ్రామాల్లోకి వెళ్లడం లేదని, అక్కడికి తప్పక పోవాల్సిన అవసరముందని అంటూ తెలుగుకు జరుగుతున్న అన్యాయం వల్ల ఎలా నష్టపోతున్నదన్న వైనాన్ని జరిగిన ఒక సంఘటనను ఉటంకిస్తూ సవివరంగా తెలియ జేశారు. తెలుగును సంపూర్ణంగా గ్రామీణ స్థాయికి తీసుకుపోవాలని, అధికారులు తప్పక తెలుగు నేర్చుకొని మాట్లాడాలన్న నిబంధన ఉన్నా దాన్ని పాటించడం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలను, తీర్పులను తప్పక తెలుగులోనే నిర్వహించాలని, ఇప్పటికీ అన్నీ కూడా ఆంగ్ల భాషలో జరుగుతున్నాయని, ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన అవసరమున్నా అందుకు తెలుగుభాషను బలి చేయొద్దని హితవు పలికారు. తెలుగుభాష ఉందని కూడా తెలియని మన దేశంలో అడుగుపెట్టిన బ్రిటీషర్ బ్రౌన్ తెలుగుభాషను తెలుసుకొని తెలుగు కోసం ఒక డిక్షనరీ రాసారని గుర్తు చేశారు. అయితే ఆ తెలుగునే మనం చిన్నచూపు చూస్తుండడం దురదృష్టకరమని, తెలుగు మాట్లాడడం నామోషిగా భావిస్తున్నారని, మాతృ భాషలో చెప్పగలిగినంతగా వేరే భాషలో చెప్పలేమని, స్టేటస్ సింబల్‌గా మమ్మీ, డాడీ చదువులుంటే ఉండొచ్చుగాక... తెలుగును ప్రోత్స హించాల్సిందేనని స్పష్టం చేస్తూ మన భాషతోపాటు బుర్రకథల్లాంటి ఎన్నో కళలు మరుగునపడి పోతు న్నా యని, వాటన్నింటినీ కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సూచిస్తూ తనకు ఈ పుర స్కారం అందించినందుకు విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంద్రకీలాద్రిపై శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

## - వసంత నవరాత్రోత్సవాలు పూర్ణాహుతితో సమాప్తి

**ఇంద్రకీలాద్రి, మార్చి 31, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శుక్రవారం మహారాజ గోపురం ఎదురుగా ఎదురు ధర్మపదం వేదికపై శ్రీరామ పట్టాభిషేకం' అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తముగా నిర్వహించిన శ్రీరామ ఈ పట్టాభిషేకం ఘట్టంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ పాల్గొన్నారు. అలాగే ఉపాలయమైన తాడేపల్లి మండలం సీతానగరంలోని శ్రీ సీతాసమేత కోదండరామ స్వామివార్ల దేవస్థానంలో శ్రీరామ పట్టాభిషేకం అనంతరం పవిత్ర కృష్ణానదిలో శ్రీ సీతారామ చంద్రుల వారి తెప్పోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, ఈఈ లింగం రమాదేవి, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే క్రమంలో ఇంద్రకీలాద్రి దిగువ భాగం పూర్ణానందంపేటలో కొలువైన శ్రీ కోదండరామ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీ రాఘవ గోపి కృష్ణమాచార్యులు, అగ్నిహోత్రం నారాయణ, షణ్ముగేష్, బాబుగారు వేదపండితుల సహితంగా మంగళ వాయిద్యముల నడుమ మంత్రోచ్చారణలతో శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయ సమితి సభ్యులు బెల్లంకొండ దేవేంద్ర ప్రసాద్, కరుణ కుమార్, మన్నవ ప్రభాకర్, లక్‌పతి నాయక్, ధర్మారావు, బి. పార్థివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

- వసంత నవరాత్రోత్సవాలు పూర్ణాహుతితో సమాప్తి :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శుక్రవారం వసంత నవరాత్రుల్లో పూర్తయిన సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి పలు రకాల పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు నిర్వహించి, యాగశాలలో ఆలయ వేదార్చకులు శాస్త్రోక్తముగా పూర్ణాహుతి నిర్వహించారు.

- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీరామ సుబ్రహ్మణ్యన్ దంపతులు రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ట్రస్టు బోర్డు సభ్యులు, స్థానాచార్యులు, ఆలయఅధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం, పంచహారతుల సేవ అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రూ.135 కోట్లతో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

≫ స్టేషన్లను ఆధునీకరించేందుకు ఈ ప్రాజెక్టు కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లలో మాత్రమే ఈ నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తారు. ఈ మేరకు దక్షిణమధ్య రైల్వే శుక్రవారం 134.12 కోట్ల వ్యయంతో ఆయా రైల్వేస్టేషన్ల అభివృద్ధికి టెండరు నోటిఫికేషన్ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా కేంద్రమైన కడపలో 9.24 కోట్ల వ్యయంతోను, చిత్తూరు రైల్వేస్టేషన్ 12 కోట్ల వ్యయంతోను, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌ను 8.95 కోట్లతోను, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 2.51 కోట్ల నిధులను మంజూరు చేసింది. అలాగే అనంతపురం, మదనపల్లె, కదిరి, పాకాల, ధర్మవరం స్టేషన్లలో కవర్ ఓవర్ ప్లాట్‌ఫారం ఏర్పాటుకు 5.57 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఆదోని, గుత్తి, తాడిపత్రి, రాజంపేట, డోన్ రైల్వేస్టేషన్లలో కూడా ప్లాట్‌ఫారంల అభివృద్ధికి 8.55 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. మదనపల్లె, కదరి రైల్వేస్టేషన్ల అభివృద్ధికి 8.60 కోట్ల నిధులు మంజూరు చేశారు. అనంతపురం, ధర్మవరం స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా నీటిసౌకర ్యం, భవనాల ఆధునీకరణ, పార్కింగ్ ఏర్పాట్లు, ప్లాట్‌ఫారం ఆధునీకరణకు 7.54 కోట్లు మంజూరు చేశారు. పాకాల, పీలేరు స్టేషన్లకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు 7.48 కోట్లు మంజూరు చేశారు. తాడిపత్రి, గుత్తి స్టేషన్లలో కూడ మౌళిక సదుపాయాల కోసం 9.25 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఆదోని, మంత్రాలయం స్టేషన్లలో పనులు చేపట్టేందుకు 9.59 కోట్లు మంజూరు చేశారు. డోన్ రైల్వేస్టేషన్‌లో 4.89 కోట్లతో అభివృద్ధి పనులు చేశారు. శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం ప్రహరీగోడతో పాటు పార్కింగ్, ప్లాట్‌ఫారంల అభివృద్ధి, నీటి సరఫరా కోసం 8.95 కోట్ల నిధులు మంజూరు చేశారు. రాజంపేట రైల్వేస్టేషన్‌లో నీటిసరఫరా, భవనాల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులకు 2.51 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. చిత్తూరు, కడప, రాయచూర్, యాదగిరి రైల్వేస్టేషన్ల కవర్ ఓవర్ ప్లాట్‌ఫారాల అభివృద్ధికి 6.54 కోట్లు నిధులు మంజూరయ్యాయి. చిత్తూరు రైల్వేస్టేషన్‌లో మాత్రమే పార్కింగ్, నీటిసరఫరా ప్లాట్‌ఫారాల అభివృద్ధి పనులకు 12.39 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కడప రైల్వేస్టేషన్‌లో పార్కింగ్, భవనాల ఆధునీకరణ, నీటిసరఫరా, ప్లాట్‌ఫారం అభివృద్ధికి 9.24 కోట్లు నిధులు మంజూరు చేశారు. రాయచూర్ స్టేషన్‌కు 9.88 కోట్ల నిధులు మంజూరు చేశారు. యాదగిరి రైల్వేస్టేషన్ అభివృద్ధికి 5.47 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

# కేంద్రంలో బిసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలి

## కేంద్రమంత్రి అమిత్‌షాతో వైఎస్సార్సీఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

**విజయవాడ, మార్చి31, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆర్.కృష్ణయ్య శుక్రవారం ఢిల్లీలో దాదాపు 15 నిమిషాల పాటు బేటీ అయ్యారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని అమిత్‌షా అన్నారు. క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలన్నారు

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై టిడిపి అధినేత సమీక్ష

## నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం పూర్తిచేయాలి

**మంగళగిరి, మార్చి 31, ప్రభాతవార్త :** టిడిపి నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కార్యక్రమ నిర్వహణపై క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ఇదేం ఖర్మ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేయాల్సి ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని చంద్రబాబు అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎంత తీవ్రంగా ఉందో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టం అయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 108నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పనిచేశారంటూ కార్యకర్తలు, నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలను ఎదిరించడంలో టిడిపి కార్యకర్తలు రోడ్డెక్కి పోరాటాలు చేశారని ప్రశంసించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ నిర్వహణలో ముందున్న ఆయా నియోజకవర్గాల నేతలను చంద్రబాబు అభినందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి కొంత విరామం వచ్చిందని, తిరిగి వెంటనే అన్ని చోట్లా ప్రారంభించాలని చంద్రబాబు నేతలను కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో మూడు జోనల్ సమావేశాలు పూర్తిచేసుకొని...తాను కూడా ఇదేం ఖర్మ కార్యక్రమంలో పలు జిల్లాల్లో పాల్గొంటానని చంద్రబాబు నేతలకు తెలిపారు.

--చంద్రబాబు ను కలిసిన తెదేపా నూతన ఎమ్మెల్సీలు

శాసనమండలిలో ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, పంచుమర్తి అనురాధలు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ప్రజా సమస్యలపై గట్టి పోరాటాలు చేయాలని, మంచి ప్రజా ప్రతినిధులుగా పేరు తెచ్చుకోవాలని చంద్రబాబు వారికి సూచించారు.

# బెజవాడలో దారుణ హత్య

≫ సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు, పెద్ద కుమారుడు ఐదేళ్ళ క్రితమే ఇంట్లోంచి వెళ్ళిపోయి ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడు. చిన్న కుమారుడు ఆకాశ్ ఇంటర్ చదువుతూ తన తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. వివాహం జరిగిన కొంత కాలం నుండే సురేష్, అరుణల మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొనేది. ఐదేళ్ళ క్రితం పెద్ద కొడుకు వినీత్ ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడి. దాంతో భార్యభర్తల మధ్య ఘర్షణలు మరింత ఎక్కువయ్యాయి. చిన్నతనం నుండి పెద్ద కొడుకుని ఆడవాళ్ళు చేసే పనులు చేయించడం వల్లనే అతను ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయాడని నిత్యం సురేష్ భార్య అరుణతో గొడవపడుతుండేవాడు. వినీత్ ఆరునెలల కొకసారి ఇంటిరి వచ్చేవాడు. అలా అతను వచ్చిన ప్రతిసారి వారి మధ్య గొడవలు మరింత ముదిరేయి. గురువారం మధ్యాహ్నం వినీత్ ఇంటికి వచ్చాడు. దాంతో అతనితో తండ్రి సురేష్ గొడవ పడ్డాడు. దీంతో వినీత్ తండ్రిపై దాడి చేసి వెళ్ళిపోయాడు. సాయంత్రం మళ్ళీ సురేష్ తన భార్య అరుణతో ఘర్షణకు దిగాడు. ఈ ఘర్షణలో అక్కడే ఉన్న చిన్న కొడుకు ఆకాశ్ కల్పించుకున్నాడు. తల్లి అరుణ, కొడుకు ఆకాశ్‌లు కలిసి సురేష్‌ను కొట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం సురేష్ సోదరునికి ఫోన్ చేసి సురేష్ కింద పడిపోయాడని ఎంతకూ లేవడం లేదని చెప్పారు. సురేష్ సోదరుడు రమేష్ ఇంటికి వచ్చి చూసేసరికి సురేష్ చలనం లేకుండా పడి ఉన్నాడు. దాంతో రమేష్ తన సోదరుడిని మీరే చంపేశారని సురేష్ భార్య అరుణ, కొడుకు ఆకాశ్‌లపై ఆరోపించాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా తల్లి, కొడుకులు సురేష్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అమరావతి ఉద్యమం పేరిట పెత్తందారులకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులు - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, మార్చి31, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల ఉద్యమం ముసుగులో పెత్త ందారులు చేస్తున్న ఆందోళనకు కమ్యూనిస్టు పార్టీలు ఎందుకు మద్దతునిస్తున్నారో స్పష్టం చేయాలని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు భూమి కోసం పోరాటాలు చేసిన కమ్యూనిస్టులు ఇప్పుడు పేదలతో కలిసి జీవించడానికి వ్యతిరేకిస్తున్న అమరావతిలోని ఉన్నత వర్గాలకు అండగా నిలవడం ఆశ ్చర్యం కలిగిస్తుందన్నారు. సీపీఐ నారాయణ ఆ పార్టీని చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా అనే అర్థం వచ్చేరీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. అమరావతిలోకర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామన్న బిజెపి ఇప్పుడు మాటమార్చిందన్నారు. ఇప్పుడు అన్ని అమరావతిలో ఉండాలంటుందన్నారు. బిజెపి అమరావతి విషయంలోను వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. వికేంద్రీకరణపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. అమరావతిలో అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. అమరావతిలో అభివృద్ధికి చంద్రబాబు రూ. లక్ష కోట్లు కావాలన్నారు. ఆ డబ్బు ్బ ఎక్కడి నుంచి తీసుకుని వస్తారన్నారు. వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని సీఎం జగన్ అభిమతమన్నారు. వికేంద్రీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చంద్రబాబు చెప్పాలన్నారు. అమరావతిలో రూ. వేల కోట్ల స్కామ్ జరిగింది, ఈ బండారం బయట పడకుండా అమరావతి పేరిట కృతిమ ఉద్యమం జరుగుతుందన్నారు. అమరావతి అభివృద్ధికి ఎలాంటి ధోకా లేదని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఆ దిశలో చర్యలు చేపట్టిన తరువాత కుడా ఎందుకు ఉద్యమం చేస్తుందన్నారు. చంద్రబాబు ఉచ్చులో ఇతర పార్టీలు చిక్కుకోవద్దు, గుంట నక్కలు, తోడేళ్ళు ఏకమై దాడి చేస్తున్నాయన్నారు. ఎవరిపైన దాడులు చేయాల్సిన పనిమాకు లేదన్నారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలు, ఆరోపణలు చేయొచ్చునన్నారు. బూతులు తిట్టే సంస్కృతి ఎక్కడిదన్నారు. కావాలనే చంద్రబాబు, ఆయనకు మద్దతునిచ్చే వారు బూతులు మాట్లాడుతున్నారు. ఒక పత్రికాధిపతి ఆధీనంలోని చిట్స్ కంపెనీలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. చట్టపరంగా ఆయనపై వ్యవస్థలు పండిస్తున్నాయి, ఆ దశలో చర్యలు తీసుకుంటుంటే ఎందుకు ఆయన భుజాలు తడుముకుంటున్నారన్నారు. అమరావతి పేరిట జరిగే చిల్లర రాజకీయాలకు తగిన మూల్యం టీడీపీ చెల్లింస్తుందన్నారు.

## ఉప్పలపాడులో హెల్త్ క్యాంప్

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం నిర్వహించారు. సెయింట్‌ఆన్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా కళాశాల వాలంటీర్లు గ్రామంలో ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఉప్పలపాడు గ్రామంలో 28వతేదీ నుండి ఏప్రిల్ 2వతేదీ వరకు సర్వే జరుగుతుందన్నారు. ర్యాలీతో పాటు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. శ్రీదత్త వైద్యశాలకు చెందిన డాక్టర్ కిషోర్ వైద్యసేవలను అందిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ రవిశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆంథోనిమేరీ, కె.రాణి, ఎస్.అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎం ఫార్మా ఓరాన్ 2కె 23 నేషనల్ కాన్ఫరెన్స్

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా ఫార్మా ఓరాన్ 2కె 23 జాతీయ సదస్సును నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఈ సందర్భంగా మాట్లాడారు. రెండు రోజుల పాటు జాతీయ సదస్సు జరుగుతుందన్నారు. సదస్సుకు డాక్టర్ టి.వి.నారాయణ, డాక్టర్ ఎస్.విద్యాధర్, డాక్టర్ పి.శ్రీనివాసబాబు, డాక్టర్ డి.నరేంద్ర, డాక్టర్ కె.సురేష్‌బాబు, జి.నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ బోర్న్ ఇన్నోవేషన్ ఇన్‌ఫార్మసీ అని తెలిపారు. ఫార్మసీ రంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు, వాటిపై అవగాహన పెంపొందించుకునేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. సదస్సు ఇండియన్ ఫార్మా సూటికల్ అసోసియేషన్ మరియు టెక్నికల్ సపోర్ట్‌పై క్లీన్ ఆక్సి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో జరుగుతుందని తెలిపారు. సదస్సులో మొదటి రోజు కాంట్రిబ్యూషన్ ఫర్ నేచురల్ ప్రొడక్ట్స్ ఫర్ హ్యూమన్ వెల్ బీయింగ్ అనే అంశంపై సురేష్‌బాబు మాట్లాడారు. అదే విధంగా ఇతర అంశాలను డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ వి.సత్యనారాయణ సదస్సులో మాట్లాడారు. వివిధ కళాశాలల నుండి 600 మంది హాజరయ్యారు.



## ఎన్ఇసి అధ్యాపకులు శిరీషాకు డాక్టరేట్

**నరసరావుపేట, మార్చి 31 ప్రభాతవార్త :** ఎన్ఇసి అధ్యాపకురాలు మోటూరి శిరీష పిహెచ్‌డి సాధించారు. డాక్టరేట్ సాధించిన ప్రొఫెసర్ శిరీషను కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్ అభినందించారు. కె.ఎల్.యూనివర్శిటీలో డాక్టర్ ఎన్.తిరుమలరావు పర్యవేక్షణలో యాన్ఎఫెక్టివ్‌క్లీనికల్‌డెషిషన్ సపోర్ట్ సిస్టమ్-2 ఇంప్రూజి యాక్యురసి ఆఫ్ కార్డియోవాస్క్యూలర్ అండ్ బ్రస్ట్ క్యాన్సర్ డిసీస్ ప్రిడిక్షన్ త్రూ ఆప్టిమల్ ఫ్యూచర్ సెలక్షన్ అనే అంశంపై వారు సిద్ధాంత పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు ప్రొఫెసర్ శిరీషకు డాక్టరేట్ లభించింది. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ డి.సునీల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శంకరరావు

**పెదకూరపాడు, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన కొల్లి భార్గవ్‌రెడ్డి, కీసర రాజశేఖర్‌రెడ్డిలు ఇరువురు విద్యార్థులు కృష్ణానదిలో ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శుక్రవారం వారి స్వగృహాలకు వెళ్లి విద్యార్థుల భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## క్రోసూరులో పెదకూరపాడు నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమావేశం

**క్రోసూరు, మార్చి 31 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని కటకం వారి కళ్యాణ మండపంలో జరిగిన పెదకూరపాడు నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నాలుగేళ్ళలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో అవినీతికి తావులేని పాలన అందించామన్నారు. గత ఎన్నికల్లో రావాలి జగన్...కావాలి జగన్ అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్ళాలని ఈ సారి జగనన్నే మా భవిష్యత్తు నినాదంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వెళ్ళాలన్నారు. నాలుగేళ్ళలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఈ ఒక్క ఏడాది పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. నాలుగేళ్ళలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంగా ఉన్నారన్నారు. ఆ నమ్మకాన్ని నిజం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్ళి మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుండి 5వ తేదీ వరకు సచివాలయ కన్వీనర్లకు శిక్షణ ఉంటుందన్నారు. ఏప్రిల్ 7వతేదీ నుంచి 14వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటిని కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో కలిసి సందర్శించాలన్నారు. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం మాత్రమే ఉందని ఈ ఒక్క ఏడాది పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.



## కలిసికట్టుగా విజయానికి కృషి చేద్దాం

**మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః** అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేద్దామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ప్రజలకు వివరించి తిప్పికొట్టాలన్నారు. పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుదన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.

**భారీగా చేరిక** టీడీపీ నుంచి వైసీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. దుర్గి మండలం అడిగొప్పుల, మాచర్ల మండల జమ్మలమడక నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నేతలు వైసీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. పార్టీ సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో భారీగా వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం

**మాచవరం, మార్చి 31 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన మాచవరం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం పిడుగురాళ్ల స్నేహ చిన్న పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం పిడుగురాళ్ల మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ వంకాయల రమేష్‌ను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీహెచ్ గురవయ్య, కొత్త ఆదినారాయణ, గుండా వెంకటేశ్వర్లు, సూర్యనాగేశ్వరరావు, కట్టమూరు అంబయ్య, కొత్త వెంకటేశ్వర్లు, తెల్లాకుల వెంకటరామయ్య, చిట్టిపూల బుల్లి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేతలు రూ. 10 వేల ఆర్థికసాయం

**మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః** జనసేన పార్టీ నేతలు శుక్రవారం మృతురాలి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు. వెల్దుర్తి మండలం మండాదికి చెందిన వరికల్లు కోటమ్మ కుటుంబం కొన్నాళ్లుగా మాచర్ల పట్టణంలో నివాసముంటోంది. ఇటీవల అనారోగ్య కారణాలతో కోటమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న జనసేన నేతల ఆమె గృహానికి చేరుకొని రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఆమె కుమారుడు అంజికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, నక్షత్రపు ప్రసాద్, గంధం మల్లయ్య, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంఘాల నిరసన

**మాచర్ల, మార్చి 31 ప్రభాతవార్తః** గిరిజన సంఘాల నేతలు శుక్రవారం మాచర్ల పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం జీవో నంబరు 52ను విడుదల చేయడంపై వారి వ్యతిరేకత వ్యక్తం చేశారు. వెంటనే జీవో నంబరు 52ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బోయ, వాల్మీకి కులాలను ప్రభుత్వం ఓటు బ్యాంకుగా వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాణావత్ వెంకటేశ్వర్లు, కరెంటోత్ పాండునాయక్, లాలునాయక్, బిక్షాలునాయక్, రంగానాయక్, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వధ్యేయం

### వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, మార్చి 31 ప్రభాతవార్తః** ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ ఆసరా సంబరాలు జరిగాయి. ఎమ్మెల్యే పీఆర్కేను వైసీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామన్నారు. 3600 కి.మీ.ల పాదయాత్రలో పేద వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి కుటుంబ అవసరాల కోసం లక్షలాధి రూపాయలు అందిస్తున్నామన్నారు. పేద వర్గాల మహిళలను దృష్టిలో పెట్టుకొని ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మండలంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మొదటి విడత 943 మంది లబ్ధిదారులకు రూ. 6.92 కోట్లు, రెండో విడత 945 మంది లబ్ధిదారులకు రూ. 6.96 కోట్లు అందించమన్నారు. మూడో విడత 944 మంది లబ్ధిదారులకు రూ. 6.94 కోట్లు చెక్కులను ఈ సందర్భంగా అందజేశారు. నాలుగో విడత కూడా ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటి వరకు మూడేళ్ల కాలంలో 945 మంది లబ్ధిదారులకు రూ. 20.82 కోట్లను అక్కాచెల్లెళ్ల ఖాతాలో నగదు జమ చేసినట్లు చెప్పారు. లబ్ధిదారులకిచ్చిన నగదు చెక్కులను డ్వాక్రా సంఘాలు అందించారు. 193 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 759 మంది మహిళా సభ్యులకు రూ. 3.39 కోట్లు చెక్కులను అందజేశారు. ఇటీవల కారంపూడిలో ప్రమాదవశాత్తూ మృతిచెందిన షేక్ సుభాని కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫీ, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, సొసైటీ అధ్యక్షుడు నల్ల గురవారెడ్డి, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకట నరసయ్య, గ్రామ సర్పంచ్ రమావత్ ప్రమీలాబాయి తేజానాయక్, కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్, ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఏపీఎం ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## దోచుకో.. దాచుకో నైజం చంద్రబాబుదే

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, మార్చి 31 ప్రభాతవార్తః** అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అందినంత వరకు దోచుకొని దాచుకున్నాడని, అదే ఆనవాయితీ ఉందనకుంటున్నాడని, అలాంటి విధానం వైసీపీ ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబునాయుడు అధికారంలో ఉండి అందినంత వరక దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని అన్నారు. జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల వద్ద భారీగా దోచుకున్న ఘనత టీడీపీ నాయకులది కాదా అని చంద్రబాబునాయుడుని ప్రశ్నించారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రలో అలివికాని హామీలు ఇస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడు పేద వర్గాలను మరిచి ఇప్పుడు కొత్తగా ఏం చేయాలని హామీలిస్తున్నారని ప్రశ్నించారు. అందినంత దోచుకున్న చంద్రబాబు ముఖ్యమంత్రి జగన్‌పై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి వైసీపీ పాలనలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు.




## రాజానగర్ సర్పంచ్‌గా ద్వాలిభాయి

**దుర్గి, మార్చి31, ప్రభాతవార్త :** రాజానగర్ గ్రామ సర్పంచ్‌గా భాణావత్ ద్వాలిభాయి కోమటినాయక్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రస్తుతం సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న మమ్ము శివరామకృష్ణ నుంచి గ్రామ సర్పంచ్‌గా ద్వాలీభాయి కోమటినాయక్ బాధ్యతలు తీసుకున్నారు. నూతన సర్పంచ్‌ను శాసన సభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అభినందిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, ఉన్నం వెంకటేశ్వర్లు,కృష్ణ, శ్రీహరిరెడ్డి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

**దుర్గి, మార్చి31, ప్రభాతవార్త :** డ్వాక్రా సంఘాలకు వైయస్ఆర్ ఆసరా పథకం క్రింద మంజూరైన చెక్కులను మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో మూడవ విడత 813 స్వయం సహాయక సంఘాలలోని 8039 సంఘ సభ్యులకు రూ.6 కోట్ల 73లక్షల చెక్కును పంపిణీ చేశారు. పంపిణీ సమయంలో భారీ వర్షం కురవటంతో గొడుగు క్రింద వర్షంలోనే చెక్కులను అందచేశారు. వర్షంలో మహిళలు కూర్చొన్న కుర్చీలనే వర్షానికి ఆసరాగా చేసుకొని సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైయస్ ఆసారా పథకాన్ని అమలు చేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడదామన్నారు. కార్యమ్రంలో ఎంపిపి ఏచూరి సునీతా శంకర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, డిఆర్‌డిఎ పీడి బాలునాయక్, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు(పెద్దబ్బాయి), ఎగటీల బుచ్చిబాబు, కటకం చిన్నవెంకటయ్య, గ్రామ సర్పంచ్ చాట్ల శాంత రమేష్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, చల్లా శ్రీనివాసరావు, నలబోతు వెంకటేశ్వర్లు, ఊరుండి మన్నెయ్య, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ్య, అంజిరెడ్డి, వెంకటరెడ్డి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మైనింగ్ కార్యకలాపాలలో మంత్రి విడదల రజనికి 3సార్లు హైకోర్టు నోటీసుల

### : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త:** అక్రమ మైనింగ్ కార్యకలాపాలలో మంత్రి విడదల రజనికి 3సార్లు హైకోర్టు నోటీసులు ఇచ్చిందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం తన నివాసంలో ఎరా ్పటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. మురికిపూడి గ్రానైట్ భూముల వద్దకు మంత్రి రావాలని వాస్తవాలు ఏమిటో గ్రామస్తు లు, మీడియా సమక్షంలో తేల్చుకుందామని ప్రత్తిపాటి సవాల్ విసిరారు. మంత్రి ప్రజాప్రతినిధిగా ఎన్నికఅయి ఇప్పటికి 4సంవత్సరాలు కావస్తుందని ఈ కాలంలో అమె చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెప్పుకోదగ్గవి ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పేదవారికి నివేశన స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ ధనంతో వ్యవసాయ భూములు, కారుచౌకగా రైతుల వద్ద కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి వంద రెట్లు అధికంగానే డబ్బులు తీసుకున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడా ్డరని, వారి పార్టీకి చెందిన రైతులు హైకోర్టును ఆశ్రయించారన్నారు. ఈవిషయంపై మంత్రికి హైకోర్టునుంచి నోటీసులు వచ్చిన అనంతరం రైతులతో బేరసారాలు జరిపి రైతుల వద్ద తీసుకున్న డబ్బులు కొంత వెనక్కి ఇచ్చినమాట వాస్తవా కాదా అని ప్రశ్నించారు. మురికిపూడి గ్రానైట్ భూముల విషయంలో రైతులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఎన్ఓసిలు ఇచ్చి వారికి మైనింగ్ లీజ్ మంజూరు చేయటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది వాళ్ల పార్టీకి చెందిన ఎస్‌సి, బీసి రైతులేనని తెలిపారు. 1975వ సంవత్సరంలో నిరుపేదలైన ఎస్‌సి, బీసి రైతులకు డికే పట్టాలు ప్రభుత్వం ఇస్తే వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆ భూముల మీద ఎన్ఓసిలు ఇక్కడి మంత్రి ప్రమేయంతోటే ఇవ్వటం జరిగిందని తెలిపారు. హైకోరు ్ట మురికిపూడి భూములపై స్టేటస్‌కో ఇవ్వడం జరిగింతదన్నారు. ఆ ఆర్డర్‌తో రైతులు భూములలో జరుగుతున్న పనులు అపటానికి వెళితే వారిపై ఎదురు దాడి చేశారని అన్నారు. ఇవన్ని మంత్రి ప్రమేయంతోటే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై రైతులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారన్నారు. రైతులు ఇస్తున్న పిర్యాదులను పోలీసులు బుట్టదాఖలు చేసి వారిపైనే అక్రమకేసులు బనాయించడం, బెదిరించడం, అక్రమ మైనింగ్ నిర్వాహకులకు కొమ్ము కాయటమైనదని ఆరోపించారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయించింది కూడా వారిపార్టీకి చెందిన వారేనని ప్రతి ్తపాటి తెలిపారు. అవినీతి అక్రమాలపై టిడిపి వారు మాట్లాడితే ఒక మహిళ బీసి మంత్రిగా ఉండటం ఇష్టంలేక నామీద బురద చల్లుతున్నారంటూ తిరిగి ఆరోపణలు చేస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పుడు మరి ఎస్‌సి, బీసి భూములపై వారు చేస్తున్న అన్యాయానికి మంత్రి ఏం సమాధానం చెప్తారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. త్వరలో ఎడవల్లి గ్రానైట్ భూములపై కూడా హైకోర్టు ్ట నుంచి స్టే రాబోతుందని ప్రతి ్తపాటి తెలిపారు.



**ఇకనైనా బుద్ది తెచ్చుకొని అమరావతిని ముఖ్యమంత్రి రాజధానికి ప్రకటించాలి: ప్రత్తిపాటి**

1200 రోజులుగా జరుగుచున్న అమరావతి ఉద్యమంపై ముఖ్యమంత్రికి ఏమాత్రం జాలికూడా లేదని, వారిపై ఏన్నో అక్రమకేసులు పెట్టి అరాచకాలుచేసి వారు గొంతు నొక్కాలని ప్రయత్నించినా వారు శాంతియుతంగా ఉద్యమాలు చేసుకుంటూ వెళుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. న్యాయస్థానంపై దేవస్థానం పేరుతో పాదయాత్రగా వెళుతున్న అమరావతి రైతు సోదరులపై జగన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి వారి యాత్రకు అనేక ఆటంకాలు కలిగించడమే కాకుండా కేసులు పెట్టటం జరిగిందన్నారు. అయినా వారు వెనుదిరిగి చూడకుండా 1200రోజులుగా ఉద్యమం చేస్తూనేఉన్నారని, ఇన్ని రోజులుగా ఉద్యమం చేయడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అని ప్రత్తిపాటి తెలిపారు. రాజధాని కోసం 33వేల ఎకరాలు రైతు సోదరులు త్యాగం చేయడం కూడా దేశచరిత్రలో మొదటిసారి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజధానిగా అమరావతి విషయంలో చంద్రబాబునాయుడు పైనా, టిడిపి నాయకులపైన కక్ష ఉంటే వారిపైన తీర్చుకోవాలికాని, అమరావతి రైతులు ఏం పాపం చేశారని వారిమీద కక్ష కట్టారని ప్రత్తిపాటి అన్నారు. ఆనాడు అమరావతికి మద్దతు తెలిపి, అమరావతి రాజధానిలోని ఇల్లు కట్టుకున్నానంటూ ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి వారిని జగన్మోహన్‌రెడ్డి ్డ తీవ్రంగా మోసం చేశారన్నారు. ఇక దేవుడి ఆశిస్సులుకూడా మీ ప్రభుత్వానికి లేవని, అందుకు రాజధాని అంటున్న ఉత్తరాంధ్ర ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇచ్చిన తీర్పే నిదర్శనం అని అన్నారు. దేవుడు కూడా మీకు స్క్రిప్ట్ తిరగరాస్తున్నాడని ప్రత్తిపాటి వివరించారు. ఇప ్పటికైనా అమరావతి రాజధానిగా ఉంటుందంటూ సుప్రీంకోర్టు తీర్పు రాకముందే మీరు ప్రకటిస్తే మీకు గౌరవం దక్కుతుందని ప్రత్తిపాటి అన్నారు.

## నూతనంగా ఎన్నికైన టిడిపి ఎమ్మెల్సీలకు ఘనసత్కారం

**చిలకలూరిపేట,మార్చి31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన 3 పట్టభద్రుల ఎమ్మెల్సీ స్ధానాలకు మూడింటిని గెలుచుకున్న టిడిపి అభ్యర్ధులు కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, అదేవిధంగా శాసనసభ్యుల కోటాలో ఎన్నికైన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధలను శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సిలు పర్చూరి అశోక్‌బాబు, ఎఎస్ రామకృష ్ణ, బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర నాయకులు చిట్టా బత్తుల చిట్టిబాబు, దాసరి రాజా మాష్టరు, దారపనేని నరేంద్ర, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, తూబాటి శ్రీహరిలు పాల్గొన్నారు.



## నాదెండ్ల మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి ఉత్సవాలు

**నాదెండ్ల, మార్చి31,ప్రభాతవార్త:** ధర ్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాలలో జరిగిన శ్రీరామనవమి సందర్భంగా ఆయా గ్రామస్తు లు ఎర్పాటుచేసిన విద్యుత్ ప్రభలను తిలకించిన ప్రత్తిపాటి వాటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ప్రభలు ఎర్పాటుచేసిన యాదవ సంఘం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు, గ్రామస్ధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## షేక్ బిలాలుద్దిన్ భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డునందు షేక్ మీరాసా మనవడు షేక్ బిలాలుద్దిన్ శుక్రవారం అనారోగ్యంతో మరణించాడు. కాగా బిలాలుద్దిన్ భౌతికకాయాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, షేక్ రఫీ, పఠాన్ సమద్‌ఖాన్, పొన్నం రామాంజనేయులు తదితరులు పాల్గొని నివాళులు అరి ్పంచారు.

## అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల వాగ్వివాదాలతో దద్దరిల్లిన కౌన్సిల్ సమావేశం

**చిలకలూరిపేట,మార్చి31,ప్రభాతవార్త:** అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల వాగ్వివాదాలతో శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం దద్దరిల్లిపోయింది. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. తొలుత ఎజెండాలోని 34 అంశాలను చదివి వినిపించగా వాటిని ఆమోదించినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలో ఉన్న అక్రమ మున్సిపల్ ట్యాప్‌లను రెగ్యులరైజ్ చేసే విషయంపై సభ ్యులను సలహా ఇవ్వవలసినదిగా ఛైర్మన్ కోరారు. ఈ విషయంపై కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమంగా కుళాయిలు వేసుకునేటప్పుడు అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. వారి సహకారం లేకుండా అక్రమ కుళాయిలు వేసుకోవడం జరిగిందా అని అన్నారు. ఈ విషయంపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్ధాయిలో వాదోపవాదనలు చేసుకున్నారు. అనంతరం జగనన్న కాలనీ విషయంలో రైతుల వద్ద మంత్రి భారీగా ముడుపులు తీసుకున్నారని అందువల్లనే మంత్రికి హైకోర్టు నోటీసులు జారీ చేసిందని శ్రీనివాసరావు అనటంతో ఛైర్మన్ రఫాని తీవ్రస్వరంతో నిన్ను సస్పెండ్ చేస్తా ్తనని ప్రతిపక్ష నాయకుడు శ్రీనివాసరావుని ఉద్దేశించి అన్నారు. అవినీతిపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా చేసుకోండి అని ఛైర్మన్‌తో శ్రీనివాసరావు అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వైసిపి కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కోటా నాయక్, ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావుల మద్య చాలాసేపు వాదోపవాదనలు జరిగాయి. అనంతరం సమావేశం ముగిసినట్లు ఛైర్మన్ ప్రకటించారు. అనంతరం కౌన్సిల్ హాల్ వెలుపల ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు టిడిపి కౌన్సిలర్లతో కలసి మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీలు అన్ని అవినీతి మయం అని, జనవరి 1వతేదీన మంత్రి ఇంటివద్ద జరిగిన సభకు మున్సిపల్‌కౌన్సిల్‌నుంచి ఎందుకు డబ్బులు చెల్లించాలని ప్రశ్నించారు. పట్టణంలో కేబి రోడ్‌లోఉన్న మసీదు ప్రక్కన బార్‌షాపు ఏదురు షెడ్ అక్రమ కట్టడాన్ని ముస్లింలు క్షమించరని, ఈ విషయంపై తాము ముస్లింలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# విజయదశమికి ఆయుధ పూజ

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీమాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఎన్‌బికె 108.. తగినంత ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో రూపొందుతోంది.. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. ఉగాది సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా దసరాకి ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నా మని ప్రకటించారు.. విజయదశమికి ఆయుధ పూజ అని అనౌన్స్ చేశారు..అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణ చాలా ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు.. పోస్టర్‌లో కాళీమాత విగ్రహం కూడ ఉంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎన్‌బికె 108 కి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీరామ నవమి వైభవాన్ని చాటిన 'ఆదిపురుష్' పోస్టర్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా ఆదిపురుష్,.. ఓమ్‌రౌత్ దర్శకత్వంలోరామాయణ ఇతిహాస నేపథ్యంలో రూపొందిన ఈచిత్రంలో సైఫ్ అలీఖాన్ రావణుడు పాత్రలో, హనుమంతుడి పాత్రలో సన్నీసింగ్ నటిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈచిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లోరాముడిగా ప్రభాస్, జానకిగా కృతిసనన్, శేష్‌గా సన్నీసింగ్, భజరంజ్‌గా దేవదత్తా నాగే వారికి నమస్కరిస్తున్నట్టు ఉంది.. శ్రీరామ ధర్మాని మరోసారి చాటిచెప్పేలా ఈచిత్రాన్ని రూపొందించారు.. అందుకు తగ్గట్టుగానే శ్రీరాముడి




నైజాలైన ధర్మం, ధైర్యం, త్యాగం వంటి అంశాలు పోస్టర్‌లో కన్పించాయి.. శ్రీరామ నవమి అంటే శ్రీరాముని జన్మదినం, వివాహ మహోత్సవం.. ఆయన మంచితనానికిన ప్రారంభంగా ఆ రోజును జరుపుకుంటున్నారు.. అందుకే అధర్మాన్ని ఓడించి, ధర్మస్థాపన చేసిన రాముడిగా ప్రభాస్ లుక్‌ను డిజైన్ చేశారు. ఇకరీసెంట్‌గా వైష్ణోదేవి ఆలయంలో ఆశీస్సులు అందుకుని మూవీ ప్రమోషన్స్‌ను ఈ శ్రీరామనవమి నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే ఈ పోస్టర్‌తో అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. త్వలరో మరింత అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ చిత్రాన్ని మూవీ క్రియేషన్స్‌కు చెంది వంవీ, ప్రమోద్‌లతో కలిసి టిసిరీస్ భూషణ్ కుమార్ , క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్ రాజేష్ నాయర్ నిర్మించారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఆదిపురుష్ ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# అతీంద్రియ శక్తుల నేపథ్యంలో



అతీంద్రియ శక్తుల నేపథ్యంలో ది పోప్స్ ఎక్సార్సిస్ట్ చిత్రం రూపొందింది.. ఈ చిత్రానికి జూలి యస్ అవేర్ దర్శకత్వం వహించారు. అమెరికన్ అతీంద్రియ భయానక చిత్రం ఇది.. పోప్ యొక్క భూతవైద్యుడు ఫాదర్ గాబ్రియెల్ అమోర్త్‌గా రస్సెల్ క్రోవ్ నటించారు. ఈచిత్రంలో డేనియర్ జోనట్టో , అలెక్స్ ఎస్సో , ఫ్రాంకో నీరో కూడ నటించారు. సోని పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏప్రిల్ 7న రాబోతోంది.. కథగా చెప్పాలంటే తండ్రి గాబ్రియేల్ ఒక యువకుడిని భయంకరమైన పరిశోధనను ట్రైనింగ్ ఇస్తాడు.. అపుడు వాటికన్ శతాబ్దాల నాటి కుట్రను వెతికి తీస్తాడు.. ఆ క్రమంలో ఒక ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేటర్ దెయ్యంపట్టిన ఒకరిని బయటకు పంపటానికి ప్రయత్నిసాడు.. అపుడు అస్థిరమైన దెయ్యాల నివాసం, శతాబ్దాల నాటి రహస్యం వెనుక చాలా పెద్దకుట్ర వెలుగులోకి వస్తుంది.. వాటికన్ నుంచి హెచ్చరికలు ఉన్నప్పటికీ కథనం సాగుతున్న కొద్దీ, మరిన్ని ఆశ్చర్యకరమైనవిగా అన్పిస్తాయి.. వాటికన్‌లో జరిగిన ఓ సంఘటన ఆధారంగా సినిమా తెరకెక్కింది..

# 'శాకుంతలం' నుంచి మల్లికా మల్లికా సాంగ్



సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా శాకుంతలం.. దిల్ రాజు సమర్పిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోంది.. గుణటీమ్ వర్క్స్ నిర్మించింది.. ఏప్రిల్ 14న ఈచిత్రం విడుదల కానుంది.. నీలిమ గుణ నిర్మాత. గుణశేఖర్ రచించి దర్శకత్వం వహించారు.. తాజాగా ఈచిత్రం నుంచి మల్లికా మల్లికా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా సమంత మాట్లాడారు.. శాకుంతలం చూశాను. అత్యంత అద్భుతంగా అన్పించింది. ఆ క్షణం నుంచి వీడియో సాంగ్స్ విడుదల చేసేద్దామా అన్నంత ఆతృతగా ఉంది.. ఈ విషయాన్ని గుణశేఖర్‌గారితో పంచుకున్నాను. సినిమాలో నాకు అత్యంత ఇష్టమైన పాట మల్లికా మల్లికా... ఇపుడువీడియోలో చూడటం చాలా ఆనందంగాఉందన్నారు.. చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించారు. మణిశర్మ సంగీతం అందించారు. గుణశేఖర్ మాట్లాడుతూ, ఈ పాటకుయూనిట్‌లోనూస్పెషల్ అభిమానులున్నారని అన్నారు. సమంతగారికి ఈ పాట ఇష్టమని ఆమె ఇటీవల ఇంటర్వ్యూల్లో చెప్పారని అన్నారు. రికార్డింగ్ సమయంతో ఎంతగా ఆస్వాదించామో, ఈ పాటను తెరమీద చూస్తున్నపుడు అంతే సంతోషం కల్గిందన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, యూత్‌కి బాగా నచ్చే పాట అనానరు.. రమ్య బెహర అద్భుతంగా ఆలపించారని అన్నారు.. విన్న ప్రతిఒక్కరూ బాగుందన్నారు. ఇపుడువీడియో సాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాలో ఈ పాట ఇంకా గొప్పగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 14న విడుదల కానుందని తెలిపారు.

# 'ఊరు పేరు భైరవకోన'

సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఊరు పేరు భైరవకోన.. కోసం జతకట్టారు. ఫాంటసీ అడ్వంచర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర



సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. సందీప్ పుట్టినరోజు సంరద్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స ్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మొదటిసింగిల్ నిజమే నే చెబుతున్నా.. ను విడుదలచేశారు. సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మపై ఈపాటనుచిత్రీకరించారు. హీరో, హీరోయిన్లు చాలా అందంగా కన్పించారు. కాగా కావ్య థపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది..





# థియేటర్లలో రఫ్ఫాడించేస్తుంది:



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరాకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్‌కదూరి దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి. హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. సమ్మర్ స్పె షల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా విడు దల కానున్న నేపథ్యంలో దర్శకుడురమేష్ కదూరి ఈచిత్రం విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే..రచయిత శ్రీకాంత్ విస్సా మైత్రీ మూవీ మేకర్స్‌కి రిఫర్ చేశారు.తర్వాత బాబీగారు, గోపీచంద్ మలినేనిగారి ప్రోత్సా హంతో ఈజీ అయ్యింది. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రాజెక్టు ఒకే అయ్యింది.మీటర్ అంటే కొలత.. ఇందులో హీరోయిజానికి సంబం దించిన ఒక కొలత. ఎమోషన్, ప్రేమకు సం బంధించిన ఒక కొలత.. కిరణ్ అబ్బవరంకు ఇది డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో తన పాత్ర ఒక డిఫరెంట్ పోలీసు ఆఫీసర్‌గా ఉంటుంది..

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్, ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ షూట్‌లోవెంకటేష్, ఇతర తారా గణం పాల్గొన్నారు.. ఈసినిమా నిర్మాణ దశలో ఉన్నప్పటికీ, నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు.. సైంధవ్ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తం గా గ్రాండ్ రిలీజ్ కానుంది.. డిసెంబర్ 25న క్రిస్మస్ మొదటి సోమవారం సెలవుదినం కాబట్టి, సినిమా లాంగ్ వీకెండ్నుఇ ఎంజాయ్ చేయనుంది.. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో మెషీన్ గన్ పట్టుకుని కంటైనర్ పైన కూర్చొవటం కన్పిస్తుంది.. కంటైనర్‌లో కొన్ని పేలు డు పదార్థాలను గమనించ వచ్చు.. పోస్టర్‌లో వెంకటేష సీరియస్‌గా కన్పిస్తున్నారు. మేకర్స్ ఇదివరమే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌లో వెంకటేష్ ఇంటెన్స్ అవతారంలో కన్పించారు. సైంధవ్ భారీ బడ్జెట్‌తో రూపొందు తోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది ఖరీదైన మూవీ.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. సంతోష్ నారాయణ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో కూడ విడుదల కానుంది.

# 'అన్నీ మంచి శకునములే'



ఫీల్‌గుడ్ ఎమోషన్స్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనరన్లు అన్నివర్గాల ప్రేక్షకులకు, ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడాలనుకునేవారికి ప్రైమ్ ఛాయిస్.. ఈ వేసవిలో పూర్తి వినోదాన్ని అందించటానికి సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటిస్తున్న అన్నీ మంచి శకునములే.. థియేటర్లలోకి వస్తోంది.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ చాలా ఆకర్షణీయంగా ఉంది.. టీజర్, టైటిల్ సాంగ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి.. శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ రెండోసింగిల్ సీతా కళ్యాణం పాటను విడుల చేశారు.. శ్రీరామ నవమి వేడుకకు తగిన పాట సీతా కళ్యాణ వైభోగమే. పాటంతా ఒక పండగలా ఉంది.. ఈసీజన్‌లోపెళ్లి పాటగా అలరించబోతుంది.. విజువల్స్ వివాహ వేడుకలను అద్భుతంగా చూపించాయి.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద , రావు రమేష్, నరేష్, గౌతమి,షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిసు న్నారు. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు.. దివ్య విజయ్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది మే 18న వేసవి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# వెండి'తెర' పెద్దయ్య చిత్తూరు నాగయ్య

తెలుగు సినిమా తొలితరం సీనియర్ నటుడు నాగయ్యజీవితం సందేశాత్మకమని ఎపి హైకోర్టు పూర్వన్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం వనస్థలిపురం హిల్‌కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సీనియర్‌నటుడు చిత్తూరు నాగయ్య 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్‌చంద్రకుమార్ నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. నటుడిగా,





గాయకుడిగా, సంగీత దర్శకుడిగా నిర్మాత, దర్శకుడుగా బహుముఖ ప్రతిభాశాలి అన్నారు. ఒక త్యాగయ్యగా, పోతనగా, భక్తరామదాసుగా ఆయాపాత్రల్లో పరకాయప్రవేశం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ కవి, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, సెన్సార్ బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు, తె.వి కీర్తి పురస్కార గ్రహీత ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ప్రతినిధి శంకర్, మదర్‌థెరిసా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చేపూరి శంకర్ పాల్గొన్నారు.

# నా కల నెరవేరింది..

**రవితేజ మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందించారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్ ఈచిత్రం రాబోతోంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు.**



**ఈచిత్రం జర్నీ ఎలా సాగింది?**

అభిషేక్ గారి ప్రొడక్షన్‌లో డెవిల్ సినిమా చేస్తున్నాను. అభిషేక్ గారు ఒక రోజు కాల్ చేసి రావణాసుర టైటిల్ ఎలా ఉందని అడిగారు. చాలా వపర్‌ఫుల్ టైటిల్ అని చెప్పాను.. దీనికి థీమ్ సాంగ్ కావాలని కొన్ని వివరాలు చెప్పారు. ఒక ట్యూన్ చేసి పంపాను.. కొన్ని రోజుల తర్వాత ఒక రోజుస్టూడియోకి అభిషేక్‌గారు, సుధీర్‌వర్మగారు వచ్చారు. రావణా సురకి నువ్వే మ్యూజిక్ చేస్తున్నావని అన్నారు. నాకు చాలా సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు.. ఇందులో రవితేజగారు హీరో అని చెప్పారు.. నా మైండ్ బ్లాంక్ అయ్యింది.. రవితేజగారికి పెద్దఫ్యాన్‌ని. ఆయన సినిమాకు పనిచేయటం డ్రీమ్ కం ట్రూ మూమెంట్

**ఈచిత్రానికి ఇద్దరు సంగీతదర్శకులు పనిచేశారు కదా.. వర్క్‌ని ఎలా డివైడ్ చేసుకున్నారు?**

నేను రావణాసురలో నాలుగు పాటలుతో పాటు నేపథ్య సంగీతం చేశాను. భీమ్స్ గారు ఒక ఐటెం సాంగ్ ఏశారు.

**రావణాసురకి స్పెషల్ మ్యూజిక్ వర్క్ ఉందా?**

రావణాసుర సినిమా మొత్తం స్పెషల్‌గా ఉంటుంది.. సుధీర్ వర్మగా డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. సౌండింగ్ కొత్తగా ఉండాలని ఎదురుచూస్తున్నారు.. రావణాసురకి వర్క్‌చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. సాంగ్స్, నేపథ్య సంగీతం చాలా కొత్తగా చేయటం జరిగింది.. ప్రేక్షకులు కచ్చితంగా ఇష్టపడతారు.

**రవితేజతోపనిచేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారితో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ . ఆయన ఇచ్చే సలహాలు సూచనలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి.. వెయ్యినొక్క జిల్లా వరకు రీమిక్స్ చేసినపుడు ఒక చోట స్ట్రింగ్ వాయిద్యం వాడాను.. రవితేజగారు అక్కడ విజిల్ సౌండ్ వాడితే బావుంటుందని చెప్పారు. నిజంగా అది చాలా బాగా వర్కవుట్ అయ్యింది..

**కొత్తగాచేస్తున్న సినిమాలు?**

కళ్యాణ్‌రామ్‌గారి డెవిల్, సందీప్‌గారి యానిమల్ సినిమాలకు పనిచేస్తున్నా.



## ముంబయి ఇండియన్స్‌కు సందీప్‌వారియర్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ అట్టహాసంగా ప్రారంభం అయిన తరుణంలో కొన్ని జట్లలో కొంతమంది కీలక క్రికెటర్లస్థానంలో కొత్తవారిని తీసుకున్నారు. ఢిల్లీకేపిటల్స్ రిషబ్‌పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో సందీప్ వారియర్‌ను తీసుకుంది. పంత్ ఢిల్లీనుంచి డెహ్రాడూన్ వెళుతూ రోడ్డుప్రమాదంలో గాయపడి ఇప్పటికీ చికిత్సలోనే ఉన్నాడు. ఆసియాకప్, టి20 ప్రపంచ కప్‌కుకూడా బుమ్రా దూరం అయ్యాడు. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన అభిషేక్‌పోరెల్ బెంగాల్‌తరపున మూడు లిస్ట్‌ఎ మ్యాచ్‌తోపాటు 17 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు టి20లుకూడా ఆడాడు.

గతంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. పోరెల్‌ను ఢిల్లీ 20 లక్షలకు కొనుగోలుచేస్తే సందీప్ వారియర్‌ను ముంబయి ఇండియన్స్ 50 లక్షలకు సొంతంచేసుకుంది. ఏప్రిల్ రెండున బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ తలపడనుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన
# ఐపిఎల్-2023



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభ వేడుకలు నగరంలోని మోతేరా స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సాయంత్రం ఆరుగంటలనుంచే వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ ఈవెంట్‌లో పాన్ ఇండియా హీరోయిన్స్ రష్మిక మందన, తమన్నా భాటియాలు నృత్యాలతో అలరించారు. ప్రముఖ సింగర్ అరిజిత్‌సింగ్ లైవ్ షో చేస్తున్నాడు. కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. 2019 సీజన్‌కు కూడా ఆరంభ వేడుకలు సిద్ధంచేసినా పుల్వామా దాడిలో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఆరంభ వేడుకలు రద్దుచేసి ఆఖర్చుని సైనికుల కుటుంబాలకు బిసిసిఐ అందించింది. తర్వాత 2020, 2022వరకూ కరోనాకారణంగా వేడుకలు నిర్వహించలేదు. తొలిమ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడేందుకు బరిలోకి దిగింది. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య తొలి మ్యాచ్‌ప్రారంభం అయింది. ఆరంభ వేడుకలకు బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి అమిత్‌షా సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఇతర క్రికెట్‌రంగానికి చెందినప్రముఖులు పలువురు హాజరయ్యారు. బాలివుడ్‌నటి మందిరాబేడి ఐపిఎల్ యాంకర్‌గా మళ్లీ తళుక్కుమని మెరిసింది. బాలివుడ్‌సింగర్ అర్జిత్‌సింగ్‌తన గానా బజానాతో అభిమానులను అలరిం చాడు. తమన్నా టమ్‌టమ్ అంటూ పాటకు స్టెప్పులేసిన తమన్నా, ఊ అంటావా మామా అంటూ ఉర్రూతలూగించింది. పుష్ప క్రేజ్‌తో పానిండియా లెవెల్లో సత్తాచాటుతున్న రష్మిక మందన్నా సామీసామీ అంటూ ప్రేక్షకులకు వినోదం పంచింది. శ్రీవల్లి పాటతోపాటు గంగూబాయ్ కతియావాడిలోని డోలీడా పాటకు అదరగొట్టే స్టెప్పులేసింది.



## ముకేష్ ఔట్, ఆకాష్ ఇన్
### తొలిమ్యాచ్‌లోనే సిఎస్కేకు షాక్


**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌కు తొలిమ్యాచ్‌ముందే సిఎస్కే జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ ముకేష్ చౌదరి గాయం కారణంగా ఈ ఏడాది ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం అయ్యాడు. రంజీల్లో ఆడుతూ గత ఏడాదిచివరిలో గాయపడిన ముకేష్ చౌదరి బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందాడు. అనంతరం ఫిట్‌నెస్ సాధించి ఐపిఎల్ 2023కోసం సిఎస్కే జట్టుతోచేరాడు. అయితే నెట్స్‌లో బౌలింగ్‌చేసిన ముకేష్ చౌదరి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాది ఐపిఎల్ మొత్తానికి దూరం అయ్యాడు. గత ఏడాది సీజన్‌లో సిఎస్కే తరపున ముకేష్ అద్భుత ప్రదర్శన చేసాడు. 13 మ్యాచ్‌లు ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్‌బౌలర్ 16 వికెట్లు తీసాడు. కాగా గాయపడిన ముకేష్ స్థానంలో రాజస్థాన్ యువపేసర్ ఆకాష్‌సింగ్‌ను సిఎస్కే మేనేజ్‌మెంట్ భర్తీచేసింది. ఆకాష్‌సింగ్‌ను 20 లక్షల కనీసధరకు చెన్నై కొనుగోలు చేసింది. గతంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆకాష్ ఐపిఎల్ అరంగేట్రంచేసాడు. 2020 భారత అండర్19 ప్రపంచకప్ జట్టులోకూడా ఆకాష్ భాగం అయ్యాడు. ఇకదేశవాళీ క్రికెట్‌లో 23మ్యాచ్‌లు ఆడిన ఆతడు 31 వికెట్లుతీసాడు.

## రిషబ్‌పంత్‌కోసం ఢిల్లీ స్టేడియంలో ప్రత్యేక ర్యాంప్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్‌పంత్ ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. పంత్‌స్థానంలోకి ఎవ్వరినీ ఢిల్లీ కేపిటల్స్ తీసుకోలేదు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఈ ఏడాది ఏడు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈమ్యాచ్‌ల్ని వీక్షించేందుకు రిషబ్‌పంత్ స్టేడియానికి వస్తున్నట్లు సమాచారం. ఈమేరకు ఢిల్లీ జిల్లాక్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. మ్యాచ్‌లు ఆడకపోయినా రిషబ్‌పంత్ ఢిల్లీ టీమ్ డగౌట్‌లో కూర్చున్నా చాలని ఆట్టు కోచ్‌రిక్కీ పాంటింగ్ ఇటీవల చెప్పినసంగతి తెలిసిందే. దాంతో డిడిసిఎ డైరెక్టర్ శ్యామ్‌శర్మ స్టేడియంలోకి వచ్చేందుకు రిషబ్‌పంత్ ఒకేఅంటే మేం అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని, ఆతడిని ఇంటిదగ్గర పిక్‌చేసుకోవడం నుంచి తిరిగి మళ్లీ ఇంటివద్ద డ్రాప్‌చేసేంతవరకూ మాదే బాధ్యత అన్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ అనుమతిస్తే రిషబ్‌పంత్ ఆ టీమ్ డగౌట్‌కు చేరుకునేలా ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటుచేస్తామని చెప్పాడు. గత ఏడాదిసీజన్‌ముగిసిన తర్వాత ఢిల్లీనుంచి ఉత్తరాఖండ్ బయలు దేరిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో లిప్తపాటులో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నాడు.

## పోకర్‌గేమ్‌లో నెయ్‌మర్‌కు 8 కోట్లు లాస్



**బ్రాసిలియా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ జూనియర్ నెయిమర్ ఆన్‌లైన్ పోకర్ గేమ్‌లో కోట్లు నష్టపోయాడు. ఒక మిలియన్ యూరోలు అంటే భారత కరెన్సీప్రకారం సుమారు ఎనిమిది కోట్లకుపైగా నష్టపోయినట్లుతేలింది. గాయంతో మూడునెలలు సాకర్‌కు దూరంగా ఉన్న నెయ్‌మర్ ఒక మిలియన్ యూరోలు పోవడంతో కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నెయ్‌మర్ ఇంట్లో ఉండి పోకర్‌గేమ్ ఆడి ఎనిమిది కోట్లు పోగొట్టుకున్నాడు. ఫ్రాన్స్ కేంద్రంగా నడుస్తున్న ఆన్‌లైన్ పోకర్‌గేమ్‌లో సభ్యుడుగా ఉన్న నెయిమర్ పేకాట ఆడాడు. అయితే గేమ్‌లో ఓడిపోవడంతో మిలియన్ యూరోలు కట్టాల్సివచ్చింది. డబ్బులు పోవడంతో నెయిమర్ ఏడుస్తుండగా వెనకాల మ్యూజిక్‌ను వినిపించారు. అయితే తర్వాత తేరుకుని కేవలంసరదాకోసమే ఇలాచేసా అంటూ చెప్పాడు. పోకర్‌గేమ్‌లో డబ్బులు రావడం పోవడం కామన్ అనాడు. నెయ్‌మర్ ఎనిమిదికోట్లు పోయినా భయపడకుండామళ్లీ పోగొట్టుకున్న సొమ్మును తిరిగి సొంతంచేసుకున్నాడు.

## ఐపిఎల్ టైటిల్ ఆ జట్టుదే..
### ఎబిడి, క్రిస్‌గేల్ అంచనాలు




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 టైటిల్‌ను రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంటుందని ఆజట్టు మాజీ ప్లేయర్ దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. జియో వ్యాఖ్యాతగా ఉన్న క్రిస్‌గేల్; ఎబిడి ఐపిఎల్ 2023 సీజన్‌కు ముందు తమ అంచనాలు ప్రకటించారు.

ముందుగా ఎబిడివిలియర్స్‌ప్లే ఆఫ్స్ జట్లనను అంచనావేసాడు. ఆర్సీబీ టైటిల్ కొడుతుందని చెప్పిన ఎబిడి ఆజట్టుతోపాటు సిఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌చేరతాయని అంచనావేసాడు. ఈ నాలుగుజట్లు చాలా బలంగా ఉనానయన్నాడు. అయితే సక్సెస్‌టీమ్‌ముంబయి ఇండియన్స్‌పేరును ఎబిడిప్రస్తావించలేదు. క్రిస్‌గేల్‌మాత్రం ఈసీజన్ టైటిల్‌ముంబయి ఇండియన్స్‌దేనని అన్నాడు. ముంబయితోపాటు లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరతాయన్నాడు. తన మాజీ జట్టు ఆర్సీబీ పేరును క్రిస్‌గేల్‌ప్రస్తావించలేదు. ఇపుడు జియోసినిమా వ్యాఖ్యాతలుగా ఎబిడి, క్రిస్‌గేల్‌తోపాటు అనిల్ కుంబ్లే, గ్రేమ్‌స్వాన్, రాబిన్ ఊతప్ప, ఇయాన్‌మోర్గాన్, బ్రెట్‌లీ, స్కాట్ స్టైరిస్‌లు వ్యవహరిస్తున్నారు. వ్యాఖ్యానంతోపాటు వారు మ్యాచ్‌లపై విశ్లేషణలు కూడా అందిస్తారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 31:** ఆర్థిక సంవత్సరం చివరి రోజైన శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఉదయమే ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అయితే బ్యాంకింగ్ రంగ సంక్షోభంవల్ల నెలకొన్న ఆందోళనలు క్రమంగా తొలగిపోతున్నాయి. ఆయా దేశాలు బ్యాంకింగ్ రంగాన్ని ఆదుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో సెంటిమెంటు బలపడుతోంది. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభాల్లోనే పయనించాయి. గత కొన్ని రోజుల ట్రెండ్‌కు భిన్నంగా విదేశీ ఇన్వెస్టర్లు గురువారం భారీఎత్తున భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. శుక్రవారం కూడా అదే కొనసాగింది. ఆర్థిక సేవల వ్యాపారాన్ని రిలయన్స్ వేరు చేసే యోచనలో ఉంది. ఈ మేరకు మే 2న రుణదాతలు, షేర్‌హోల్డర్లతో సమావేశం నిర్వహించనుంది. వేరు చేసిన తర్వాత రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ షేర్లను జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పేరిట లిస్ట్‌చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ షేరు 4శాతానికిపైగా పెరిగింది. చివరికి సెన్సెక్స్ 1031.43 పాయింట్లు పెరిగి 58,991వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 279.05 పాయింట్లు పెరిగి 17,359.75 పాయింట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి. గత యేడాది వ్యవధిలో ఎంఫసిస్ షేరు దాదాపు సగానికి పడిపోయింది. దీంతో కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తిచూపడంతో శుక్రవారం కంపెనీషేరు ఏకంగా 4.43శాతంపెరిగి రూ.1794.25 వద్ద నిలిచింది. భారత్‌కు చెందిన కేపిటల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేసేందుకు నెస్లేఎస్‌ఎ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో నెస్లే ఇండియా షేరు శుక్రవారం 3.29శాతం పెరిగి రూ.19,680 వద్ద నిలిచింది.



## ఎయిరిండియాకు టాటా భారీ ప్రక్షాళన

**న్యూఢిల్లీ, మార్చి 31:** టాటాల చేతికి వచ్చిన తర్వాత ఎయిరిండియా లీడింగ్ విమానయాన సంస్థగా ఎదిగేందుకు సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తోంది. అనేక విధాలుగా తనను తాను రూపాంతరం చేసుకుంటూ మార్కెట్ లీడర్‌గా మారేందుకు ముందడుగులు వేస్తోంది. ఇటీవలి వరకు విమాన ఛార్జీలను సెట్ చేసేటప్పుడు ఎయిరిండియా పాత కాలం నాటి మాన్యువల్ ధరల వ్యవస్థను అనుకరించింది. అయితే ప్రత్యర్థి సంస్థలు మరింత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా సాంకేతిక అల్గారిథమ్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌కు వినియోగించే వారు. ఇప్పుడు ఎయిరిండియా కూడా ఇదే పద్ధతిలోకి మారిపోయింది. దీని ద్వారా వీలైనంత ఎక్కువ ఆదాయం పొందేందుకు వీలుకలగనుంది. పేపర్ ఆధారిత పద్ధతులకు బదులుగా ఎయిరిండియా ప్రసిద్ధ ఓపెన్‌ఎఐ చాట్‌బాట్ అయిన చాట్‌జిపిటిని పరీక్షిస్తోంది. దశాబ్దాల పాటు ప్రభుత్వ బ్యూరోక్రాటిక్ విధానాలను తొలగించి దేశీయమార్కెట్లో ప్రత్యర్థి అయిన ఇండిగో నుంచి కస్టమర్లను తిరిగి చేజిక్కించుకునేందుకు టాటా ఎయిరిండియా తన 2.0 ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందుకోసం భారీగా ఆధునీకరణను ప్రారంభించింది. టాటాలకు ఉన్న అన్ని విమానయాన కంపెనీలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా తక్కువ ధరల శ్రేణిలో ప్రయాణికులకు సేవలను అందించాలని, తద్వారా ఖర్చులను కూడా తగ్గించాలని టాటాలు యోచిస్తున్నారు. మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా మోడరన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ప్రయాణికుల బడ్జెట్, ఎక్కువగా ప్రయాణించాలనుకుంటున్న డెస్టినేషన్లను గుర్తించి ప్రయోజనాన్ని పొందేలా ఎయిర్ ఇండియాకు సహకరించనుంది. కంపెనీ నిర్వహణలో ఉన్న గజిబిజి గందరగోళం పెద్ద శాపంగా మారిన తరుణంలో టాటాలు భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు.



## జెస్ట్‌మనీ కొనుగోలు రద్దు చేసుకున్న ఫోన్ పే!

**ముంబై, మార్చి 31:** డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీలు నిర్వహించేందుకు దేశంలో ఎక్కువ మంది ఫోన్‌పేను వినియోగిస్తుంటారు. మార్కెట్ షేర్‌పరంగానూ ఇతర సంస్థలు కనీసం దరిదాపుల్లోనూ లేకుండా ఉన్నతస్థాయికి ఎదిగింది. వివిధ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూ, మరిన్ని సేవలను కస్టమర్లకు అందించడానికి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జెస్ట్‌మనీని కూడా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. బై-నౌ-పే-లేటర్ (బిఎన్‌పిఎల్) ప్లాట్‌ఫారం 'జెస్ట్‌మనీ' ని కొను గోలు చేసే ప్రణాళికను ఫిన్‌టెక్ దిగ్గజం 'ఫోన్ పే' రద్దు చేసుకున్నట్లు సమాచారం. దాని ప్రకారం ఈ మేరకు కంపెనీ బోర్డు సభ్యులు, పెట్టుబడిదారులకు ఫోన్ ఫే సమాచారం అందించింది. నెలల తరబడి పరిశీలన తర్వాత ఈ డీల్‌పై ముందుకు వెళ్లకూడదని నిర్ణయించినట్లు వెల్లడించింది. వ్యాపారం పై తగిన శ్రద్ధ లేకపోవడం, వాల్యుయేషన్‌పై భిన్నాభిప్రాయాలు, బిజినెస్ సుస్థిరతతో పాటు జెస్ట్ మనీ షేర్ హోల్డింగ్ నిర్మాణమూ, ఈ డాల్ రద్దు కావడానికి ప్రధాన కారణమని కూడా వెల్లడించింది. జెస్ట్ మనీని ఆపరేట్‌చేస్తున్న దాని మాతృ సంస్థ ప్రింరోస్ హిల్ వెంచర్స్ పాత్ర కూడా ఉన్నట్లు భావిస్తోంది. వీటికి తోడు ఈ కొనుగోలు ద్వారా 200-300 మిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌ను జెస్ట్‌మనీ ఆశించడం, ఒప్పందం ఖరారు కాకపోవడానికి మరోక కారణం కావచ్చని తెలిపింది.




## బంగారంపై ఇక హాల్‌మార్క్ తప్పనిసరి

# వాణిజ్యం


**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో బంగారు ఆభరణాలు, నాణేల కొనుగోలుకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బంగారు ఆభరణాలు, ఇతర బంగారు వస్తువులపై ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్-హెచ్‌యుఐడి (హెచ్‌యుఐడి)ని తప్పనిసరి చేసింది. దీని ప్రకారం, ఈ హెచ్‌యుఐడి ఉన్న బంగారు ఆభరణాలనే కొనాలి లేదా అమ్మాలి. భారతదేశంలో బంగారు ఆభరణాలను అలంకరణ కోసమే కాకుండా పెట్టుబడి సాధనంగా కూడా కొనుగోలు చేస్తుంటారు. చాలా వరకు బంగారాన్ని ఆభరణాలు లేదా నాణేల రూపంలో కొనుగోలు చేస్తారు. వీటికి ఇప్పటి వరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) లోగో, బంగారం స్వచ్ఛత, వ్యాపారి లోగో, అస్సెయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్ వివరాలతో కూడిన హాల్‌మార్కింగ్ ఉండేది. గోల్డ్ హాల్‌మార్కింగ్ అనేది బంగారం స్వచ్ఛతను ధృవీకరిస్తూ ఇచ్చే గుర్తింపు. ఇది 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా ఉండేది. అంటే తప్పనిసరి కాదు. ఆ తర్వాత 2021 జులై 1 నుంచి ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ హెచ్‌యుఐడిని



ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పాత్ హాల్‌మార్కింగ్‌లో నాలుగు అంశాలు ఉండేవి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, నగల వ్యాపారికి సంబంధించిన లోగో, అస్సెయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్. హెచ్‌యుఐడి హాల్‌మార్కింగ్‌లో మూడు అంశాలు ఉంటాయి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హెచ్‌యుఐడి. ఒక్కో ఆభరణానికి ఒక్కో రకమైన విశిష్ట సంఖ్య ఉంటుంది. అయితే తమ వద్ద పాత బంగారు ఆభర ణాల సంగతేంటని విని యోగదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల వద్ద ఇప్పటికే ఉన్న పాత హాల్‌మార్కింగ్ ఆభరణాలు కూడా చెల్లుబాటు అవుతాయని కేంద్ర వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## రూ.8.21 లక్షల కోట్లకు మొబైల్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** వచ్చే ఐదేళ్ల కాలంలో మొబైల్ ఫోన్ల ఎగుమతులను రూ.82 వేల కోట్ల నుంచి రూ.8.21 లక్షల కోట్లకు పెరుగుతాయని ప్రముఖ డిక్సన్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ వచాని తెలిపారు. దేశీయ పరిశ్రమలో ఉన్న రూ.9.85 లక్షల కోట్ల విలువైన డిమాండ్‌లో రూ.7.40 లక్షలకోట్ల విలువైన ఉత్పత్తులు దేశీయంగానే తయారవుతున్నాయి. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించి భారత్ ప్రత్యామ్నాయంగా మారే అవకాశాలున్నాయి. దీని కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో నాణ్యమైన బ్రాండ్లను సృష్టించేందుకు డిజైన్ ఆధారిత తయారీ, ఎంఎస్‌ఎంఇ పెట్టుబడులు అవసరమని సునీల్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో డిజైన్ లీడ్ మాన్యుఫాక్చరింగ్ కోసం అభివృద్ధి జరగాలి. దీని వల్ల దేశీయ బ్రాండ్లు ఉనికిలోకి వస్తాయి. ఎంఎస్‌ఎంఇలు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ విభాగంలో వృద్ధి చెందాలి. తయారీని పెంచేం దుకు డిజైన్ ఆధారిత తయారీ కీలకమని ఆయనవెల్లడించారు. గ్లోబల్‌మార్కెట్లకు భారత్ ఒక తయారీ కేంద్రంగా మారేందుకు ఇది సరైన సమయమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఐపిఒకు గో డిజిట్ ఇన్సూరెన్స్

**ముంబై, మార్చి 31:** కొత్త సంవత్సరం మళ్లీ భారత స్టాక్ మార్కెట్లో ఐపిఒల రాక చిన్నగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు అస్థిరతల్లో కొనసాగుతున్నప్పటికీ, ప్రముఖ క్రికెటర్ కోహ్లి మద్దతు కలిగిన కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్లోకి రాబోతోంది. రెగ్యులేటర్ ఆందోళనల తర్వాత విరాట్ కోహ్లి మద్దతు కలిగిన 'గో డిజిట్ ఇన్సూరెన్స్' తన ఐపిఒను తీసుకొచ్చేందుకు అవసరమైన పత్రాలను మళ్లీ ఫైల్ చేసింది. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌కు సంబంధించి రెగ్యులేటరీ సమస్యలను పరిష్కరించిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఈ సంస్థ ఐపిఒ ద్వారా 440 మిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. తాజా ఐపిఒలో 152.1 మిలియన్ డాలర్ల ఫ్రెష్ షేర్ల ఇష్యూ ఉండగా, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 109.4 మిలియన్ షేర్లను మార్కెట్లో విక్రయించనుందని ప్రాస్పెక్టస్‌లో అందించిన సమాచారం ద్వారా తెలుస్తోంది. దీనికి ముందు తొలిసారిగా గత ఆగస్టులో కంపెనీ ఐపిఒను తీసుకురావడం కోసం ప్రయత్నించింది. జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఉన్న డిజిట్ సంస్థకు కెనడా బిలియనీర్ ప్రేమ్ వాట్సాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ గ్రూప్, భారత దేశానికి చెందిన టివిఎస్ కేపిటల్ సపోర్ట్ చేస్తున్నాయి. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌లకు సంబంధించిన కొన్ని సమ్మతి సమస్యలను సెబి ప్రైవేట్ లెటర్‌లో లేవనెత్తడంతో ఈ యేడాది జనవరిలో ఐపిఒ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది.




## హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒగా నిరంజన్ గుప్తా

**ముంబై, మార్చి 31:** ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిల్ స్కూటర్ తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒను ప్రకటించింది. ప్రస్తుతం సిఎఫ్ఒగా ఉన్న నిరంజన్ గుప్తాకు ప్రమోషన్ ఇచ్చి మరీ సిఇఒగా నియమించింది. గుప్తా నియామకం 2023 మే 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. అయితే కొత్త సిఎఫ్ఒ ఎవరు అనేది ఇంకా ప్రకటించలేదు. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, హార్లే డేవిడ్‌సన్, జీరో మోటార్ సైకిల్స్ వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో హీరోమోటోకార్ప్ భాగస్వామ్యంలో నిరంజన్ కీలక పాత్ర పోషించారు. గుప్తా ఏథర్ ఎనర్జీ, హెచ్‌ఎంసిఎల్ కొలంబియా, హెచ్‌ఎంసి ఎంఎం ఆటో ప్రైవేట్ లిమిటెడ్ బోర్డులలో కూడా సేవలందిస్తున్నారు. నిరంజన్ హీరో మోటోకార్ప్‌లో చేరడానికి ముందు మూడేళ్ల వేదాంతలో, 20 సంవత్సరాలు యూనిలీవర్‌లో పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14